సమావేశము – IV
మూడవ విడత సమాగమం
వాల్యూం – I
నెం. 1

వెల : రూ.174-00
04 ఫిబ్రవరి, 2025
మంగళవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

I. గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రకటనలు :

1. "తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులగణన" పై ప్రకటన.	...	01
2. "తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలోని ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ – డా. జస్టిస్ షమీమ్ అక్తర్ (ఏకసభ్య కమిషన్) కమిషన్" పై ప్రకటన.	...	46

తెలంగాణ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె.వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్.రమణయ్య శ్రీ సిహెచ్.నాగరాజు శ్రీ పి.వెంకటేశం శ్రీ మహమ్మద్ హామీదుద్దీన్ శ్రీ పి.వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాలుగవ సమావేశం – మూడవ విడత సమాగమం – మొదటి రోజు)

మంగళవారము, ఫిబ్రవరి 04, 2025

(సభ ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమైనది)

శ్రీ గంగుల కమలాకర్:- (మైకు లేకుండా) సార్, సభలో మంత్రులు ఎవరూ లేరు.

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, కేబినెట్ సమావేశం జరుగుతున్నది. అది ఇంకా పూర్తి కాలేదు. కేబినెట్ మీటింగ్ ముగిసిన తరువాత ఆ మీటింగ్‌కి సంబంధించిన మినిట్స్, నోట్స్ తయారు చేయాల్సి ఉంటుంది. సి.ఎంగారు, డిప్యూటీ సి.ఎం గారు, మంత్రులందరూ కూడా ఆ సమావేశంలో ఉన్నారు. కాబట్టి మీరు కొద్ది సమయం సభని వాయిదా వేసి మరలా తిరిగి సభని కొనసాగించాలని కోరుతున్నాను.

MR.SPEAKER:- Now, the House is adjourned to meet again at 2-00 P.M.

(Then, the House adjourned at 11-05 A.M. to meet again at 2-00 P.M.)

2.20 మ.

***

(విరామానంతరం సభ మధ్యాహ్నం 2.20 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్:- తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన పై గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటన.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి(గౌరవ ముఖ్యమంత్రి- పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు మరియు ఇతర కేటాయించబడని శాఖలు):- ధన్యవాదాలు అధ్యక్షా. ఒక చారిత్రాత్మకమైన సందర్భంలో ప్రజాప్రతినిధిగా, జీవితకాలం గుర్తుండిపోయే ప్రభుత్వ విధానం గురించి ఈ సభలో ప్రకటన చేయడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. బలహీన వర్గాలకు సంబంధించి, ప్రధానంగా ఈ సమాజంలో వాళ్లకి సంబంధించిన లెక్కలు గాని, వివరాలు గాని లేకపోవడం వలన, వాళ్ల యొక్క వివరాల కోసం ఎన్నో రోజుల నుండి చర్చ జరుగుతున్న సందర్భంలో ఈ సభలో ఈ రోజు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే 2024 నివేదికను ప్రవేశపెట్టడానికి అవకాశం ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వహించాలనే ముఖ్య ఉద్దేశంతో మంత్రిమండలి ఫిబ్రవరి 4, 2024 న తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలంగాణ శాసనసభ ఫిబ్రవరి 16, 2024న క్రింది విధంగా తీర్మానించింది.

వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మరియు మిగతా బలహీన వర్గాలకు చెందిన ప్రజల

అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి, అమలుపరిచేలా తెలంగాణ మంత్రివర్గం 04.02.2024వ తేదీన చేసిన సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా (సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి , రాజకీయ , కుల సర్వే) (కుల గణన) ఒక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల ప్రజలు, రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల స్థితిగతులను మెరుగుపరచడానికి వివిధ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల కోసం ప్రణాళికను రూపొందించి, అమలు పరచడం కోసం తెలంగాణ రాష్ట్రమంతటా సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేపట్టడం కోసం 10.10.2024 తేదీన జీ.ఓ. ఎం. ఎస్. నెం. 18ని జారీ చేయడం జరిగింది అధ్యక్షా.

అధ్యక్షా, ప్రభుత్వం 19.10.2024వ తేదీన 122/ Cabinet/A2/2024 మెమో ద్వారా సామాజిక,విద్యా, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే నిర్వహణను పర్యవేక్షించేందుకు గౌరవ నీటిపారుదల మరియు సీఏడీ, ఆహార మరియు పౌర సరఫరాలశాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. సర్వే నిర్వహించేందుకు ప్రణాళికా శాఖ నోడల్ విభాగంగా నియమించబడింది. సర్వే విధి విధానాలను అవగాహన చేసుకునేందుకు మరియు ఉత్తమ విధానాలను అవగాహన చేసుకునేందుకు ఇతర రాష్ట్రాలైన కర్నాటక మరియు బీహార్‌లో జరిగిన వివిధ సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రస్తుత SEEEPC సర్వే విధాన రూపకల్పనలో అనుసంధాన పరచడం జరిగింది.

అధ్యక్షా, వివిధ ప్రజా సంఘాలు, సామాజికవేత్తలు, మేధావుల, ఇతర స్టేక్‌హోల్డరుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ క్రింది సర్వే షెడ్యూల్ లను రూపొందించడం జరిగింది.

a) హౌస్ లిస్టింగ్ షెడ్యూల్.

b) సర్వే షెడ్యూల్.

c) ఎన్యూమరేటర్లకు మార్గదర్శకాలు.

2. సర్వేలో సేకరించిన సమాచార రకాలు: సర్వే ఫారంలో మొత్తం 57 ప్రశ్నలు ఉండగా, అదనపు ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ఫీల్డ్స్ లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడింది.

3. సర్వే విధానం మరియు ప్రణాళిక: రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాకుగా (Enumeration Blocks-EB) విభజించబడింది. తద్వారా 94,261 ఎన్యూమరేషన్ బ్లాక్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్‌కి ఒక ఎన్యూమరేటర్‌ను మరియు ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్‌వైజర్‌ను నియమించడం జరిగింది అధ్యక్షా. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లను నియమించడం జరిగింది.

4. క్షేత్ర స్థాయిలో సర్వే : సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ మరియు కుల (SEEEPC) సర్వే 2024 నవంబర్ 6న హౌస్ లిస్టింగ్ తో ప్రారంభమయింది.

మొదటి దశలో హౌస్ లిస్టింగ్ 6 నవంబర్ నుండి 8 నవంబర్ 2024 వరకు 3 రోజులపాటు నిర్వహించబడింది. అసలైన సర్వే 9 నవంబర్ 2024 నుండి గౌరవ తెలంగాణ గవర్నర్‌గారితో ప్రారంభమైంది.

రాష్ట్రంలో సర్వే 06.11.2024 న ప్రారంభమై, 25.12.2024న పూర్తయింది. (50 రోజులు)

సర్వే ముగిసే సమయానికి, మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య గ్రామీణ ప్రాంతంలో .. 66,99,602 మరియు నగర ప్రాంతంలో 45,15,532 కాగా, మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 1,12,15,134.

హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 1,15,71,457 కుటుంబాలకు గాను, 1,12,15,134 గాఉంది. ఇది సర్వే కవరేజ్‌ను 96.9 శాతంగా సూచిస్తుంది.

ఇతర కారణాల వల్ల సర్వే చేయని కుటంబాల సంఖ్య 3,56,323. ఎక్కువగా సర్వే చేయని కుటుంబాలు GHMC మరియు ఇతర నగర ప్రాంతాల్లో ఉన్నాయి.

5. డేటా ఎంట్రీ: రాష్ట్రంలో డేటా ఎంట్రీ 20.11.2024న ప్రారంభమై, 25.12.2024న పూర్తయింది. డేటా ఎంట్రీ పూర్తి చేయడానికి మొత్తం 36 రోజుల సమయం పట్టింది అధ్యక్షా.

2024 ఫిబ్రవరి 4న మంత్రిమండలి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సర్వే అన్ని అంశాల్లో ఒకసంవత్సరం లోపున విజయవంతంగా పూర్తి చేయబడింది. ఇది సమర్థవంతమైన అమలు మరియు సకాలంలో లక్ష్యాల సాధనను ప్రతిభింబిస్తుంది.

6. సర్వే నుండి లభించిన డేటా ఫలితాలు: ఈ క్రింది డేటా మరియు ఫలితాలు పూర్తిగా తెలంగాణ నివాసితులు ఎన్యూమరేటర్లకు స్వచ్ఛందంగా చెప్పిన సమాచారం పై ఆధారపడ్డాయి.

ఈ సర్వేలో నమోదైన కుటుంబాల ఆధారంగా రాష్ట్రంలో 3,54,77,554 మందిని సర్వే చేయడం జరిగింది. ఈ మొత్తంలో సామాజిక వర్గాల వారీగా సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది అధ్యక్షా.

2.30 మ.

ఎస్సీలో 61,84,319 మంది ఉండగా, ఇది మొత్తంలో 17.43 శాతంగా ఉంది. ఎస్టీలో 37,05,929 మంది ఉండగా, ఇది మొత్తంలో 10.45 శాతంగా ఉంది. బీసీ(ముస్లిం మైనారిటీ మినహా)లో 1,64,09,179 ఉండగా, ఇది మొత్తంలో 46.25 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలలో మొత్తం 35,76,588 ఉండగా, ఇది మొత్తంలో 10.08 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలో ఉన్న బీసీలను కలుపుకుంటే మన రాష్ట్రంలో మొత్తం బీసీలు 56.33 శాతంగా ఉంది. రాష్ట్రంలో ఈ రోజు ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ రిజర్వేషన్లు A,B,C,D,E అన్ని గ్రూపులలో 56.33 శాతంగా ఈరోజు బీసీ జనాభా ఉన్నదని నివేదిక మనకు తెలుపుతుంది.

OC లలో ముస్లిం మైనారిటీలు 8,80,424 ఉండగా, ఇది మొత్తంలో 2.48 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలో మొత్తం 44,57,012 మంది ఉండగా, ఇది మొత్తంలో 12.56శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీ మినహా OCలు 47,21,115 ఉండగా, ఇది మొత్తంలో 13.31 శాతంగా ఉంది. OC లో ఉన్న ముస్లిం మైనారిటీలను కలుపుకుంటే మొత్తం OC లు 56,01,539 మంది ఉండగా, ఇది మొత్తంలో 15.79 శాతంగా ఉంది.

7. ముగింపు: ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాలను రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుంది. ఈ చర్య సమానతా వృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను మరియు తెలంగాణ ప్రజల విభిన్న అవసరాలను తీర్చే పద్ధతిని ప్రతిభింబిస్తుంది. ఇది డేటా ఆధారిత, సమగ్రత మరియు పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని సూచిస్తుంది.

అధ్యక్షా, ఈ దేశంలో హిందువులకు సంబంధించిన బలహీన వర్గాలు, ముస్లిం మైనారిటీలలో ఉన్న బలహీన వర్గాల జనాభా 50 శాతం పైగా ఉన్నారని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం వివిధ సందర్భాలలో చర్చించుకున్నాము, వివిధ సందర్భాలలో మాట్లాడుకున్న సంగతి తమరికి తెలుసు. కానీ ఈ లెక్కలకు సహేతుకత గానీ, ఒక పారదర్శకమైన ప్రభుత్వ పాలసీ డాక్యుమెంట్ గానీ, ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో సేకరించిన సమాచారం గానీ లేకపోవడం వల్ల ఎవరికి వారు ఏదో ఒక నెంబర్‌తో చర్చల ద్వారా చర్చించుకున్నప్పుడు స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయాలలో అమలు చేయాలన్నప్పుడు న్యాయస్థానాలలో కొంత ఇబ్బందికర పరిస్థితులున్నాయి. బలహీన వర్గాల జనాభా లెక్కలకు సంబంధించి మనం ఆలోచన చేసి ఈ సభలో మాట్లాడుకోవలసి

వస్తే, ఈ దేశాన్ని బ్రిటీష్‌వాళ్లు పరిపాలించినప్పుడు 1931లో కులగణన జరిగింది తప్ప , ఆ తరువాత 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న స్వాతంత్ర్య భారతదేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి 2011, 2001, 1991,1981 ఎన్నిసార్లు జనాభా లెక్కల గణన జరిగినా ఎస్సీ, ఎస్టీల వివరాలను మాత్రమే పొందుపరిచారు తప్ప బలహీన వర్గాలకు సంబంధించిన ఇతర కులాలు, ఉపకులాల వారి వివరాలను ఏరోజూ కూడా పొందుపరచకపోవడం వల్ల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న స్వాతంత్ర్య భారత చరిత్రలో బలహీన వర్గాల వారి లెక్కలే లేకపోవడం వారికి ఆవేదనగా, బాధగా, మా హక్కులను కాలరాస్తున్నారని, అసలు మీరు మమ్మల్ని మనుషులుగా కూడా గుర్తించడం లేదని, సమాజంలో జితినే ఆబాది, ఉతునే ఇస్సదారి అనే ఒక నినాదాన్ని నాయకులైన రాహుల్‌గాంధీగారు ఎన్నికల సమయంలో భారత్ జోడో యాత్రలో ఈ దేశ ప్రజలకు ఒకమాట ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలను సేకరించినప్పుడు కులాల ప్రాతిపదికన కూడా జనాభా లెక్కలను సేకరించాలని తద్వారా ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు విషయంలో, నియమిస్తున్న ఉద్యోగాల విషయంలో, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, ఉద్యోగావకాశాలలో వారికి సరైన న్యాయం చేయాలని, ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ప్రభుత్వం పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదు.

ఆనాడు వారు మహబూబ్ నగర్ జిల్లా మక్తల్‌లో కృష్ణా నదిని దాటుతూ, మహారాష్ట్రకు వెళ్లేటప్పుడు తెలతెలవారుతుండగా తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టి 23 రోజులు తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి, మేము అధికారంలోకి వచ్చిన తరువాత మా ప్రభుత్వం కులాల ప్రాతిపదికన జనాభా లెక్కలను సేకరించి బలహీన వర్గాల లెక్కలను తేల్చి, వారికి రాజకీయంగా, ఉద్యోగ, ఉపాధి విషయాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ఆ బాధ్యతను తాము తీసుకుంటామని, ఇది ఈ సమాజానికి ఎక్స్‌రే వంటిదని, ఈ ఎక్స్‌రే ద్వారా ఎవరు ఎంత మందికి ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు చేకూర్చుతామని నేను తెలంగాణ ప్రజలకు మాట ఇస్తున్నానని స్పష్టంగా చెప్పారు.

అందుకే డిసెంబర్ 7, 2023నాడు మేము అధికారంలోకి వచ్చిన తరువాత, ఫిబ్రవరి 4, 2024 నాడు మంత్రివర్గంలో ఆమోదం చేసి, ఫిబ్రవరి 6, 2024 నాడు సహచర మంత్రివర్గం సభ్యులు శ్రీ పొన్నం ప్రభాకర్‌గారు ఇదే సభలో తమరి అనుమతితో తీర్మానాన్ని ప్రవేశపెట్టాము. ఆ తదుపరి పార్లమెంట్ ఎన్నికల వలన దాదాపు 6 నెలలు ఈ ప్రక్రియకు విఘాతం కలిగింది. కానీ మా నాయకుడికి మేము ఇచ్చిన మాట ప్రకారం ఈ సమాజంలో కులగణన జరగాలని, కులగణనలో సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలకు సంబంధించిన వాటిని పొందుపరచాలనే లక్ష్యంతో మంత్రివర్గ ఉపసంఘాన్ని పెద్దలు ఉత్తమ్ కుమార్ గారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని వారిని, దామోదర రాజనర్సింహ గారిని, పొన్నం ప్రభాకర్‌గారిని, దుద్దిళ్ల శ్రీధర్ బాబుగారిని, సీతక్క గార్లను కమిటీలో ఉంచి ఈ ప్రక్రియను ముందుకు తీసుకొని వెళ్లే ప్రయత్నం చేశాము. ఈ ప్రక్రియలో భాగంగా బీహార్, కర్ణాటక రాష్ట్రాలు ఈ ప్రక్రియను చేపట్టి బీహార్ తీసుకొచ్చిన వివరాల మీద కోర్టులు కూడా స్టే ఇవ్వడం జరిగింది. ఇలాంటి తప్పిదాలు జరగవద్దని, పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆయా రాష్ట్రాలకు పంపించడం జరిగింది. పంచాయతీరాజ్ లేదా ఏదన్నా డిపార్ట్‌మెంటుకు సంబంధించి క్రింది స్థాయి ఉద్యోగస్తులను పంపించి వివరాల సేకరణ చేయడం కాదు అధ్యక్షా. ఈ దేశానికి ఆదర్శంగా ఉండే ఒక దిక్సూచీ లాగా మారాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో ఈ ప్రక్రియ చేపట్టి ఇతర రాష్ట్రాలలో న్యాయస్థానాలలో నిలవక పోవడం ఈ ప్రక్రియ వల్ల జరిగిన నష్టాలను అంచనా వేయడానికి ఇతర రాష్ట్రాలకు అధికారులను పంపించి ఆయా రాష్ట్రాలలో జరిగిన పరిణామాలను స్టడీ చేసి అధికారుల నుండి నివేదిక తెప్పించుకొని, తద్వారా జనగణన, ఇతర రాష్ట్రాలలో కులగణన ఏ విధంగా చేశారు అనే విషయాలను పరిగణనలోకి తీసుకొని, ముఖ్యమంత్రిస్థాయిలో నేను, ప్లానింగ్ బోర్డు(ఉప ముఖ్యమంత్రిగారు నిర్వహిస్తున్న ఆర్థిక శాఖ క్రిందికి వస్తుంది)వారు, అదే విధంగా మా కేబినెట్ సబ్‌కమిటీ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, చీఫ్ సెక్రటరీ గారితో వివిధ సందర్భాలలో 12సార్లు సమావేశాలు, సమీక్షలు జరిపి అధికారులకు సూచనలు చేసి ఒక పకడ్బందీ ప్రణాళికతో

జనాభా లెక్కలను ఏ విధంగా లెక్కించడం జరుగుతుందో అదే విధంగా మొట్టమొదట ఇండ్ల వివరాలు సేకరించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ తెలంగాణ రాష్ట్రపాత ఉమ్మడి పది జిల్లాలలో ప్రతి గ్రామంలో, తండాలలో, గూడెంలలో ఇండ్ల వివరాలు సేకరించి, వాటన్నింటిని ఇన్యూమరేట్ చేసి, ఆ ఇండ్ల మీద స్టిక్కర్ అంటించి ప్రతి 150 ఇండ్లను ఒక గ్రూపుగా మ్యాపింగ్ చేసి (సభకు మ్యాపింగ్‌ను చూపిస్తూ) ఇట్లా మార్కింగ్ చేసి 150 ఇండ్లను ఒక యూనిట్ క్రింద బ్లాక్‌గా గుర్తించి ప్రతి యూనిట్‌ను, ఈరోజు నేను ఇంతకు ముందు చెప్పినట్లు 94 వేల పైచిలుకు యూనిట్లుగా గుర్తించి, వీధిలో ప్రతి ఏరియాకు ఒక్కొక్క ఎన్యూమరేటర్‌ను నియమించి, 150 ఇండ్లను, రోజుకు 8 నుండి పది కంటే ఎక్కువ సర్వే చేయకుండా, 10 ఇండ్ల కంటే ఎక్కువ సర్వే చేస్తే వారు తొందర పాటులో హడావుడిగా చేయాలనే నిర్ణయంతో తప్పిదాలు జరగడానికి అవకాశం ఉంటుందని

2.40 మ. వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులను teachers, Agricultural Extension Officers, Anganwadi teachers, IKPAPMs, Bill Collectors and Assistant Bill Collectors, Ward Officers, Indira Kranti Patham Programme Book Keepers, Chainmen, Environment Engineers, Panchayat Raj Secretary, Junior Assistants, Record Assistants, Typists, Work Inspectors etc, ఈ విధంగా ప్రభుత్వంలో ఉన్న వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను నియమించి మొదటగా ప్రతి ఇంటికి ఒక స్టిక్కర్‌ను అంటించడం జరిగింది. (ఒక పేపర్‌ను చూపిస్తూ) మొదటి మూడు రోజులు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని గృహాల వివరాలను సేకరించి, ప్రతి ఇంటికి స్టిక్కర్లను అంటించి ఇండ్లను గుర్తించడం జరిగింది. ఆ తరువాత ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వెళ్ళి (ఒక పేపర్‌ను చూపిస్తూ) ఇలాంటి అప్లికేషన్లు తీసుకెళ్ళి ప్రతి ఒక్కరితో మాట్లాడి, వారి వివరాలు సేకరించి, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నంబర్, వారి యొక్క సంతకం, ఎన్యూమరేటర్ మరియు సూపర్‌వైజర్ సంతకం తీసుకొని సమాచారాన్ని సేకరించి 8 పేజీలతో కూడుకున్న బుక్‌లెట్‌లో పొందుపరచడం జరిగింది. వారి పేరు, తండ్రి పేరు, వారి కులము, ఆర్థికస్తోమత, విద్య, గతంలో ప్రభుత్వ పథకం నుండి ఏమైనా లబ్ధి పొందడం జరిగిందా, గతంలో రాజకీయపరమైన రిజర్వేషన్లు పొందడం జరిగిందా అని పూర్తి స్థాయిలో కుటుంబ వివరాలను తీసుకోవడం జరిగింది. 76 వేల మంది డీఈఓలను పెట్టి, ఇవన్నీ మాన్యువల్‌గా సేకరించి, ఏ ఎన్యూమరేటర్ అయితే 150 ఇండ్లకు సర్వే చేయడం జరిగిందో అతనే డీఈఓల దగ్గర కూర్చొని ఒక్కొక్క పేజీ తీసి కంప్యూటరీకరణ చేశారు. పూర్తి డేటాను 76 వేల మంది డీఈఓలు 36 రోజులపాటు కష్టపడి ఈ మొత్తాన్ని క్రోడీకరించడం జరిగింది.

ఈ రోజు ఇంత పకడ్బందీగా, ఇందులో పనిచేసే ఉద్యోగస్తులకు, రాష్ట్ర స్థాయిలో ఎన్యూమరేటర్లకు, జిల్లా స్థాయిలో సూపర్‌వైజ్ చేసే వారికి, మండల స్థాయిలో పనిచేసే వారికి, ప్రతి 150 ఇండ్లకు సర్వే చేయడానికి వెళ్ళే వారందరికీ కూడా శిక్షణ ఇచ్చి, ఎక్కడ ఎటువంటి తప్పు జరగకుండా, ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి గైడ్‌లైన్‌లాగా ఒక బుక్‌లెట్‌ను ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం అందరికీ శిక్షణ ఇచ్చి ఎంతో పకడ్బందీగా చేయడం జరిగింది. ఈ విధంగా వారందరినీ వినియోగించుకొని ప్రభుత్వం జీతంతోపాటు అదనంగా పని చేయించుకున్నందుకు గానూ వారికి జీతభత్యాలు ఇచ్చి రూ.160 కోట్లు ఖర్చు పెట్టి ఒక నిర్దిష్టమైన సమాచారాన్ని సేకరించడం జరిగింది. బలహీన వర్గాలకు సంబంధించిన వారు గానీ, మైనారిటీ వర్గాలకు సంబంధించిన వారు గానీ 7 దశాబ్దాలకు పైగా మేము ఎంతమంది ఉన్నామనే లెక్క మాకు చెప్పాలన్నారు.

కనీసం మా నిధులు, రిజర్వేషన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో భాగం అడగాలంటే మా లెక్కలు తేల్చండి అంటే ఎవరూ కూడా వారి మొర ఆలకించిన వారు లేరు. అందుకే ఈ ప్రభుత్వం స్పష్టంగా ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. భవిష్యత్తు సమాజ అభివృద్ధి యొక్క దిక్సూచిగా, ఒక మోడల్ డాక్యుమెంట్‌గా మారుతుందని పకడ్బందీ ప్రణాళికను తీసుకోవడం జరిగింది. అందుకే కమిషన్ ఇచ్చిన నివేదికను కేబినెట్ సబ్‌కమిటీ స్వీకరించి, ఈ రోజు ఉదయం కేబినెట్‌లో చర్చించి, ఆమోదించి ఈ సభలో

ప్రకటన చేయడం జరుగుతుంది. ఎందుకంటే, దీనికి పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలి. రేపటి నుండి ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు, రాజకీయ అవకాశాల కోసం ఈ నివేదిక పనిచేయాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం. అందుకే ఈరోజు బీసీల్లో ఉన్న ఏబీసీడీ గ్రూప్‌లు 46.25 శాతం, అదే విధంగా 'ఈ' గ్రూపులో ఉన్న 10.08 శాతం ముస్లిం మైనారిటీలు మొత్తం 56 శాతం పైగా ఉన్న బీసీలందరికీ కూడా రాష్ట్రంలో సముచితమైన గౌరవం, స్థానం కల్పించాలనే ఆలోచనతో ఈ రోజు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ముందుకు రావడం జరిగింది. కాబట్టి ఈ ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రజలకు అందుబాటులో పెట్టినందుకు ఈ సభలో ఉన్న సభ్యులందరు ఈ ప్రభుత్వాన్ని రాజకీయాలకు అతీతంగా అభినందించాల్సిన అవసరం ఉంది. మంత్రివర్గ ఉపసంఘాన్ని, అదేవిధంగా అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లుగా పనిచేసిన వారు రాత్రింబవళ్ళు కష్టపడి ఇదొక దిగ్విజయమైన కార్యక్రమంగా దేశానికే ఆదర్శంగా నిలబడే ఒక కార్యక్రమాన్ని చేసి బాధ్యతను నెరవేర్చారు. కాబట్టి, తమరి ద్వారా సభలో ఉన్న సభ్యులందరినీ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ కూడా అభినందించాల్సిందిగా కోరుతూ, మీరందరూ పెద్దఎత్తున చప్పట్లతో అభినందించాలని తెలుపుతూ తమరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, 04.02.2024 నాడు కేబినెట్ నిర్ణయం తీసుకుంటే, తిరిగి 04.02.2025 నాడు శాసనసభలో నివేదిక రూపంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం, దీనికి సంబంధించి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఎందుకంటే నిర్ణయం తీసుకోవడం వల్ల ఈ కార్యక్రమం క్షేత్రస్థాయి వరకు వెళ్ళి పర్యవేక్షణ చేస్తూ అనేక రకాలుగా ఒడుదొడుకులను ఎదుర్కొని కొనసాగించడం జరిగింది. ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు 1931 స్వాతంత్ర్యం ముందు ఇటువంటి సమాచారాన్ని సేకరిస్తే, దాని తదుపరి ఏ బలహీనవర్గాలకు సంబంధించిన వారున్నారో, వారందరూ కూడా మేము ఎంతో మాకు అంత ఉండాలని అసలు సమాచారం అనేది మా వర్గానికి లెక్కలు లేక రకరకాలుగా ఇష్టాపరంగా పథకాలు ఇచ్చేవారు అన్నారు. కానీ, ఎప్పుడైతే రాహుల్ గాంధీ గారు 'భారత్ జోడో' యాత్రలో దేశం మొత్తం తిరిగినప్పుడు చాలా వర్గాలకు ప్రాతినిథ్యం లేదు. చాలా వర్గాలకు వారికి సంబంధించిన అవకాశాలు రావాలంటే, ఎవరు ఎంతో వారికి తెలవాలి. వారికి అంత రావాలసింది అనే నినాదం ఎన్నికల్లో చెప్పడం జరిగింది. మేము కూడా తెలంగాణ రాష్ట్రం తరఫున కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌బాబు గారి నాయకత్వంలో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కమిటీకి ఛైర్మన్‌గా ఉండి, మేము బలహీనవర్గాలకు సంబంధించి స్పష్టంగా జనరల్ మేనిఫెస్టోతో పాటుగా మా మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఈ కుల సర్వేకు సంబంధించి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పాము. 4వ తేదీన కేబినెట్ పెట్టడం జరిగింది. 16వ తేదీన ఇదే సభలో సభ్యులందరీ సహకారంతో తీర్మానించి, పార్లమెంట్ ఎన్నికల తరువాత ప్రత్యేక కార్యక్రమాల ద్వారా తెలంగాణకు సంబంధించిన ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ చెందిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ సుల్తానియా గారి ఆధ్వర్యంలో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను వాడుకొని ఈ సమాచారాన్ని సేకరించడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు కోరినట్లుగా పెద్దలందరినీ కోరుతున్నాను. 1931 నుండి ఎటువంటి సమాచారం లేదు. ఈనాడు సమాచారం వచ్చింది. సమాచారానికి సంబంధించి ఇంకా ఏదైనా సరిచేయాల్సిన అవసరం ఉంటే, బలహీనవర్గాలకు సంబంధించి ఇంకా ముందుకుపోవాలని అనుకుంటే దయచేసి సలహాలు, సూచనలివ్వండి. తెలంగాణ ప్రభుత్వ బలహీనవర్గాల శాఖా మంత్రిగా ప్రభుత్వానికి సంబంధించినన్నింటిని బలహీనవర్గాల సంక్షేమం కొరకు తీసుకొనిపోవడం జరుగుతోంది. దయచేసి ప్రతీది రాజకీయం చేయకూడదు. ఇది బలహీనవర్గాల ఆకాంక్ష.

తెలంగాణ బలహీనవర్గాల నాయకత్వం ప్రతి జిల్లాలో కూడా స్వేచ్ఛగా భవిష్యత్తు కార్యక్రమాలను జరుపుకునే ఆకాంక్షను వెలిబుచ్చాల్సిన అవసరం ఉంది. సంఘాలు గాని, మేధావులు గాని, చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న వారి కోరిక నెరవేరింది. సభలో చట్టబద్ధత ద్వారా లేదంటే, ఆ రోజు ఏం చట్టబద్ధత ఉందని, తీర్మానం చేసిన రోజు అడిగారు. ఈనాడు

కార్యక్రమం నిర్వహించుకొని ముందుకు వచ్చిన సందర్భంగా ఒకటే అడుగుతున్నాను. అందరూ కూడా దయచేసి వచ్చిన జనాభా సమాచారాన్ని తీసుకొని భవిష్యత్తులో ఆయా వర్గాలకు ఎటువంటి న్యాయం చేయాలి, ఏం చేయాలో ముందుకు తీసుకొని పోదాము. బలహీనవర్గాలకు సంబంధించి మంచి రోజులు వచ్చాయని చాలామంది అంటున్నారు. ఈ రోజు నుండి శకం ప్రారంభమైంది. భవిష్యత్తులో వారి అభ్యున్నతికి సంబంధించి ఈ ప్రభుత్వంతో పాటుగా భవిష్యత్తులో ఎక్కడైనా దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నటువంటి ఈ సమాచార సేకరణ ఉంటుంది. బరాబర్ తెలంగాణ రాష్ట్రం తీసుకున్న కార్యక్రమం యావత్ దేశంలో ఎక్కడా లేదు. నిన్న కూడా లోక్‌సభలో గౌరవ అపోజిషన్ లీడర్ రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ వేదికగా చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలంగాణ ప్రభుత్వానికే కాదు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిథ్యం మోస్తున్న ప్రజా ప్రతినిధికి కూడా గౌరవం కల్పిస్తుందనే మాట చెబుతున్నారు. ఇటువంటి అవకాశాన్ని కల్పించిన అందరూ కూడా అధికార పక్షమా, ప్రతిపక్షమా, మిత్ర పక్షమా, ఇంకొక విపక్షమా సంబంధం లేదు. అందరూ కూడా నిజంగా బలహీనవర్గాలకు సంబంధించి గొంతెత్తి వారికి న్యాయం చేయాలనే డిమాండ్ ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించి, భవిష్యత్తు ప్రణాళికకు సలహాలిచ్చి ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా తీసుకుపోవాలనే మాటను చెప్పి ముందుకుపోవాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇదొక డైరెక్షన్. ఈనాడు నిర్ణయించి నివేదిక వచ్చిన తరువాత ముందుకుపోవడానికి తీసుకున్న రూట్‌మ్యాప్‌కు సంబంధించి సభలో చర్చకు పెట్టడం జరిగింది. దీని ద్వారా రోడ్‌మ్యాప్ నిర్ణయించినట్లైతే భవిష్యత్తులో అందరికీ ఒక మంచి మార్గదర్శకం దొరుకుతుంది. ఈ సభ తెలంగాణ వ్యాప్తంగా ఎదురుచూస్తున్నటువంటి బలహీనవర్గాలందరికీ కూడా అవకాశం ఇచ్చింది.

2.50 మ. 1986లో మురళీధర్ కమిషన్ వచ్చినప్పుడు నేను విద్యార్థిగా ఉన్నాను. మాజీ బీసీ వెల్ఫేర్ మంత్రి గంగుల కమలాకర్ గారు, ఇప్పుడున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు, కరీంనగర్‌కు సంబంధించిన మేమంతా కూడా ఆనాడు కమిషన్ మూవ్‌మెంట్‌లో పాల్గొని నినదించాము. ఈ రోజు శాసనసభ్యులుగా ప్రభుత్వంలో ఉన్న అందరం కూడా.., ఈ సమాచార సేకరణ భావి తరాలకు న్యాయం జరగడానికి ఒక బలహీనవర్గాల ప్రతినిధిగా జీవితంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం మా ప్రభుత్వమిచ్చిన గొప్ప అవకాశమని భావిస్తున్నాను. మా నాయకుడు రాహుల్ గాంధీ గారు కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు కానీ, ఉప ముఖ్యమంత్రి గారు కానీ, కమిటీ ఛైర్మన్‌గా మాకు మార్గదర్శకత్వం చేసిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు కానీ, సహచర మంత్రులు కానీ గౌరవ ప్రతిపక్ష నాయకులు గానీ ఇతర రాజకీయ పార్టీల నాయకులందరికీ కూడా ఒక బలహీనవర్గాల మంత్రిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దయచేసి భవిష్యత్తుకు సంబంధించి..., అక్కడక్కడ పత్రికల్లో చూస్తున్నాము.

వాస్తవంగా 1931కి ముందు, తరువాత కానీ బీసీలకు సంబంధించిన లెక్కే లేదు. చాలా మంది గతంలో కంటే లెక్క తక్కువుందని చెబుతున్నారు. గతం కంటే తక్కువ ఉందనే ముచ్చట రానే రాదు. ఎందుకంటే, ఇప్పటి వరకు లెక్కనే లేదు కదా. లెక్కనే లేనప్పుడు ఇప్పుడు జరుగుతున్న లెక్క, తరువాత కొలమానం అవుతుంది. దీనికి సంబంధించి, ఎక్కడైనా ఇంకా భవిష్యత్తులో మళ్ళీ 5, 10 సంవత్సరాలకు కులగణన జరిగే సందర్భంలో, తప్పకుండా మార్పు అవసరమనుకున్న నాడు పెరిగిన జనాభా ప్రకారంగా వస్తుంది. ఈ రోజు జరిగిన ప్రక్రియ ప్రతి ఇంటికి పోయి చేశారు. ఎవరైన సహకరించకపోయి ఉండవచ్చు, కానీ సహకరించిన ప్రతి వ్యక్తి దగ్గర వారిచ్చిన స్వచ్ఛంద సమాచారాన్ని తీసుకొని ఇంత పెద్ద ఎత్తున నివేదిక తయారు చేసి నాలుగు వాల్యూమ్స్‌గా సబ్ కమిటీకి సమర్పించారు. సబ్ కమిటి.. కేబినెట్ అప్రూవల్ తీసుకొని ఈ రోజు సభ్యుల ముందు ఉంచారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీలో ఉంది కాబట్టి ఈ కార్యక్రమం తీసుకుపోతున్నాము. 2011 సెన్సెస్ ప్రకారం తీసుకున్నట్లైతే, ఈ రోజు 2025 కుల సర్వేకి సంబంధించి తీసుకుంటే, ఎందుకో కొంత అక్కడిక్కడ మాట్లాడుతున్న దానికి ముందే సరి చేసే ప్రయత్నం చేయడానికి వారందరూ సహకరించాలనే ఈ లెక్క చెబుతున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, 2011 జనరల్‌సర్వేలో ఆనాడు తెలంగాణకు సంబంధించిన లెక్క తీస్తే 3కోట్ల 50లక్షల మంది ఉన్నారు. ఈ రోజు 3కోట్ల 70లక్షల మంది ఉన్నారు. దానికి అనుగుణంగా కేంద్రం నుంచి దక్షిణ భారత దేశం, ఉత్తర భారతదేశానికి సంబంధించిన లెక్క తీసుకుంటే కూడా మన దక్షిణ భారతదేశ ప్రాంతానికి సంబంధించి కుటుంబ నియంత్రణ ఎక్కువగా పాటించడంతో నేషనల్ యావరేజ్‌లో మనం తక్కువ ఉండి ఈ రోజు 20లక్షల జనాభా పెరిగింది. ఇంకా రాను రాను తక్కువయ్యే పరిస్థితి ఉంది. కుటుంబ నియంత్రణలో అవేర్‌నెస్సో, దక్షిణ భారతదేశంలో ఉన్నటువంటి విధానాల వల్లనో ఈ ప్రక్రియ జరుగుతోంది అధ్యక్షా. తప్పకుండా ఇందులో తప్పుడు లెక్కచెప్పే అవసరమే లేదు. ఇంత చిత్తశుద్ధిగా దాదాపు 160 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లక్షమంది ఉద్యోగులను ఉపయోగించుకొని మొత్తం ప్రభుత్వం నూటికి నూరు శాతం ఒక సచ్ఛీలతతో, మంచి మనస్సుతో కాంగ్రెస్ పార్టీ విధానం తీసుకొని పోయింది అధ్యక్షా. నేను మళ్ళీ కోరుతున్నాను. ఏదైనా అంశముంటే తప్పకుండా మంచి సలహా ఇవ్వండి. తప్పని సరిగా దాన్ని సానుకూలంగా తీసుకుపోయే బాధ్యత, తప్పకుండా బలహీన వర్గాలకు నిజంగా న్యాయం జరగాలనుకుంటే, బలహీన వర్గాల వారికి ఈ ప్రభుత్వం మంచి కార్యాచరణ తీసుకొని పోవాలనుకుంటే అన్ని రకాల సలహాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. దయచేసి గౌర సభ్యులందరిని హృదయపూర్వకంగా కోరుతున్నాను. దీన్ని కూడా రాజకీయం చేసి పొద్దున కూడా మాట్లాడుతున్నారు. ఇది ఒక సున్నితమైన అంశం. చాలా కాలంగా ఆవేదనతో ఎంతో మంది మేధావులు, ఎంతోమంది ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు ఈ అంశం గురించి ఉద్యమిస్తే ఈ రోజు రాహుల్ గాంధీ గారి ఆలోచనకు అనుగుణంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, అందరూ కూడా కలిసి ఎవరెంతో వారికంత అని తెలియాల్సిందే అని దానికి ఎటువంటి భేషజం లేదు అనే ఆలోచనతో ఈ కార్యక్రమం తీసుకోబడింది అధ్యక్షా.

కాబట్టి, సభాధ్యక్షులుగా మీరు ఈ సెన్సిటివ్ ఇష్యూను బలహీనవర్గాల అందరికీ న్యాయం జరగాలనే ఆలోచనతో ప్రభుత్వం ఒక కార్యాచరణ తీసుకుపోయే సందర్భంలో, మిగతా రాజకీయ అంశాలకు సంబంధం లేకుండా బలహీనవర్గాలకు న్యాయం జరగాలి, ఒక రోడ్డు మ్యాప్ రావాలి, రాబోయే కాలంలో సాంకేతికంగా వీరికి ఎటువంటి పథకాలు అందించాలనే ఆలోచన చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ, ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రతి ఒక్కరికి మరొకసారి.., ఎందుకంటే ఒక ఉద్యమ బిడ్డగా, బలహీనవర్గాలకు సంబంధించిన నినాదంతో, బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే ఆకాంక్ష నెరవేరుతున్నప్పుడు దానికి మించిన సంతోషం ఇంకొకటి ఉండదు. ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా ఈ శాసనసభ వేదిక ద్వారా బలహీనవర్గాలందరూ కూడా మార్పుకు శ్రీకారం చుడుతున్న రోజుగా భావించుకొని అందరూ ఉత్సాహంగా ఉండాలని కోరుకుంటున్నాము.

పార్టీలకతీతంగా బలహీనవర్గాల బిడ్డగా, 10,20 సంవత్సరాల నుంచి ఇది కావాలి, కావాలి అని అడిగిన వాళ్ళంతా రావడాన్ని స్వాగతిస్తూ, ఇంకా ఏదైనా అవసరమనుకుంటే సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. బలహీనవర్గాలకు న్యాయం చేసిన ఈ ప్రభుత్వానికి హృదయ పూర్వకంగా..., అందులో భాగస్వామి అయినప్పటికీ కూడా ఇటువంటి గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం, ఆ నిర్ణయంలో సభ్యునిగా, సబ్ కమిటి సభ్యునిగా, ఆనాడు పార్టీ నాయకుడిగా దీనికి సంబంధించిన డిక్లరేషన్ ఛైర్మన్‌గా ఈ రోజు నివేదికకు సంబంధించి ప్రభుత్వం చేస్తున్న దాన్ని అమలుపరచడంలో భాగస్వామిగా, సంతోషంతో అందరిని ఇటువంటి భాగస్వామ్యం పొందమని కోరుతున్నాను. ఒక వేళ ఎవరైనా మేము అప్పుడు చేయలేకపోయామే అని, దీనికి పేరు వస్తుంది, దానికి పేరు వస్తుందని అని ఏమి అవసరం లేదు. ఇది మన వర్గాలన్నింటికీ న్యాయం జరిగే కార్యక్రమం కాబట్టి, వారికి న్యాయం చేయడానికి ఒక రోడ్డు మ్యాప్ ఇచ్చే విధంగా సలహా, సూచనలు చేయాలని గౌరవ సభ్యులందరిని హృదయ పూర్వకంగా కోరుతూ, నమస్కారాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- చాలా మంది సభ్యులు ఈ కులగణన ప్రకటనపై మాట్లాడతామని అంటున్నారు. కానీ స్టేట్‌మెంట్‌పై చర్చ లేదు కదా. ఏమి చేయమంటారు గౌరవ ఎల్.ఏ మినిస్టర్ గారూ?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు రూల్ - 338 మేరకు ఈరోజు సభలో స్టేట్‌మెంట్ చేయడం జరిగింది. ప్రత్యేకించి ఈ రోజు మన తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రధానమైన అంశాన్ని సభలో స్టేట్‌మెంట్ ద్వారా పెట్టడం జరిగింది. మీరు అనుమతిస్తే తప్పకుండా సభ్యులు స్టేటుమెంటు మీద మాట్లాడవచ్చు. ఎందుకంటే, ఇది చాలా ప్రాధాన్యత గల అంశం. మీ అనుమతితో కొంత మంది సభ్యులు ఎవరైతే ఈ విషయంలో వారి అభిప్రాయులను తెలియజేయాలనుకుంటున్నారో తప్పకుండా తెలియజేయవచ్చు. మాకేమి అభ్యంతరం లేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఒక్కొక్క సభ్యునికి ఐదు నిమిషాల చొప్పున సమయం కేటాయిస్తున్నాను. కావున సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యులుశ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు తనకు ఒకసారి మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, సభ్యులకు అవకాశమిస్తామనడం చాలా సంతోషం. మా రిక్వెస్టు ఏంటంటే అధ్యక్షా, పార్టీల యొక్క స్ట్రెంగ్త్‌ను బట్టి, బలబలాను బట్టి ఆ నెంబరు, సమయం నిర్ణయించవలసిందిగా తమరిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్):- అధ్యక్షా, అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు బలహీనవర్గాల పట్ల ఒక ప్రకటన చేయడం జరిగింది. మీకు తెలుసు అధ్యక్షా, ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటింది. ఈ 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత ఈ దేశ నిర్మాణంలో, ఈ రాష్ట్రనిర్మాణంలో ప్రధాన భూమిక పోషించింది బడుగు, బలహీనవర్గాలు, వెనకబడిన తరగతులు, అణగారిన ప్రజలే అధ్యక్షా. ఏ రంగంలో తీసుకున్నా గానీ వాళ్లు ప్రధానమైన భూమికపోషించిన పరిస్థితి ఉంది. కానీ ఈ రోజు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఒక్కసారి ఆలోచన చేస్తే దేశ వ్యాప్తంగా గానీ, రాష్ట్రవ్యాప్తంగా గానీ ఎప్పుడూ మా హక్కుల కోసం పోరాటం చేసిన సందర్భాలు ఉన్నాయి. లేకపోతే మాకు ఇది కావాలి అని డిమాండ్‌లు చేయడమే తప్ప ఏ రోజు కూడా మాకున్న సంఖ్యాపరంగా ఇది మా డిమాండ్, మా రైట్ అన్న విధంగా గలించిన ప్రభుత్వాలు, ఈ దేశంలో అనాదిగా ఉన్న ప్రభుత్వాలు ఏ రోజు 75 సంవత్సరాల్లో ఆలోచన చేసిన దాఖలాలు లేవు అధ్యక్షా.

3.00 సా. ఈరోజు ప్రవేశపెట్టినటువంటి బీసీ కులగణన సర్వే విషయంలో........ ప్రధానంగా 2011 సెన్సెస్ ప్రకారం అప్పుడున్న పాపులేషన్ మూడు కోట్ల యాభై లక్షల మూడు వేల ఆరు వందల డెబ్బై నాలుగుగా చూపిస్తున్నది. అయితే ఈ రోజు ఉన్నటువంటి ఈ యొక్క ప్రకటనలో హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 1,15,71,457 కుటుంబాలకు గాను 1,12,15,134 గా ఉందని చెబుతున్నారు. 2011 సెన్సెస్ నుండి నేటి వరకు అంటే 14 సంవత్సరాలు.. పదమూడు, పద్నాలుగు సంవత్సరాలలో 6లక్షల పాపులేషన్ పెరిగినట్లు ఈ రిపోర్టులో చూపిస్తున్నారు. 3.6కోట్ల జనాభాలో మీరు చేసింది 3.54 కోట్ల జనాభాకు సంబంధించైతే, అంటే 96.9 అయితే ,ఇంకా 3.1 శాతం సర్వేలో పార్టిసిపేట్ చేయలేదు. ఈ లెక్కలన్నీ నిన్నటి నుండి చూస్తుంటే మేధావులు కావచ్చు, బీసీ సంఘాలు కావచ్చు ఇంకా అనేకమైనటువంటి డిబేట్‌ల ద్వారా కొన్ని అనుమానాలు కూడా వ్యక్తపరుస్తున్నారు. దీంట్లో ప్రధానంగా ఈ ప్రభుత్వం చేసిన సర్వేలో బీసీల పాపులేషన్ పెరగాలి గాని ఎలా తగ్గిందని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఒకవైపు బీసీల పాపులేషన్ తగ్గినట్లు గానీ, రెండవ వైపు ఎస్సీల పాపులేషన్ తగ్గినట్లు గానీ, ముస్లిం పాపులేషన్ తగ్గినట్లు గానీ, ఓసిల శాతం పెరిగినట్లుగా కొన్ని లెక్కలు వస్తున్న సందర్భం ఉన్నది. గౌరవ ఛైర్మన్‌గా ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు మొన్న ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గణాంకాలు చెప్పినట్లు........ ఆ గణాంకాల ద్వారా తెలిసినటువంటి విషయాలలో చర్చ జరుగుతున్నది. దీంట్లో ప్రధానంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడే చెప్పడం జరిగింది..... మేము ఎన్యూమరేటర్లను పెట్టి కొంత మంది అధికారులను పెట్టి చాలా వరకు పారదర్శకంగా చేయాలనే సంకల్పంతో చేశామని చెప్పారు కానీ మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని ఒక్కటే రిక్వెస్టు చేస్తున్నదేమంటే మీరు ఏదైతే ప్రొఫార్మా ఇచ్చారో ఇందులో 57 అంశాలు ఉన్నాయి. దీన్ని మీరు

మరొకసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే ఈ రోజు ఇది ప్రధానమైన అంశం. మన సమాజంలో నూటికి తొంభై శాతం మంది ఉన్నటువంటి అంశం కనుక ఇందులో అనేక అంశాలు పొందుపరిచారు కాబట్టి చాలా మంది ముందుకు రాలేకపోయారు. నాకు తెలిసి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 30 శాతం మంది కూడా సర్వేలో పార్టిసిపేట్ చేసినటువంటి దాఖలాలు లేవు. ప్రభుత్వం ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం కూడా కొంత జిహెచ్ఎంసి పరిధిలో సర్వే జరగలేదని ఉన్నది. ప్రధానంగా మాకు ఉన్నటువంటి సమాచారం ప్రకారం కాలనీలు, అపార్టుమెంట్‌లు, బస్తీలలో కులగణనకు సంబంధించిన ప్రొఫార్మాలోని వివరాలు చదివిన తరువాత...... మాకెందుకులే...... మాకు ఇవన్నీ అక్కర లేదనే సందర్భాలు కూడా జరిగినవి. కాబట్టి ఈ ప్రభుత్వం చేసిన సర్వేను ఇంకా పకడ్బందీగా చేసి........ దీంట్లో హర్రీ బర్రీ లేకుండా ఇప్పటికే మీరు మూడు, నాలుగు నెలల సమయం తీసుకుని సబ్ కమిటీ ద్వారా 12 సార్లు మీటింగ్ జరిగిందని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ మీకందరికి తెలుసు..... సమాజంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలలో అవేర్‌నెస్ వచ్చింది. బీసీలు ఈరోజుకు కూడా ఆర్థికంగా, సామాజికంగా ఎదగలేదు, మేము కూడా ఎదుగుదల కావాలని, ఒక వైపు ఆర్థికంగా ఎదుగదల కావాలని, ఇంకొకవైపు విద్యాపరంగా ఎదగాలి, మరొకవైపు సామాజికంగా ఎదగాలి, ఆత్మగౌరవంతో బ్రతకాలి, రాజకీయంగా కూడా ఎదగాలనే సంకల్పంతో ఉన్నారనే విషయం మీకందరికీ తెలుసు.

గత ప్రభుత్వంలో కేసిఆర్ గారి ఆధ్వర్యంలో గడచిన పది సంవత్సరాల కాలంలో చాలా వరకు కొన్ని కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఎడ్యుకేషన్‌కు సంబంధించి గురుకులాల విషయంలో గాని లేదంటే గురుకులాలను ఇంటర్మీడియట్ వరకు తీసుకెళ్లడం గాని, డిగ్రీ కళాశాలలు ప్రారంభించడం గాని, విదేశీ విద్య ద్వారా గాని, సేమ్ టైమ్ రైతుబంధు, రైతు బీమా పొందిన దాంట్లో కూడా మెజారిటి ఇదే జనాభా ఉంటారు. దీంతోబాటు మీ అందరికి తెలుసు...... ఈరోజు హైదరాబాదులో నిర్మించిన ఆత్మ గౌరవ భవనాల వల్ల ఈ మధ్య కాలంలో గ్రామీణ ప్రాంతాలలో కూడా చదువుకున్న వారి సంఖ్య పెరిగింది. సమాజంలో మన బీసీల సంఖ్య కూడా పెరిగినందున బీసీలకు కూడా సమానమైన వాటా కావాలని...... రాజకీయంగా కూడా సమానమైన వాటా కావాలనే సంకల్పం వస్తున్నది. దీంట్లో కొన్ని లెక్కలు చూస్తే......... 2023లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వారు 3కోట్ల 32 లక్షల 32వేల 18 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. అయితే ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో 3కోట్ల 70 లక్షల మంది ఉన్నారని ఇచ్చారు. అంటే దీంట్లో ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం ఆరవ తరగతి నుండి పదిహేడవ సంవత్సరం వయసు........ అంటే పదిహేడు సంవత్సరముల వయస్సు లోపల ఉన్నవారు 62 లక్షల 30వేల 504 మంది ఉన్నారు. అదే విధంగా ప్రైమరీ స్కూళ్లలో ఉన్నటువంటి 0-6 సంవత్సరాల వయసు ఉన్నటువంటి పిల్లలు 38 లక్షల 99 వేలు ఉన్నట్లుగా చూపించారు. ఓవరాల్‌గా తీసుకుంటే 4 కోట్ల 33 లక్షల 61 వేల 822 నుండి ఈ 3 కోట్ల 70 లక్షలు మీరు ఏదైతే నివేదిక ఇచ్చారో అవి తీస్తే 62లక్షల 84వేల 268 మంది ఎక్కడికి పోయినట్టు అని అడుగుతున్నాను. ఈ లెక్కలు స్కూళ్లు, కాలేజీలలో చదువుతున్నటువంటి పిల్లల లెక్కలు అఫీషియల్‌గా ప్రభుత్వం ఇచ్చిన లెక్కలే. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే......... ఈ రోజు దీనికి ఈ సభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలనే ఆలోచన చేస్తుండవచ్చు కానీ గతంలో కేసిఆర్ గారి ప్రభుత్వంలో 2014లోనే మనకు రిజర్వేషన్‌లు కావాలి, మన సామాజిక అంశాలు, ఈరోజు వాళ్లకు ఎడ్యుకేషన్ రంగంలో కానివ్వండి లేదంటే సేమ్ టైమ్ ఉద్యోగ అవకాశాల విషయంలో తీర్మానం చేసి పది సంవత్సరాల క్రితం కేంద్రానికి పంపించడం జరిగింది. కాబట్టి తీర్మానం చేసి పంపించడం వలన మనకు వచ్చేదేముండదు. తమిళనాడు, మహారాష్ట్రలో ఏ విధంగానైతే చట్టబద్ధత చేశారో ఆ విధంగా చట్టబద్ధత చేస్తే......ఈ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన డిక్లరేషన్ ప్రకారంగా 42శాతం రిజర్వేషన్ లోకల్ బాడీస్‌లో వచ్చే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి ఈ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలి. ఎందుకంటే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే చేయించి.......సభలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపించామంటే సరిపోదు. ఎందుకంటే ఈ సమాజం కూడా అంగీకరించే పరిస్థితిలో లేనందున తప్పకుండా

ఆ ఫలాలు వారికి అందాలంటే మీరు చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా సర్వే విషయంలో..... కుల గణన అంటే సింపుల్‌గా మన కులానికి సంబంధించి మన రెసిడెన్షియల్ అడ్రస్ కానివ్వండి లేదంటే ఉద్యోగం చేస్తున్నామా, వ్యాపారం చేస్తున్నామా అనే అంశాలు మాత్రమే సరిపోతాయి. ఇందులో 56 అంశాలను పొందుపరచడం మూలాన కొంత ఇబ్బంది ఉంది. కావాలంటే మీరు పబ్లిక్ డొమైన్‌లో పెట్టండి......తప్పకుండా బీసీలు ఆ వివరాలను సేకరించవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం 96.9 శాతం సర్వే పూర్తి చేశామని చెబుతున్నది. మిగిలిన 3.1 శాతం కూడా సర్వే చేయలేదంటే భవిష్యత్తులో కోర్టులో ఇబ్బంది వస్తుంది. రెండవది భవిష్యత్తులో పార్లమెంటు సీట్ల సంఖ్య పెరిగినప్పుడు, అదే విధంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగినప్పుడు కూడా చాలా తేడాలు వచ్చే అవకాశం ఉన్నది.

3.10 సా. రెండవది ఏమంటే, 21 లక్షల మంది బీసీలు చనిపోయారనే లెక్క కనిపిస్తోంది. అలాగే ఎస్సీలు లక్షా డెబ్బై తొమ్మిది వేల మంది చనిపోయారని. ముస్లీంలు లక్షా అరవై ఆరు వేల మంది చనిపోయారనే లెక్క కనిపిస్తోంది. ఇదంతా నేను సోషల్ మీడియాలో గానీ, వార్తా పత్రికల్లో గానీ చదివినటువంటిది. దయచేసి ఈ అంశాలను క్రాస్ చెక్ చేసుకోవాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- దయచేసి సోషల్ మీడియాలో వచ్చింది ఎక్కడ కూడా విశ్వసించవద్దని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :- అందుకే నేను విమర్శ చేయడం లేదు.

SRI PONNAM PRABHAKAR :- I am trying to say fact.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :- అందుకే నేను విమర్శ చేయదలచుకోలేదు. సోషల్ మీడియాలో గానీ, వార్తా పత్రికల్లో గానీ వచ్చినటువంటి అంశాలను వచ్చినవనే చెబుతున్నాను గానీ, విమర్శించదలచుకోలేదు. విమర్శ చేయాలనుకుంటే వేరే రకంగా చేసేటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి, దానిని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. కాబట్టి, ప్రస్తుతమున్న ప్రొఫార్మా మార్చి, దానిని సింప్లిఫై చేసి తప్పకుండా మరొక్కసారి సర్వే చేసినట్లయితే వివరాలన్ని వచ్చే అవకాశం ఉంది. ఇందులో కులాల వారిగా తీసుకున్నప్పటికీ, ఏ కులస్తులు ఎంతమంది ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వం చెప్పలేకపోయింది. ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్‌లో కూడా ఎస్సీలు ఇంత, బీసీలు ఇంత అని చెప్పారు. కానీ, ఈరోజు బీసీలలో 193 రకాలున్నాయి. ఈ 193 రకాల్లో ఏ, ఏ కమ్యూనిటీ వారు ఎంతమంది ఉన్నారనేది మనకు సంఖ్యా పరంగా తెలిస్తే అన్ని విధాల ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, ఆ విధంగా చేయవలసిన అవసరముందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తీసుకుంటే, 30శాతం కూడా కుల గణన జరగలేదు. నాకు పూర్తి సమాచారం ఉంది. కావాలంటే ప్రభుత్వం సమాచారం తెప్పించుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, చాలా ప్రాంతాల్లోకి ఎన్యూమరేటర్స్ వెళ్లలేదు. వెళ్లిన ప్రాంతాల్లో కూడా ఈ ప్రొఫార్మా చూసిన తరువాత మాకు అక్కరలేదు, మేము ఈ వివరాలు ఇవ్వలేమని చెప్పి చెప్పినటువంటి సందర్భాలను తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయింది. కాబట్టి, ఇప్పటికైనా నూటికి 90శాతం ఉన్నటువంటి సమాజాన్ని పరిపాలించినటువంటి పాలకులు ఆ రోజుల్లో నుండి ఈరోజు వరకు ఏమి జరిగిందో సమాజమంతా చూస్తున్నటువంటిది. కాబట్టి, తప్పకుండా ప్రభుత్వం రీసర్వే చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి, తీర్మానం చేసి ఢిల్లీకి పంపించకుండా ఇక్కడ చట్టబద్ధత చేసి, ఏవైతే లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగబోతున్నాయని అనుకుంటున్నారో వాటిలో తప్పకుండా 42శాతం రిజర్వేషన్ కల్పించినాకనే ఎన్నికలు జరపవలసిందిగా కోరుతున్నాను.

కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీనే కాబట్టి, మీరు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాను. అంతేగానీ, కేంద్ర ప్రభుత్వానికి మేము

పంపిస్తాము, రాజకీయ పార్టీల పరంగా 42శాతం మేము ఇస్తాం అంటే అది కుదరదు. చట్ట బద్ధత ఉంటేనే ఖచ్చితంగా మా హక్కులు మాకు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, తప్పకుండా చేయాలని ఈ సందర్భంగా కోరుతూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- ధన్యవాదాలు అధ్యక్షా. చాలా సంవత్సరాల తరువాత ఎన్నికల వాతావరణంలో ఒక వర్గం చాలా సంతోషపడ్డటువంటి సమయం. కామారెడ్డి సభలో బి.సి డిక్లరేషన్ చేసిన తరువాత స్వయానా ఆ దేవుడే భూమి మీదకి దిగి వచ్చాడేమో, అందుకే మాకు 42శాతం అమలు చేయడానికి రేవంత్ రెడ్డి గారి రూపంలో ఆ దేవుడే మాట ఇచ్చాడేమో అని అంతగానం సంతోషపడ్డారు.

కానీ, ఈరోజు ఈ పరిస్థితి చూస్తే మేము ఆరోజు సంతోష పడ్డాము. కానీ, ఈరోజు బాధపడాల్సినటువంటి పరిస్థితి తెస్తున్నారేమోనని అనుమానం కలుగుతా ఉంది. అధ్యక్షా, బి.సి డిక్లరేషన్ గురించి స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రాజకీయ అవకాశం కొరకు ఆ ఒక్క విషయం మీదనే ఎక్కువ చర్చించే ప్రయత్నం చేస్తున్నారు. సరే, ఆ విషయం మీద మాట్లాడాలంటే రెండు నుండి మూడు పేజీలున్నాయి. సంవత్సరానికి ఇరవై వేల కోట్ల రూపాయల నిధుల ఖర్చు కావచ్చు. 14 నెలలు గడచిపోయింది. ఇరవై వేల కోట్లు కాదు కదా, 20 కోట్లు కూడా... మిగతా విషయాలు చెప్పవచ్చు. నేను ఏమంటున్నానంటే, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, రాజకీయ పార్టీలు బీసీలను ఆకర్షించే విధంగా మాట్లాడుతూ వస్తున్నాయి. మేము అనుకున్నాం, చివరికీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనే ఆ రకంగా జరుగుతుందేమో. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మరొక్కసారి.. ఈ తతంగం అంతా చూస్తే, మా మనసులో ఎటువంటి కల్మషం లేదు, మేము ఇవ్వడానికి సిద్ధంగానే ఉన్నాం, కానీ, మీకు తెలుసు కదా సుప్రీంకోర్టు ఏమన్నదో, పార్లమెంట్‌లో చట్టం ఏరకంగా ఉన్నదో. గతంలో తమిళనాడులో గానీ, బీహార్ గానీ, మిగతా కొన్ని రాష్ట్రాలల్లో జరిగినటువంటి సంఘటలన్నీ కూడా మీకు తెలుసే కదా దాని కొరకే మేము ఏరి కోరి ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు పెట్టి మీకు న్యాయం చేసేందుకే కదా మేము ఇంత తపన పడుతున్నామని మాట మాట్లాడి తప్పించుకుంటారేమోననే అనుమానం కలుగుతోంది.

అధ్యక్షా, ప్రభుత్వ వెబ్‌సైట్లే చెబుతున్నాయి. ఇంతకుముందు శ్రీనివాస్ యాదవ్ గారు చెప్పారు. మూడు కోట్ల ముప్పై రెండు లక్షల ఓట్లు. 62,30,504 మంది ఒకటవ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు ఓటు హక్కు లేనటువంటి పిల్లలు. 38.99లక్షలు నెల పిల్లల నుండి మొదలుపెడితే, 5 సంవత్సరాల పిల్లల వరకు ఉన్నారు. వీళ్లంతా కలిసి ఈ తెలంగాణ రాష్ట్రంలో సంఖ్య. అటువంటప్పుడు 4,33,29,722 సంఖ్య వస్తుంది. కానీ, ప్రభుత్వం ఈరోజు ఏమి లెక్కలు చెబుతున్నది అధ్యక్షా? ఇది చెప్పింది ప్రభుత్వ లెక్కనే. ఇంకో లెక్క ఏమి చెబుతున్నారు. మా లెక్కల ప్రకారం లక్ష చిల్లర మంది ఉద్యోగస్తులను నియమించి, ఇన్ని నెలల పాటు కష్టపడి, ఎన్యుమరేటర్లకు తర్ఫీదును ఇచ్చి మేము చేసినటువంటి సర్వే ప్రకారం ఈ రాష్ట్రం 3,34,77,554 అనే సంఖ్య. మరి ఈ 98,52,168 ఎవరు? ఎక్కడికి వెళ్లారు. 4,33,29,722 ఒక అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్నటువంటి లెక్క, దాంట్లో 98,52,168 మందిని తక్కువ చేసి చూపించడం జరిగింది. ఇందులో ఇంకా మాకు అనుమానం వచ్చే విధంగా ఒక కుట్ర జరిగినట్లు అనిపిస్తుంది.

అధ్యక్షా, వెనకబడిన కులాలల్లో కొంత అవేర్‌నెస్ తక్కువగా ఉంటుంది. మేము ఫ్యామిలీ ప్లానింగ్‌కి కొంత తక్కువగానే వెళతాం. మా కుటుంబాల్లో ఇద్దరు, ముగ్గురు, నలుగురు పిల్లలుంటారు. కానీ, మా జనాభా 14 సంవత్సరాల్లో తగ్గిపోయింది. అంటే, 14 సంవత్సరాల నుండి కాపురాలే జరగడం లేదా? ఆ కుటుంబాల్లో పిల్లలే పుట్టడం లేదా? అసలు ఈ సంఖ్యను ఏరకంగా నిర్ణయించారు? నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం మాట ఇచ్చింది. ఏమి తొందర పడవాల్సిన అవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆరు మాసాల తరువాత పెట్టండి, కొంపలు మునిగేది ఏమీ లేదు. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల సమయం లోపల పెట్టకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనో,

మీకు వ్యతిరేకం వస్తుందనో బీసీలకు మాత్రం అన్యాయం చేసేటువంటి ప్రయత్నం చేయకండి.

ఒకపక్క మీ నాయకులు రాహుల్ గాంధీ గారు ఒక ప్రసంగం చేశారు. మీరందరు ఆ ప్రసంగం విని ఉండవచ్చు. ఎంత గొప్పగా మాట్లాడారు అధ్యక్షా. చాలాసంతోషం అనిపించింది నాకు రాహుల్ గాంధీ గారి మాటలు వింటే. ఈ తెలంగాణ రాష్ట్రంలో అమలైపోతుంది అని అనుకున్నాను. రేపే మా శాసనసభ సమావేశం ఉన్నది. వీళ్లు మొత్తం లెక్క అంతా పెట్టి రాహుల్ గాంధీ గారి మాట విని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తారేమో, నా బీసీలంతా కూడా సంతోషపడతారు, మా బీసీలకు ఇన్ని సంవత్సరాలుగా జరిగిన అన్యాయమంతా దూరం అయిపోతుందని నేను చాలా సంతోషపడ్డాను.

కానీ, అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్నది ఏమిటీ? పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ గారు మాట్లాడిన మాటకు, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి తీరుకు ఎక్కడ కూడా పొంతన లేనట్లు అనిపిస్తోంది. మాకు జరుగుతున్నటువంటి అన్యాయం అంతా, ఇంతా కాదు. మేము ఏమి పాపం చేసుకున్నామో? మాకు రాజకీయ పార్టీల దగ్గర టికెట్ల నుండి మా పంచాయతీ ప్రారంభం అవుతుంది. మొదలు ఏమని అంటారంటే, ఈ జనాభాలో సగం శాతం ఉన్నటువంటి మీకు ప్రతి పార్లమెంట్‌లో సగం సీట్లు ఇవ్వాల్సిందే, మీరు గట్టిగా పని చేయండి, మీ వెనక మేమున్నామంటే, మేమున్నామంటారు. ఎట్లయితే ఎన్నికలు సమీపిస్తాయో, అప్పుడు సమావేశాలు అయిన తరువాత అంటారు. లేదు, లేదు సగం కాదు కానీ, పార్లమెంట్‌కు రెండు సీట్లు మాత్రం గ్యారంటీ ఇస్తాం. మీరు మీ, మీ ప్రిపరేషన్‌లో ఉండండని చెబుతారు. చివరికి నామినేషన్లు దగ్గరకు వస్తుంటే, ఇక కాదు, కొద్దిగా అడ్జెస్ట్ అవడం లేదు, ఒత్తిళ్లు ఉన్నాయని 15, 20 సీట్లు ఇస్తారు రాష్ట్రం మొత్తంమీద.

3.20 సా. ఇక దానిలో కూడా ఏమిస్తారు? హైదరాబాదులో ఐదు సీట్లిస్తారు. ఆ హైదరాబాదులో రాహుల్ గాంధీ గారు గానీ... రేవంత్‌రెడ్డిగారు గానీ... ఎవరు నిల్చున్నాగానీ గెలిచేటువంటి పరిస్థితి ఉండదు. అటువంటి సీట్లను మాకప్పగిస్తారు. నేను ఉదాహరణకు చెప్తున్నాను. ఏ పార్టీ గురించీ మాట్లాడడం లేదు. పరిస్థితి ఏమంటే, హైదరాబాదులో మాకు ఐదు సీట్లిస్తారు. కానీ, మా పార్టీ బీసీలకు ఇన్ని సీట్లిచ్చింది అని కోటా చెప్తారు. అధ్యక్షా, ఎక్కడైతే గెలవలేమో అక్కడ మా కోటా నింపడానికి మాత్రం బీసీలకు సీట్లిస్తారు. ఈ రకంగా ఆలోచన ఉంటే, ఈరోజు జనాభాలో దాదాపు 60 శాతమున్నటువంటి బీసీలకు న్యాయమెక్కడ జరుగుతుంది? ఎలా జరుగుతుంది? అని ఒక్కసారి ఆలోచించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, మా బీసీ సహచరమంత్రి ప్రభాకరన్నను చూస్తే, నాకు చాలా సంతోషమనిపిస్తుంది. బాగా గట్టిగా మాట్లాడతాడు. ఏ విషయమైనా కూడా ఘంటాపథంగా చెప్తాడు. పార్లమెంటు సభ్యుడిగా పార్లమెంటులో పోరాటం చేసిండు. ఈ తెలంగాణ రాష్ట్రశాసనసభకు ఎన్నికైన తరువాత, మంత్రి అయిన తరువాత నేను సంతోషపడ్డా. అన్న బీసీ మంత్రైపోయిండు. బాగా సహాయం దొరుకుతది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలందరికీ కూడా మంచి జరిగిపోతది. ఎవరికైనా ఎదిరించగలుగుతాడని నేను సంతోషపడ్డాను. కానీ, ఇయాల పరిస్థితి చూస్తే, అన్న కూడా మెత్తగబడ్డాడని అనిపిస్తోంది అధ్యక్షా. అన్నకు కూడా ఏమయ్యిందో మాకు తెలుస్తలేదు. అన్న కూడా మెత్తగబడ్డాడని అనిపిస్తున్నాడు. మాకు టికెట్లలో అన్యాయం జరుగుతది. ఎమ్మెల్యేలలో అటో ఇటో పోతే, బహుశా..., కాంగ్రెస్ పార్టీలో ఏడుగురో, ఏనిమిది మందో గెలిచున్నారనుకుంటా. మేమేమనుకున్నామంటే, ఏడుగురు గెలిచ్చిను. సగమున్నారు గదా! ఈ పదిహేడిట్లో ఆరేడుగురు ఎట్లనైనా మంత్రులైపోతారనుకుంటే....

శ్రీ పొన్నం ప్రభాకర్:- అన్నా..., బీసీ ముఖ్యమంత్రి బీసీ ముఖ్యమంత్రి అని..., ఆఖరుకి ప్రతిపక్ష నాయకుడిని కూడా చేయలేదు. కాబట్టి, దయచేసి ఆ పదవి తెచ్చుకుంటే మేమందరం కూడా సంతోషపడతాం. మా బీజేపీ అంటారు, మా ప్రధానమంత్రి అంటారు... తెలంగాణ బీజేపీ శాసనసభ ప్రతిపక్షనాయకుడి పదవిని ఒక బలహీనవర్గానికి తెచ్చుకుంటే మేము కూడా హ్యాపీ.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను ప్రభాకరన్నకు ఒక చిన్న విజ్ఞప్తి చేస్తున్నాను. భారతీయ జనతా పార్టీ ఎంత గొప్పగా ఆలోచిస్తుందంటే, ఈ దేశంలో ఏ రాజకీయ పార్టీ అయినా...

(అంతరాయం)

...ఈ దేశంలో ఏ రాజకీయ పార్టీ అయినా మామూలు వ్యక్తులకు ప్రధానమంత్రులుగా గానీ, ముఖ్యమంత్రులుగా అవకాశాలిచ్చిన దాఖలాలు లేవు. ఈరోజు ఛాయ్ అమ్ముకున్నటువంటి ఒక బీసీని ఈ దేశ ప్రధానమంత్రిగా మూడవసారి చేసినటువంటి ఘనత భారతీయ జనతా పార్టీది అధ్యక్షా. అధ్యక్షా, నేనేమంటున్నానంటే, దేశ రాజకీయాల గురించి ఈ అసెంబ్లీలో చర్చ పెట్టేకన్నా...

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- సార్, ఇప్పుడు మా సోదరులు, ప్రభాకర్‌గారు చెప్పినట్లు.... బలహీవర్గానికి సంబంధించినటువంటి నాయకుడు..., మనకు ప్రత్యక్షంగా కనబడుతున్నారు, వారిప్పుడు ప్రసంగం చేస్తున్నారు. వారు ముందు సీట్లోకి వస్తారని మేము ఆశించాం. సరే, అంతకుముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక బలహీనవర్గానికి చెందిన నాయకుడు బండి సంజయ్ గారుండే.

(బీజేపీ సభ్యులచే సభకు స్వల్ప అంతరాయం)

అధ్యక్షా, ఎవరు తీశారు? కాంగ్రెస్ పార్టీ వచ్చి తీసిందా? ఆనాడు బలహీనవర్గాలకు సంబంధించిన బండారు దత్తాత్రేయగారు కేంద్రమంత్రిగా ఉండె. ఈరోజు ఏమయ్యింది? ఈరోజు బలహీనవర్గాలకు సంబంధించి ప్రస్తావన చేస్తున్నటువంటి సందర్భంలో, మా కాంగ్రెస్ పార్టీ..., అన్ని వర్గాలకు న్యాయం చేయాలనే ఒక కాంక్షతో మా నాయకుడు రాహుల్‌గాంధీ గారు ఇచ్చిన ఆలోచనతో ఈరోజు మేము ఒక అడుగు ముందుకేస్తే, దాన్ని ఎట్లా అడ్డుకోవాలనే ప్రయత్నంలో ముందుకుపోకుండా, మంచి సలహాలు, సూచనలిచ్చి...., దాన్ని ఆచరణలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్న మా పొన్నం ప్రభాకర్ గారిని... మరి వారు కూడా బలహీనవర్గాలకు సంబంధించిన నాయకుడే. వారు వేసే అడుగులకే అడ్డం వేస్తామంటే ఎలా అధ్యక్షా? కాబట్టి, దయచేసి మా సోదరులని కోరుతున్నాం, ఆదిలాబాద్‌కు సంబంధించిన శాసనసభ్యుడిని కోరుతున్నాం..., వారు శాసనసభలో చాలా బాగా మాట్లాడతారు. వారు ఇంకా ఎదగాలనే ఆలోచన మేము చేస్తాం. ఒక బలహీనవర్గానికి చెందిన నాయకుడిగా వారు ఇంకా ఎదగాలి. ఇంకా ముందుకు నడవాలి. ఇంకా మంచి ఆలోచన చేయాలి. ఆ ఆలోచన ప్రక్రియ మా అందరికి కూడా చెప్తారని మేము ఆశిస్తున్నాం.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను మొదటిసారిగా ఎన్నికైనటువంటి శాసనసభ్యుడిని. నేనేమైనా తప్పులు మాట్లాడితే, దయచేసి దానిని సవరించండి. మీద్వారా ప్రభుత్వానికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. సరే, ఎన్నికల సమయంలో రాజకీయ ప్రసంగాలు, ఓటర్లను ఆకర్షించడానికి రకరకాల వ్యవహారాలు సహజంగా జరుగుతుంటాయి. కానీ, నేనేమంటున్నానంటే, ప్రజలు మీకు అధికారాన్నిచ్చారు. ఈరోజు అధికారమిచ్చిన తరువాత కూడా మీరు తప్పించుకునే ప్రయత్నం చేస్తే, ప్రజలు మిమ్మల్ని క్షమించరు.

అధ్యక్షా, ఎంత అన్యాయంగా ఉన్నదంటే, 2014 కంటే ముందు మేము అనుకుంటూ ఉండేవాళ్ళం..., ఈ సమైక్యాంధ్రప్రదేశ్‌లో మా బీసీలకు అన్యాయం జరుగుతున్నది, మన రాష్ట్రం మనకొస్తే అన్ని రకాలుగా మనకు న్యాయం జరుగుతుందని మేము బాగా ఆశపడ్డాము. ఆశపడడమే కాదు. తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి, పోరాటం చేశారు బీసీ బిడ్డలు. ఇది నేనేదో మాటవరుసకు చెప్తున్నది కాదు. ఆత్మహత్యలు చేసుకున్నది బీసీ బిడ్డలు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేసింది బీసీ బిడ్డలు. ఉద్యోగాలను పణంగా పెట్టింది బీసీ బిడ్డలు. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 2014లో ఇక అనుకున్నాం, మా దశ తిరిగింది, మాకు అంతా కూడా బాగా జరుగుతుందని అనుకున్నాం.

కానీ, అధ్యక్షా, మిత్రులు... వాళ్ళైనా, వీళ్ళైనా....మా పట్ల, మేమేమి పాపం చేసినామో ఏమో? 2014లో ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎం.బి.సి., మోస్ట్ బ్యాక్వార్డ్ క్లాస్... అనే ఒక కార్పొరేషన్ ఏర్పాటయ్యింది. మా సోదరులు కూడా అనుకున్నదేమంటే, బీసీలలో మేము వెనకబడి ఉన్నాం

కాబట్టి, మన తెలంగాణ మనకు వచ్చింది, ఎం.బి.సి. అనే ఒక కార్పొరేషన్ ఏర్పాటయ్యింది, దానికి మూడేళ్ళపాటు సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయల చొప్పున మూడు వేల కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో కేటాయింపులు చూసినప్పుడల్లా సంతోషపడుతుంటిమి, పటాకాలు కొడుతుంటిమి. సంవత్సరం తరువాత రూపాయి ఖర్చు కాకపోతుండె. మూడు సంవత్సరాలు మూడువేల కోట్ల రూపాయలు కేటాయించారు గానీ, ఖర్చు చేసింది ఎంత? 15 కోట్ల రూపాయలు మాత్రమే. కేటాయింపులేమో 3 వేల కోట్లు, కానీ ఖర్చెంత? 15 కోట్లు. ఏ రకంగా అభివృద్ధి చెందుతామధ్యక్షా మేము? మేము ఏ రకంగా అభివృద్ధి చెందుతాం?

మళ్ళీ ఎన్నికలొస్తే, మళ్ళీ మమ్మల్ని మోసం చేసుడు. మళ్ళీ బీసీలను పిలుచుడు. మీరు జిల్లాలకొచ్చి ఏమంటున్నారు? మీరు హైదరాబాదుకు రావాలె, మీరు హైదరాబాదుకు వస్తే, మీ కులసంఘాలకు బిల్డింగులిస్తాం, మీ భవిష్యత్తు బాగుంటుంది, మీ పిల్లలు హైదరాబాద్ చూడరా? ఎప్పటిదాకా ఇలా జిల్లాలలో ఉంటారని మీరంటే..., మేమంతా ఉరికురికి ఈ హైదరాబాద్‌కు వచ్చినం. హైదరాబాద్ వచ్చినంక, మీది ఏ కులసంఘం అనడిగి, ఇదిగో మీ కులసంఘానికి ఐదెకరాలు, మీదే సంఘం?... ఇదిగో మీకు మూడెకరాలు, ఇదిగో మీకు నాలుగెకరాలు... అని ఇస్తుంటే, ఇక మేము చాలా సంతోషపడ్డాం. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోనే మా కులసంఘాలకు భవనాల్లేవు, హైదరాబాద్‌లో మా కులసంఘాలకు భవనాలిచ్చారు, ఇగ అయిపోయింది, మా బతుకులన్నీ బాగైపోయాయని, మేము జిల్లాలకు పోయాం, మా నాయకులంతా కూడా ప్రచారం చేశారు.

అధ్యక్షా, మాకిచ్చేటివి ఏడిస్తారో తెలుసా అధ్యక్షా? హైదరాబాదుకు 60 కిలోమీటర్ల దూరంలో, 70 కిలోమీటర్ల దూరంలో. కానీ, మిగతా వాళ్ళకు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రులైనటువంటి వాళ్ళకు, ఈ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించినోళ్ళకు, భారతదేశ రాజకీయాలని ప్రభావితం చేసేటోళ్ళకు... అటువంటి వాళ్ళకు హైదరాబాదులో బంజారాహిల్స్‌కు దగ్గరలో ఇస్తారధ్యక్షా. ఇది వివక్ష కాదా అధ్యక్షా! ఆ పార్టీ అయినా, ఈ పార్టీ అయినా.... బీసీల గురించి ఏమాలోచిస్తున్నారధ్యక్షా? మరి ఎన్నో సంవత్సరాలుగా ఈ రకమైనటువంటి పరిస్థితులే ఉంటే, కేవలం ఎన్నికల సమయంలోనే మాట్లాడతాం, మిగతా సమయంలో ఈ రకమైనటువంటి దారులను వెతుక్కుంటామంటే, మేము ఏ రోజు బాగుపడాలి అధ్యక్షా?

ఈరోజు బీసీల పరిస్థితి... అధ్యక్షా, నా నాయీబ్రాహ్మణ సోదరులు బార్బర్ షాపు పెట్టుకుంటానంటే, బ్యాంకులు లోన్లియ్యవు. నా రజక సోదరులు లాండ్రీ దుకాణం పెట్టుకుంటానంటే బ్యాంకులు లోన్లియ్యవధ్యక్షా. కానీ, హబీబ్ మెన్షన్ హౌసో లేదా మిగతా ఇంగ్లీష్ పేర్లు పెట్టుకుని డ్రైక్లీనింగ్ షాప్ అంటే, దానికి లోన్లిస్తారు. నేనేమంటున్నానంటే, ఒక పక్క కులవృత్తులను ఆదుకునే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయి, మేము మీకు అండగా ఉంటాం, మీరు అధైర్యపడవద్దు, మీ కులవృత్తులని ఆదుకునే బాధ్యత మాది అని గత ప్రభుత్వం మాట్లాడింది, ఈ ప్రభుత్వం కూడా మాట్లాడుతున్నది. మేము ఏమనుకుంటామంటే అధ్యక్షా, మేమంతా, మా బీసీ కుల సోదరులంతా కూడా కులవృత్తుల మీద ఆధారపడినటువంటి వాళ్ళే. అసలైతే కుట్ర దాంట్లోనే దాగుంది అధ్యక్షా. ఎప్పుడైతే కులవృత్తులను ఆదుకుంటామని గొప్పగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారో, దాంట్లోనే అసలు కుట్ర ఉన్నది.

వందల సంవత్సరాల నుండి మేము కులవృత్తుల మీద ఆధారపడుతున్నాం. ఇంకా ఏదైనా ప్రభుత్వం ఐదు వేలో, పదివేలో సహాయం చేస్తుందనంటే, అదే గొప్పదని మేమనుకుంటున్నాం. అధ్యక్షా, మేము కులవృత్తుల మీద ఆధారడ్డాం కాబట్టే, ఆ కులవృత్తుల మీద మేము ఉన్నాం కాబట్టే, ఈ ప్రభుత్వాలిచ్చేటువంటి ఏదో అరకొర సహాయం మీద మేము దృష్టి పెట్టాం కాబట్టే, ఇంకా మేము ఎదగడం లేదు. అధ్యక్షా, ఎంత గొప్పగా చెప్పారు? బీసీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు కారా అధ్యక్షా? ఎందుకివ్వరధ్యక్షా? మరి, ఈ 42, 46, 50 శాతం వాటా అనంటారు. నేను ఈరోజున్నటువంటి ప్రభుత్వాన్ని కాదు, గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాన్నే కాదు...., ప్రభుత్వాలు ఏవైనా సరే, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వమున్నది, రేపు ఇంకొక పార్టీ ప్రభుత్వం వస్తుంది.

3.30 సా. ప్రభుత్వాలు ఏమైనా సరే ఈ శాసన సభలో మాట్లాడిన ప్రతి మాటకు విలువ ఉండాలి. ఈ శాసన సభలో చేసినటువంటి ప్రతి తీర్మానానికి ఒక విలువుండాలి. కానీ, ప్రభుత్వాలు ఏం ఆలోచిస్తున్నాయి? తీర్మానం చేసి, మేము చేతులు దులుపుకుంటామనే పరిస్థితికి ఈ ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయి. కానీ, ఇది ఎలా సాధ్యమవుతుంది? ఎవరు మమ్మల్ని కాపాడాలి?

(బెల్)

ఇక్కడున్నటువంటి ఈ ప్రభుత్వమే కదా? ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సింది మీరే కదా? ఇంకొక పక్క.. నేనీ మాట అంటే అక్బరుద్దీన్‌గారు ఎక్కడ లేస్తారోనని భయపడుతున్నాను.

I request Sri Akbaruddin Owaisi to listen to me as to what I am saying. This *panchayat* has been applied. We are already distressed.

ముందేమన్నారు? బీసీలు మీరు గాబరా పడకండి, ముస్లింలకు ఇస్తున్నటువంటి రిజర్వేషన్లు కేవలం అవి గిద్దె కొరకే, మీ రాజకీయాలలోకి వారేమీ రారు. మీ దరిదాపులలో ఏమీ ఉండరు, మిమ్మల్ని ముట్టరు, పట్టరు, మీరెందుకు పరేషాన్ అవుతున్నారంటే, మేము కూడా అలాగే ఉంటుందేమో అనుకున్నాం. కానీ, ఇచ్చిన తరువాత ఏమైంది అధ్యక్షా? హైదరాబాదులో బీసీ రిజర్వేషన్లలో ఉన్నటువంటి కార్పొరేటర్లు ఎవరెంత ఉన్నారో మీకు తెలుసు. మున్సిపాలిటీలలో కౌన్సిలర్లు ఎవరెంతున్నారో మీకు తెలుసు. రిజర్వేషన్లు బీసీలకు, కూర్చునేదేమో వేరేవారు కుర్చీలో కూర్చుంటున్నారు. ఇదెట్లా అధ్యక్షా? అసలు గొప్ప పదం తీసుకొచ్చారు ఈ ప్రభుత్వం. నాకిది అర్థం కాలేదు, ఈ బీసీ కులాలనేది, ఇందులలోనే కులాలు. కొత్తగా పదం తీసుకువచ్చారు. ఇది నేనెక్కడా చూడలేదు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు. ఇదెక్కడి పదం? అసలిది రాజ్యాంగం ఒప్పుకుంటుందా? ఇటువంటి పదాలు వాడి, ఈ రిపోర్టు మీరు బయటపెట్టి రేపు బీసీలకు ఎలా న్యాయం చేస్తారు? హిందూ బీసీలు, ముస్లిం బీసీలు, అసలు ఈ రకంగా బీసీలుంటారా? బీసీలలో మీరు ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి ఈ పదాల్ని మీరెక్కడైతే జోడించారో, ఇదొక్కటి చాలు కోర్టులు పట్టేటందుకు. ఇక రిజర్వేషన్లు రావు అధ్యక్షా. హైకోర్టైనా, సుప్రీం కోర్టైనా హిందూ బీసీ, ముస్లిం బీసీ అనే పదం వాడారని ఒకసారి మామూలు వ్యక్తి ఒక పిటిషన్ వేస్తే చాలు, వారం రోజులు ఇది బుట్టలోకి పోతుంది. మరి తెలిసి చేస్తున్నారా? లేదా అధికార్ల తప్పిదమా? సరే ఇది ఎట్లైనా కొట్టేసేదే కదా, ఇది ఒకరోజు అసెంబ్లీకే కదా, ఏదో నాలుగు కాగితాలు పెట్టేయండి కిరికిరి పోతది, రేపో, మాపో ఎలక్షన్లు చేయాలని చెబుతున్నారా? మాకు అర్థం అవడం లేదు.

అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మొదలు ఒక మాట చెప్పాను. మీరు కామారెడ్డిలో చేసినటువంటి డిక్లరేషన్ వల్ల మేము చాలా సంతోషపడ్డాం. మా ద్వారా మీకు ఏమి విజ్ఞప్తి చేస్తున్నామంటే, మీరు రాజకీయంగా తప్పించుకునే ప్రయత్నం చేయకండి. ఇది మా పరిధి కాదు, కేంద్ర ప్రభుత్వానిది అని చెప్పి రాజకీయంగా దీనిలోకెల్లి ఎస్కేప్ అయ్యే ప్రయత్నం చేయకండి. ఈరోజు కేంద్ర ప్రభుత్వమైనా...అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇంకొక విషయం చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారికి ఎంత అపారమైన అనుభవం అంటే, ఈ భారత దేశంలో ఉన్నటువంటి ఏయే కోర్టులు, ఏయే కేసులు కొట్టివేశారో, లేదా ఉన్నటువంటి లొసుగుల మీద మీకు పూర్తి అవగాహన ఉన్నది. 42 శాతం స్థానికసంస్థల్లో ఇస్తామన్నప్పుడు ఈ ఉన్న ఇబ్బందులన్నీ కూడా మీకు తెలుసు. ఈ ఇబ్బందులున్నాయని తెలిసిన తరువాత ఈ 14 నెలల్లో మీరు చేయాల్సిన కార్యక్రమాలు చేయలేదు. మీరు చేయాల్సిన కార్యక్రమాలు చేయని కారణంగా స్థానిక సంస్థల పీరియడ్ అయిపోయింది. రేపో మాపో ఎన్నికలు. మీరు హడావిడి పడి ఈ రకమైనటువంటి తప్పులు తడకలతోని నివేదిక తయారు చేస్తే, దీన్ని కోర్టులు కొట్టేస్తాయి అధ్యక్షా.

ఇంకొకటి అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. ఇంటింటికి స్టిక్కర్ అంటించడం జరిగిందన్నారు, మా ఇంటికి రెండు అంటించారు. నా ఇల్లు ఒక్కటే కదా, రెండు స్టిక్కర్లు ఎందుకున్నాయని అడిగితే, ఏమో సార్ అని అన్నారు. నా ఇంటికే రెండు స్టిక్కర్లు అంటించారంటే, నేను

అనుకున్నా బీసీ జనాభాని ఎక్కువగా చూపుతారేమో, సంఖ్య ఏమైనా పెరుగుతుందేమో అనుకున్నాను. కానీ, ప్రభుత్వం పెట్టిన నివేదిక చూస్తే ఏమైంది, మా సంఖ్య అంతా తగ్గిపోయింది. నాకొకటి అర్థం అవడం లేదు, అగ్రవర్ణాలలో చాలా మంది పేదలున్నారు, వారిని కూడా ఆదుకోవాలి. చాలా మంది పేదలున్నారు, వారిని ఆదుకోవాలి.

శ్రీ పొన్నం ప్రభాకర్:- సభ్యులను నేను ఏమి కోరుతున్నానంటే, 1931లో ఒకసారి కులంకు సంబంధించి స్వతంత్రం రాకముందు సమాచార సేకరణ జరిగింది. దేశంలో మొట్టమొదటి రాష్ట్రం ఇవాళ ఒక కులానికి సంబంధించి ఈ రాష్ట్రంలో ఎవరెంత ఉన్నారనే సమాచారం సేకరించినాం. దీనికి సంబంధించి నేను ముందు నుంచి కూడా సభను కోరుతున్నాను, ఒక రోడ్ మ్యాప్ ఇవ్వడానికి మీరేమి సలహా ఇస్తారో, మీ పార్టీ తరఫున ఇవ్వండి. మొత్తం ప్రాసెస్‌నే క్రిటిసైజ్ చేసే విధంగా, ఇంటికి రెండు స్టిక్కర్లు వేసి ఉంటే, అటువంటిది నిజమైతే ఖచ్చితంగా ఆ ఆఫీసర్ మీద యాక్షన్ తీసుకుంటాం. కానీ, ఎక్కడ కూడా అటువంటిది జరిగిందనే ప్రశ్నే లేదు. పెద్దలు శ్రీనివాస్‌గారు చెప్పినట్లుగా.. మా ముఖ్యమంత్రిగారు ప్రకటనలో కూడా చెప్పారు GHMCకి సంబంధించి.... ఏం చెప్తాం అధ్యక్ష, కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు పోతే, కుక్కలను వదిలిపెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. రకరకాల వ్యక్తులు రకరకాలు... స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చిన వారివి సేకరించినాం. చాలా మంది ప్రముఖులు రాష్ట్రంలో ఆదర్శవంతులు అనుకునేవారు సమాచారం ఇవ్వలేదు. కాబట్టి ఆ విషయాల దగ్గరకు పోకుండా, గౌరవ సభ్యున్ని నేనేమి కోరుతున్నానంటే, ఇది రేపు, రాజకీయంగా, విద్యా పరంగా, ఉపాధి పరంగా, సమాజంలో గౌరవంగా తలెత్తుకుని తిరగడానికి సంబంధించిన ఒక డేటాను క్షేత్ర స్థాయిలో, శాస్త్రీయ పద్ధతిలో, చదువుకున్నటువంటి ఐ.ఏ.ఎస్. అధికార్ల పర్యవేక్షణకు సంబంధించి బీహార్ వేరే రాష్ట్రంలో జరిగిన దానికంటే ఎక్కువ మార్పు చేసి, నేను కూడా ప్రత్యక్ష సాక్షిని, భాగస్వామిని.. నేను నా వర్గానికి అన్యాయం చేస్తే.. నేను మెత్తబడలేదు అన్న. మేము తప్పకుండా గట్టిగా మాట్లాడుతాం. జరిగినప్పుడు కూడా మాట్లాడితే అది అవివేకంగా మారుతుంది. నేను కూడా ఇప్పుడేమంటున్నాను, గౌరవ బలహీన వర్గాల శాసన సభ్యునిగా, మీరు ముందు సీటులో రావాలని కోరుకుంటూనే, మీ పార్టీకి సంబంధించిన ఐడియాలజీని మీరు చెప్పండి. భవిష్యత్తులో న్యాయం జరగడానికి ఒక రోడ్ మ్యాప్ ఇవ్వండి. ఇప్పుడున్న దానిలో పొరపాటేమైనా జరిగితే సరి చేయడానికి పెద్దలు గౌరవనీయులు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు అనుభవ పూర్వకంగా, ఇది ఇట్లా చేస్తే బాగుంటుందని ఒక సలహా ఇచ్చారు. దాని మీద ఏం చర్చ చేస్తుందో చేస్తుంది. కాబట్టి, దయచేసి మీరు మన ఎలక్షన్ కమిషన్ ఏం చెప్పింది, వచ్చిన సమాచారానికి సంబంధించి... మీరు ఎప్పుడు, ఎక్కడ చర్చ చేద్దామన్నా చేద్దాం కానీ, దయచేసి దీనికి సంబంధించిన ఈ సమాచార సేకరణను ప్రశంసిస్తూ, ప్రశంసించకపోతే కనీసం సలహా, సూచన చెబుతూ భవిష్యత్తు రోడ్ మ్యాప్‌కు కొంత బలహీన వర్గాల గౌరవం పెరగడానికి మంచి మార్గం అన్వేషణ చేయాలని చెప్పి కోరుతున్నాను. ఇది అందరి, విద్యా, ఉపాధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక అనేక రకాల మార్పుకు ఒక తొలి మెట్టు. ఇవాల నుంచే ప్రారంభమయ్యే ఈ మజిలి, ఈ యొక్క యాత్ర భవిషత్తులో చివరి బీసీ దాక చేరడానికి మనమందరం ప్రజాప్రతినిధులుగా కార్యాచరణ తీసుకొని, ఏ పార్టీలో ఉన్నా, వారికి ఉపయోగపడే విధంగా వారి యొక్క సలహా, సూచనలుండాలని ఆకాంక్షిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ పాయల్ శంకర్:- నేను ముందే అన్నాను అధ్యక్షా. మా ప్రభాకర్ అన్న బాగా గట్టిగా మద్దతిస్తాడు నాకని అంటే, ఈ ప్రభాకర్ అన్న మాట్లాడే మాటలేమనిపిస్తున్నాయంటే, రెండు స్టిక్కర్లు అంటించిన అధికార్ల మీద చర్యలు తీసుకుంటామన్నారు, చాలా సీరియస్ ఇది. రెండు స్టిక్కర్లు అంటిస్తే, ఆ రెండు స్టిక్కర్లు అంటించిన అధికార్లపై చర్యలు తీసుకుంటాం, వాళ్ళ పేర్లు కూడా చెబితే మంచిదని చెప్పారు. కానీ, 98 లక్షల జనాభా తగ్గించిన దాని గురించి చెబుతలేరు. రెండు స్టిక్కర్లు వేస్తే మాత్రం వాళ్ళ మీద చర్యలంటున్నారు, 98 లక్షల జనాభా తగ్గించారు,

(బెల్)

98 లక్షల జనాభా తగ్గించారు..నేనేమంటానంటే అధ్యక్ష..

(స్వల్ప అంతరాయం)

అన్నా, అన్నా నేను మీ ప్రభుత్వాన్ని ఒక మాట అంటలేను. అన్నా, అన్నా...

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- స్పీకర్ సార్, ప్రతిపక్ష సభ్యులు ఎటువంటి సూచనలిచ్చినా, ఏ విమర్శలు చేసినా, సద్విమర్శలు కూడా మేము accept చేస్తాం. కానీ, శాసన సభలో జరిగే ఇంత sacred debate ద్వారా, మీరు ప్రజల్లో అనుమానాలు, అపోహలు spread చేసే విధంగా ఉంటే మాత్రం, అది తీవ్రంగా ఖండిస్తాం.

ఒకటి, మీ ద్వారా ఈ సభ సభ్యులందరికీ, ఈ రాష్ట్ర ప్రజలందరికీకూడా చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాం. పదేండ్ల పాటు వాళ్ళున్నారు, ఢిల్లీలో మీరు పదేండ్ల పాటు ఉన్నారు. మీరు ఎక్కడన్నా బీసీ కులగణన మొదలు పెట్టారా? ఏ బీజేపీ రాష్ట్రంలోనైనా మొదలు పెట్టారా మీరు? నరేంద్ర మోదీగారు మొదలు పెట్టినారా? మొదలు పెట్టలేదు.

(అంతరాయం)

మొదలు పెట్టలేదు. స్పీకర్ సార్, ఇదొక చారిత్రాత్మక మార్పు. భారత దేశం యొక్క చరిత్రలో సామాజిక న్యాయం కోసం ఇది కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీగారి initiativeతో మొదలు పెట్టిన విషయం అనేది దయచేసి మీరు గుర్తుపెట్టుకోవాలి.

(హర్షధ్వానాలు)

3.40 సా. మొత్తం ఎక్సర్‌సైజ్ గురించి ముఖ్యమంత్రిగారు వివరంగా చెప్పారు. నేను నా సుదీర్ఘ కాలంలో శాసన సభలో, పార్లమెంటులో ఉన్న అనుభవంతో ఇంత భారీ స్థాయి ఎక్సర్‌సైజ్ ఇంత మెటిక్యులస్‌గా, ఇంత సిస్టమాటిక్‌గా ఎక్కడా జరగదని నేను మీకు మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో ప్రతీ 150 ఇండ్లు మార్క్‌వుట్ చేసి ఇక టీచర్‌నో, ఒక అంగన్‌వాడీ కేంద్రం ఎంప్లాయ్‌నో, ఒక అగ్రికల్చర్ ఆఫీసరునో కేవలం 150 ఇళ్ళ వరకే ఎన్యూమరేటర్‌గా పెట్టి, ప్రతి పదిమంది ఎన్యుమరేటర్లకి ఒక సూపర్‌వైజర్‌ని పెట్టి రాష్ట్రంలో లక్షా మూడువేల మంది గవర్నమెంటు ఎంప్లాయర్స్‌ని మూడు నెలల పాటూ ట్రెయినింగ్ తరువాత ఈ కార్యక్రమంలో పెట్టాము. మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మీరు శంకిచొద్దు. మేము బిసిల విషయంలో, ఎస్.సి., ఎస్.టిల విషయంలో.. దయచేసి మీరు గమనించాలి. కాంగ్రెస్ పార్టీ stands for social justice. రాహుల్‌గాంధీ గారు పార్లమెంటులో, బయట మాట్లాడినట్లుగా మేము సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

స్పీకర్‌సార్, ఒకటి ఆ ప్రక్రియ. ఆ ప్రక్రియ విషయంలో ప్రతిపక్ష సభ్యులందరికీ కావాలంటే మరొక్క సారి what is the exercise, which went to this whole exercise and this whole effort మేము సపరేట్‌గా కూడా ప్రజెంటేషన్ ఇస్తాము. మేము చేసిన ప్రక్రియలో ఏమైనా పొరపాట్లు చేస్తే we are willing to correct ourselves.

స్పీకర్ సార్ సభ్యులందరికీ, ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఒక్క సంవత్సరంలో జరిగిన ఎక్సర్‌సైజ్ బహుశా భారతదేశంలో.. బహుశా కాదు, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. ఇంత మెటిక్యులస్‌గా, ఇంత సిస్టమాటిక్‌గా, ఇంత ఇంక్లూజివ్‌గా ఎప్పుడూ, ఎక్కడా జరగలేదు అని నేను మనవిచేస్తున్నాను.

అదేవిధంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు, శంకర్ గారు, మీరు చేసినటువంటి సూచనలు గానీ, సద్విమర్శలు కానీ we accept. కానీ ప్రజలలో అపోహలకు, అనుమానాలకు తావునీయొద్దు. మీరు ఏదో, ఏదో అంకెలు కలిపి తగ్గిపోయారు, తగ్గిపోయారు అంటున్నారు. ఎవరూ తగ్గలేదు. దేనికి తగ్గారు? ఏ ఫిగర్లకు పోల్చుతున్నారు మీరు? ఇదంతా చాలా సైంటిఫిక్‌గా, సిస్టమాటిక్‌గా, లాజికల్‌గా చేసిన ఎక్సర్‌సైజ్. నేను మరొకసారి మీకు మనవిచేస్తున్నాను. ఎవరిదో పర్సంటేజ్ తగ్గిందని మీరు రకరకాలుగా మనవి చేస్తున్నారు. రాష్ట్రంలో ఎస్.సి పాపులేషన్‌కి ఈ సోషియో ఎకనామిక్ సర్వేలో వచ్చిన రిజల్టు 17.43 శాతం. ఎస్.టి పాపులేషన్ 10.45 శాతం, బి.సి పాపులేషన్ 56.33 శాతం, ఓ.సిలు 15.79 శాతం, మరి అదేవిధంగా మేము చేసిన ఈ సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం మైనారిటీ పాపులేషన్ సుమారు 13శాతం. స్పీకర్ సార్, ఈ ఎక్సర్‌సైజ్‌ని అధికారులు చాలా సిస్టమాటిక్‌గా ప్లానింగ్

డిపార్టుమెంటు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చేయడం జరిగిందో .. ఎస్.. మా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా మూడు కోట్ల డెబ్బై లక్షలు. మూడు కోట్ల డెబ్బై లక్షలల్లో మూడు కోట్ల ఏభైనాలుగు లక్షల మందికి ఇండివిడ్యువల్ సర్వే జరుగుతుంది. ఫిజికల్‌గా లెక్క ఎంతవచ్చింది అంటే .. నాలుగుకోట్ల ఇరవై లక్షలు ఉండాలి, ఐదు కోట్లు ఉండాలి అంటే దానికి ఎవరు ఏమి చేయాలి? ఇది సిస్టమాటిక్‌గా మొత్తం రాష్ట్రంలో ప్రతి ఇంటికీ .. ప్రతి ఇంటికీ మార్కింగ్ జరిగి, లిస్టింగ్ జరిగి, ఎన్యూమరేటర్స్ మార్క్ అయి, ట్రైయినింగ్ అయి ఇంటింటికీ పోయి చేసిన సర్వే. సెన్సెస్‌లో కూడా బహుశా ఇంత సిస్టమాటిక్‌గా జరగకపోయి ఉండొచ్చని నేను ప్రతిపక్ష సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈ ఫిగర్స్‌లో దయచేసి మీరు అనుమానాలు, అపోహలు కలిగించొద్దు. మా ప్రభుత్వం సోషల్ జస్టిస్ పక్షాన ప్రత్యేకంగా బి.సిలకు సోషల్ జస్టిస్ చేయడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాము. రిజర్వేషన్లు ఎంత పర్సెంటేజ్ చేయాలి.. తప్పనిసరిగా ఈ శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకి పంపిద్దాము, మీరు షెడ్యూల్‌ను లైన్లో పెడతాము అంటే పెట్టండి. దయచేసి మా ప్రభుత్వం తరఫున, కాంగ్రెసు పార్టీ పక్షాన మేము సిన్సియర్‌గా ఉన్నాము, కమిటెడ్‌గా ఉన్నాము. దయచేసి మీరు మా సిన్సియారిటీ, మా కమిట్మెంటుని డౌట్ పడకండి, ప్రజలల్లో అనుమానాలు తీసుకురావద్దని నేను మనవి చేస్తున్నాను.

స్పీకర్ సార్, నేను అవసరం అయితే మళ్ళీ మాట్లాడతాను కానీ, this is a massive, meticulous, systematic exercise. స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో, బి.జె.పి పాలించిన ఏ రాష్ట్రంలో చేయలేదు. శంకర్ గారూ మీరు నరేంద్ర మోదీగారికి సలహా ఇవ్వొచ్చు కదా మొత్తం భారతదేశంలో చెయ్యొచ్చని. మరి వాళ్ళెందుకో చేయడం లేదు? మరి పదేళ్లపాటూ వాళ్ళు పరిపాలించారు (బీ.ఆర్.ఎస్ సభ్యులను ఉద్దేశించి).. వాళ్లు చేశారా? వాళ్ళూ చేయలేదు. స్పీకర్ సార్, మా ప్రియతమ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీగారి ఇన్స్పిరేషన్‌తో సోషల్ జస్టిస్‌యే ధ్యేయం అని ముందుకు పోతున్నాము. చాలా మెటిక్యులస్‌గా ఈ మొత్తం ఎక్సర్‌సైజ్ చేయడం జరుగుతుంది. అంకెలపై అనుమానం వస్తే.. అసలు ఎక్సర్‌సైజే.. దాన్ని డిఫర్ చేయాలి, పోస్టుపోన్ చేయాలి అంటారు. ఇది చాలా సిస్టమాటిక్‌గా, సీరియస్‌గా జరిగిన ఎక్సర్‌సైజ్. ఈ అంకెలు చాలా జన్యూన్‌గా ఉన్నాయి. తగ్గింది, తగ్గింది అంటున్నారు. దేనితో పోల్చి మీరు తగ్గింది అంటున్నారు? What are you comparing with? ఇవి జన్యూన్ ఫిగర్లు. అద్భుతంగా వచ్చిన ఈ సోషియో ఎకనామిక్ సర్వేకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి, ప్లానింగ్ డిపార్టుమెంటుకి మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- శంకర్ గారూ, త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా గౌరవ మంత్రివర్యులకు.. నేనేమీ తప్పుడు లెక్కలు చెప్పలేదు అధ్యక్షా. నేను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నుంచి మాత్రమే ఈ లెక్కలు తీసుకున్నాను. ఇంకొకటేమో ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు తీసుకున్నాను. రెండింటిని కంపేర్ చేసి చెపుతున్నాను. మంత్రిగారు ఒక మాట ఏమంటున్నారు, లేదు లేదు మేము ఎక్కడా తగ్గించలేదు అనే మాట మాట్లాడుతున్నారు. అధ్యక్షా, నాకొకటి తెలవక అడుగుతున్నాను. 2014వ సంవత్సరంలో ఉన్నటువంటి సంఖ్య 2024 వ సంవత్సరానికి వచ్చేవరకు అంటే 21 లక్ష తగ్గింది., ఇది తప్పు కాదా?

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా ఒకటే నిమిషం. ఐ యామ్ సారీ, ఐ యామ్ సారీ నేను మిమ్మల్ని ఇంటరప్ట్ చేస్తున్నాను. నేను ఒకటే మాట. 2014వ సంవత్సరంలో నేను ఏ సంఖ్య అన్నాను? 2014వ సంవత్సరంలో జాతీయ స్థాయిలో సెన్సెస్ జరిగిందా? 2014వ సంవత్సరంలో ఏ ఫిగర్స్ కోట్ చేస్తున్నానో చెప్పాలి? దానికి ఏ అథారిటీ ఉంది, ఏ డాక్యుమెంట్ ఉంది, దయచేసి చెప్పాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- చెప్తా, అది కూడా చెప్తాను. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నది అనే విషయాన్ని ప్రక్కకు పెడదాము.

ఆరోజు ప్రభుత్వం చేసినటువంటి డాక్యుమెంట్ ఇది, దాని గురించి మాట్లాడాను. వెబ్‌సైట్‌లో ఉన్నది. ఇది నాకు వ్యక్తిగతంగా ఇవ్వలేదు. వెబ్‌సైట్‌లో ఉన్నది. ఇది ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్నది. ఆరోజు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నది అనేది కాదు. ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వమే కదా చెప్పింది. ఈరోజూ ప్రభుత్వమే.. ఆరోజూ ప్రభుత్వమే..

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- సార్, దయచేసి ఆయన దగ్గర ఉన్న రికార్డు ఏ ఆధారంతో చెపుతున్నారు, ఎక్కడ నుంచి వచ్చింది ఆ రికార్డు? గత ప్రభుత్వం ఆరోజు whether they have made a public document? పబ్లిక్‌డాక్యుమెంటు చేశారా అధ్యక్షా? శాసన సభలో పెట్టారా అధ్యక్షా? ఈరోజు శాసనసభలో పెట్టారా? దానిపైన చర్చ చేశారా? దానికి లీగాలిటీ ఏంటి? దాని శాంక్టిటీ ఏంటి? దానికి లీగాలిటీ లేదు, శాంక్టిటీ లేదు. ఆ డాక్యుమెంటుని పట్టుకుని ప్రజలను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేయకండి. బయట మీరు రెండు పక్షాలు ఒకటి కావచ్చు, లోపల కూడా అదే విధంగా ప్రస్తావన చేస్తే ఎట్లా అధ్యక్షా?

శ్రీ పాయల్ శంకర్:- సార్, ఎల్.ఏ మంత్రిగారికి చెప్పేంత గొప్పవాడిని నేను కాను. కానీ ఇది గవర్నమెంటు వెబ్‌సైట్. ఇది నాది కాదు గవర్నమెంటు వెబ్‌సైట్. గవర్నమెంటు వెబ్‌సైట్‌నుంచి తీసుకున్న లెక్కనే ఇది. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ ఏమన్నారంటే, అనవసరమైన అనుమానాలు ప్రజలలో తావెత్తే విధంగా మీరు మాట్లాడుతున్నారు అని అంటే బాధ అనిపించి చెపుతున్నా అధ్యక్షా.

3.50 సా. అధ్యక్షా, బీసీలు 2014లో ఒక లెక్క ఉంటే, 2024లో...

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- అధ్యక్షా, 2014వి ఏమి అంకెలు ఇవి, మేము ఎన్నడూ చూడలేదు. మీరు ఎక్కడినుంచో తెచ్చిన ఫిగర్స్ చెబితే ఎలా? 2014లో no figures. 2011 లో జాతీయ సెన్సెస్ కోట్ చెయ్యండి. 2015 కోట్ చెయ్యండి. 2014 లో ఏ ఫిగర్ గురించి మీరు మాట్లాడుతున్నారు? లేని ఫిగర్స్ చూపెట్టి, ప్రజల్లో అనుమానాలు సృష్టించొద్దని చెప్పి, విజ్ఞప్తి చేస్తున్నా.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, దయచేసి పదేపదే ఇంటర్‌వీన్ కాకండి. మీరు మొదటనే చెప్పారు, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి మీ సూచనలు, సజెషన్స్ ఇవ్వండని చెప్పారు. ఏదన్నా ఉంటే మీరు చివరన మాట్లాడండి. ఇప్పుడు మీరు ఈ విధంగా నలుగురైదుగురు మాట్లాడితే ఎలా? ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఏం చెప్పారు, మీరు పది సంవత్సరాలు పరిపాలన చేశారు, మేము పది సంవత్సరాలు పరిపాలన చేశామని. మరి 55 సంవత్సరాల పరిపాలన ఈ దేశంలో ఎవరు చేశారు? అనుకుంటూ పోతే బయట సమాజమంతా ఇబ్బంది పడుతుంది. ఏం జరుగుతుందనేది వారికి అర్థం కావడంలేదు. దయచేసి మేము చెప్పేదివినండి, సజెషన్స్. విన్న తరువాత మీరు ఏం చెప్పదలచుకున్నారో చెప్పండి. అంతేగాని మాట్లాడుతుంటే బుల్‌డోజ్ చేస్తామంటే ఇది పద్ధతిగా ఉండదు. దయచేసి వాళ్లు చెప్పేది వినండి. మాకు రాక రాక వచ్చిన అవకాశాన్ని బుల్‌డోజ్ చేస్తామంటే, మరి మేము ఇంకెవరికి చెప్పుకోవాలి? దయచేసి మీరు అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్:- శంకర్‌గారు కంక్లూడ్ చెయ్యండి, ప్లీజ్. చెప్పిందే చెప్పకండి.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే ఈ పంచాయతీ ఏమిటి? మేము ఎంతున్నామో మాకు అంత కావాలని మా కోరిక, ఈ పంచాయతీ అంతా. మేము ఎంతుంటే మాకు గంతే ఇవ్వమంటున్నాము గాని, మాకు ఇంత కూడా ఎక్కువ వద్దు. కాని ఉన్న సంఖ్యనే తగ్గించి చూపించి ఈ రకంగా మాయ చేసే ప్రయత్నం చేస్తే మాకు ఎట్ల న్యాయం జరుగుతది? దీనికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. మిగతావాళ్లు ఎవరు చెప్పగలుగుతారు దీనికి సమాధానం? గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

2014లో ఉన్నటువంటి OC ల సంఖ్య 8 శాతం ఉంటే, 2024లో పదమూడున్నర శాతం ఎట్ల అయితది? మేము ఎందుకు తగ్గాము, మిగతా వాళ్లు ఎందుకు పెరిగారు, తగ్గితే తగ్గి ఉండొచ్చు కాని ఎందుకు తగ్గినాము అనేది మాకు తెలవాలి కదా అధ్యక్షా. 14 ఏళ్లలో మా బీసీల సంఖ్య ఎందుకు తగ్గింది, మిగతా వాళ్ల సంఖ్య ఎందుకు పెరిగింది? ఏ కారణం చేత పెరిగింది? ఈ జనాభాలో సగ భాగం ఉన్నటువంటి బీసీల సంఖ్య తగ్గిపోయింది. మాది కనుమరుగవుతున్న జాతా అధ్యక్షా? మా జాతులు పివిటీల జాతిలోకి పోతున్నదా? మిగతా వాళ్ల సంఖ్య ఎందుకు పెరిగింది? మేము అడిగేది ఇది టెక్నికల్‌గా ఎక్కడ తప్పు జరిగింది? ఇంత పెద్ద కార్యక్రమం జరుగుతున్నప్పుడు ప్రభుత్వంలో తప్పులు జరగొచ్చు.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, ఆదిలాబాద్ శాసన సభ్యులు శ్రీ పాయల్ శంకర్‌గారిని అపోహల సంఘం వారు అబద్ధాలు చెప్పి, సభలో మాట్లాడిస్తున్నట్లుగా అనిపిస్తున్నది. ఈ అపోహల సంఘము ఏదో ఒక డాక్యుమెంట్‌ను సర్క్యులేషన్‌లో పెట్టిను. ఈ కాగితాన్ని బట్టివారు ఒకటి కోట్ చేస్తున్నారు. ఏమని, జనాభా households, total population వచ్చేసి, 2011 సెన్సెస్ ప్రకారం 3,50,03,674 ఉంటే, వీళ్లు IHS అంటే, Intensive Household Survey చేసినప్పుడు 3,68,76,544 అని ఉంది. అంతేనా పాయల్ శంకర్‌గారూ, మీరు చెప్పింది? ఇది ఏ పేజీలో ఉంది అనంటే, ఇది పేజీ నెంబర్ 33. అలాగే caste-wise population అని ఒకటి ఉంటుంది. పేజీ నెంబర్ 33. దానిని ఒకసారి చూడండి మిత్రమా. OCలు ఎంత పర్సెంటేజి ఇచ్చారు? 21 శాతం అని ఉంది కదా. మరి ఇప్పుడు OC లది పెరిగింది, బీసీలది తగ్గిందన్నావు కదా. ఈ అపోహల సంఘము ఇక్కడ ఒక నెంబర్ చెప్పి, 33వ పేజీలో. పాపం మా మిత్రుడు శంకర్ మంచోడే. కాని మంచోడు కదాని, వెనకున్నోళ్లు ఏది చెబితే అది వింటే ఏమయితది అధ్యక్షా? 33వ పేజీలో caste-wise census ప్రకారం బీసీలు, వాళ్లిచ్చిన లెక్క 1,85,61,856. దీని ప్రకారం బీసీలు 51 శాతం మాత్రమే అధ్యక్షా. దీని ప్రకారం OC లు 78,12,856, అంటే 21 శాతం ఓసీలు. అదే విధంగా ఎస్సీలు 63,60,158, అంటే వారి జనాభా 18 శాతం, అలాగే ఎస్టీలు 36,02,888, అంటే వారి సంఖ్య పది శాతం. నేనిప్పుడు మన మిత్రుడు బీసీ నాయకుడిని అడుగుతున్నా, నా లెక్కల ప్రకారం, మా ప్రభుత్వం, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చేసిన లెక్కల ప్రకారం బీసీ జనాభా 56.33 శాతం అధ్యక్షా.

2014లో ఇంటెన్సివ్ హౌస్‌హోల్డ్ సర్వే ప్రకారం బీసీలు 51 శాతం అధ్యక్షా. ఈ రోజు బీసీలు పెరిగినా, తగ్గినా అధ్యక్షా? OCలు వీళ్లు ఇక్కడ ఏం చూపించారు అధ్యక్షా? 21 శాతం చూపించారు. కాని అదే మా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు చేసిన సర్వేలో OC ల పర్సెంటేజి ఎంత చూపించారు అధ్యక్షా? లెక్కలన్నీ మీకు డిటెయిల్డ్‌గా, వన్ బై వన్ చెప్పిన గదా. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు చెప్పిన దానిలో OCలు 15 శాతం ఉంటే, ఈ అబద్ధాల సంఘం పెట్టిన డాక్యుమెంట్‌లో 21 శాతం OC లు ఉన్నారు అధ్యక్షా. ఈ రోజు మా మిత్రుడు బీసీలు 51 శాతం వాళ్లు చూపిస్తే, 56.33 శాతం ఈ ప్రభుత్వం బీసీల లెక్కలు చూపించింది. బీసీల సంఖ్య పెరిగింది. వాస్తవ పరిస్థితులను తీసుకొచ్చి, సభ ముందు పెట్టి వివరంగా చెప్పి, ఈ ప్రకారంగా బీసీలు పెరిగిను, ఈ ప్రకారంగా ఉన్నామని చెబుతున్నాము. ఇందులో వీళ్లు ముస్లిం మైనారిటీ లెక్కలు చూపించలేదు. నాలుగే కేటగిరీలు చూపించిను. ఈ నాలుగు కేటగిరీల్లో టోటల్‌గా చూపించిన జనాభా వందశాతం అన్నారు. దీని వెనకాల వుళ్లా caste-wise జనాభాని వాళ్లు చూపించారు. ముస్లింలు ఎంతున్నారు, ఇతరులు ఎంతున్నారు అని చూపించారు. టోటల్ పాపులేషన్ 21 శాతము, 51 శాతము, 18 శాతము, 10 శాతము టోటల్‌గా లెక్కేస్తే ఇది 100 పర్సెంట్ కాదా అధ్యక్షా? ఎవరిని తప్పుదోవ పట్టిస్తున్నారు? సభని తప్పుదోవ పట్టిస్తే ఎట్లా అధ్యక్షా? రెండవ పాయింటు, ఇది అఫీషియల్ డాక్యుమెంటా, కాదా అనేది అక్కడున్న గత మంత్రివర్గంలో పనిచేసిన వాళ్లు చెప్పాలి. పెద్దలు శ్రీనివాస్ యాదవ్‌గారు చెప్పినా నాకు అభ్యంతరం లేదు. లేకపోతే ఆ పక్కన తారక రామారావుగారు గాని, హరీష్ రావుగారు గాని ఇది official document, ప్రభుత్వ నివేదిక అని వాళ్లు చెబితే దీని మీద చర్చ చేద్దాము. ఒక వేళ ఇది అఫీషియల్ డాక్యుమెంటు కాదు, మాకేం సంబంధం లేదు

అని వాళ్లు చెప్పినారంటే, దీని ప్రస్తావనే తీసుకోవలసిన అవసరం లేదు అధ్యక్షా. కాబట్టి మిత్రుడు పాయల్ శంకర్‌గారికి నా సూచన. ఈ రోజు ఈ ప్రభుత్వం, ప్రతి 150 కుటుంబాలకు ఇంటింటికి తిరిగి, రెండు స్టికర్లు వేసినా, ఒక స్టికరు వేసినా, ముందు జాగ్రత్త కొరకు కొన్ని చోట్ల రెండు స్టికర్లు కూడా అతికించాము. ఈ రోజు మేముచెబుతున్న దీనిని హండ్రెడ్ పర్సెంట్ own చేసుకుంటున్నాము. మేము బాధ్యత తీసుకుంటున్నాము. ఈరోజు మేము ఇందులో ఏదైతే సమాచారం ఇచ్చామో నూటికి నూరు శాతం, మా ప్రభుత్వ అధికారులు ఇంటింటికి తిరిగి పూర్తి స్థాయిలో సమాచారం సేకరించారు. అదే విధంగా మిత్రుడు శ్రీనివాస్ యాదవ్‌గారు మాట్లాడేటప్పుడు నేను విన్నాను. చర్చ చేయొద్దనుకున్నా గాని, ఇంత extensiveగా సమగ్ర కుటుంబ సర్వే చేస్తే, అందులో పాల్గొనని వాళ్ల పేర్లు చెబుతాను.

ఈ సర్వే 50 రోజులు జరిగింది, ఒక రోజు కాదు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు, ఎమ్మెల్యే(గజ్వేల్), కల్వకుంట్ల తారక రామారావుగారు, ఎమ్మెల్యే (సిరిసిల్ల), తన్నీరు హరీశ్‌రావు గారు, ఎమ్మెల్యే(సిద్దిపేట), పద్మారావుగారు, ఎమ్మెల్యే (సికింద్రాబాద్), పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు, ఎమ్మెల్యే(జనగాం), పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ, అలాగే మా మిత్రుడు పాయల్ శంకర్‌గారికి కూడా తెలవాలి, శ్రీమతి డి.కె. అరుణ – మహబూబ్‌నగర్ ఎం.పి.

4.00 సా. అధ్యక్షా, వీరందరూ సర్వేలో పాల్గొనకుండా, సార్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, వీరందరూ మంత్రులుగా పని చేసారు కదా, ఎందుకు సర్వేలో పాల్గొనడం లేదని నేను కొందరి మిత్రులను అందులో ఉన్న వారిని అడిగాను. అన్నా నువ్వు ఇచ్చిన సర్వేలో ఇంతకు ముందే పెద్దలు శ్రీనివాస్ యాదవ్ గారు చెప్పారు. మీరు ఇన్నిన్ని వివరాలు అడిగితే మా సార్ ఏ విధంగా ఇస్తారని చెప్పారు. 5 పేజీలో ఏం ఉంది అధ్యక్షా, మీ భూమి వివరాలు చెప్పమని అడిగాము. ఒక్క దెబ్బకే చంద్రశేఖర్ రావు గారు, తారక రామారావుగారు, హరీష్‌రావుగారు, వీరందరూ ఎవ్వరూ సమాచారం ఇవ్వలేదు. దీనిలో మేము ఏం అడిగాము అధ్యక్షా ?

3కోట్ల 54లక్షల 138మంది సర్వేలో పాల్గొనగా ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులందరూ వివరాలు ఇస్తే, భూముల వివరాలు అడగగానే సర్వేలో పాల్గొనరా అధ్యక్షా? సర్వేలో పాల్గొనని వారు వెనకాల నుండి అబద్ధాలు చెప్పి శంకర్‌ను పాడు చేస్తున్నారు అధ్యక్షా. నాకు పర్సనల్‌గా శంకర్ తెలుసు చాలా మంచివాడు. కానీ ఆయనని కూడా ఖరాబు చేసి ఇంత ముఖ్యమైన అంశం మీద చర్చ చేస్తుంటే తప్పుడు నివేదికలు తీసుకొచ్చి లెక్కలు మాట్లాడుతున్నారు అధ్యక్షా. నేను ఒక్క మాట చెప్పదలుచుకున్నాను. 1931, 1941, 1951, 1961, 1971, 1981, 1991, 2001, 2011 ప్రతి పది సంవత్సరాలకు జనాభా లెక్కల సేకరణ జరిగింది. 2014లో నరేంద్రమోడీగారు ప్రధాని అయిన తరువాత 2021 జనాభా లెక్కల గణనను ఈరోజు వరకు లెక్కించడం లేదు. ఎందుకంటే వారికి జనాభా లెక్కిస్తే బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదు. ఈదేశ ప్రధాని నరేంద్రమోడీగారు బలహీన వర్గాల వారికి నిజంగానే సాయం చేయాలనుకుంటే ఇప్పుడు 2025వ సంవత్సరంలో ఉన్నాము. 2021 లెక్కించాల్సిన జనాభా లెక్కలు, స్వాతంత్ర్యం రాకముందు, వచ్చాక 70 సంవత్సరాలు కంటిన్యూగా జరిగిన జనాభా లెక్కలు నరేంద్ర మోడీగారు ప్రధానమంత్రి అయిన తరువాత ఎందుకు జనాభా లెక్కల గణన జరపలేదు? మా మిత్రులు బీజేపీ సభ్యులు ఈరోజు నరేంద్ర మోడీగారిని జనాభా లెక్కలను జరుపలేదో ఎందుకు అడగడం లేదు? దీనికి బాధ్యులు ఎవరు? ఆ జనాభాను లెక్కించమని, లెక్కించే జనాభాలో కులగణన కూడా జరగాలని ఈరోజు రాహుల్ గాంధీగారు ప్రధాన ప్రతిపక్షనాయకుడిగా ప్రధానమంత్రిని డిమాండ్ చేశారు. దానికి సమాధానం లేదు. వీరు సమగ్ర కుటుంబ సర్వే అని ఒక్కటే కుటుంబం 10 సంవత్సరాలు ఆ డాక్యుమెంట్‌ను తిజోరీలో దాచుకున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా, ఈ కులగణన ఇవ్వన్నీ లెక్కలు పెట్టుకొని దీని ప్రకారం...., నేను అడుగుతున్నాను..., ఇట్లనే అబద్ధాల సంఘం ....., ఇది అఫిషియల్ డాక్యుమెంట్ కాదు అందుకే చెప్తున్నా, ఈరోజు వరకు...,

(అంతరాయం)

అధ్యక్షా, ఇంతవరకు ఈ డాక్యుమెంట్ బయట గ్రూప్‌లల్లో సర్కులేట్ చేస్తున్నారు. ఈ డాక్యుమెంట్‌వారు ఒకటే రోజులో సర్వే చేశాము, చాలా పొడిచేశాము, చించేశాము, లేనివాడు లేనట్టే, ఉన్నవాడు ఉన్నట్టే అని ఆరోజు ఎంతో హడవుడి చేశారు. తెలంగాణ మొత్తం బంద్ అని 7 గంటల నుండి 7 వరకు అంటే 12 గంటలు చేస్తామన్నారు. ఈ డాక్యుమెంట్‌ను మంత్రివర్గ సమావేశంలో పెట్టి, మంత్రివర్గం ఎందుకు ఆమోదించలేదు. ఈ డాక్యుమెంట్‌ను 10 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్నవారు శాసనసభలో ఎందుకు ప్రవేశ పెట్టలేదు. ఈ డాక్యుమెంట్ లీగల్‌గా ఉంటే ఎందుకు ఈ ప్రభుత్వం నివేదికను బయట పెట్టలేదు? డాక్యుమెంట్‌ను ఒక కుటుంబం ఎందుకు దాచిపెట్టుకున్నది? అంటే ఒక కుటుంబం కోసం సమగ్ర కుటుంబ సర్వే చేసి ఆ కుటుంబ ప్రయోజనాల కోసం దాచిపెట్టుకున్నారు. ప్రజల కోసం మేము చేయాలని ఈరోజు ఇంటింటికివెళ్లి ప్రతి 150 కుటుంబాలను గుర్తించి , ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించి రోజుకు 8 నుండి 10 కుటుంబాలవారినే సర్వే చేయించి, ఒక్కరోజులో చేయమనలేదు అధ్యక్షా. 50 రోజులు నిరంతర ప్రక్రియ చేసిన తరువాత నూటికి నూరు పర్సెంట్ పారదర్శకంగా ఈరోజు సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేసి ఈరోజు నివేదికను ఇక్కడ ఉంచితే వారు ఎక్కడివో కాకి లెక్కలు తీసుకొచ్చి , చెట్ల మీద విస్తరాకులు కుట్టినట్లు ఎక్కడెక్కడో వివరాలు తీసుకొచ్చి సభలో పెట్టి సభను ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారు అధ్యక్షా?

2011వ సంవత్సరం జనాభా లెక్కలు తప్ప ఎక్కడ కూడా అధికారిక లెక్కలు లేవు. ఆ తరువాత 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన ఈ సర్వే మాత్రమే అధికారిక డాక్యుమెంట్. ఇంతకు మించి అధికారిక డాక్యుమెంట్ లేదు, ఇట్లాంటి లెక్కలు చెప్పి సభను తప్పుదోవ పట్టించడమే, సమాజాన్ని తప్పు దోవ పట్టించడమేనని తెలియజేస్తున్నాను. 2011వ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం 3 కోట్ల 50 లక్షల 3 వేల 6వందల 74 మంది ఉండగా, ఈరోజు మా లెక్కల ప్రకారం 3కోట్ల 70 లక్షల పై చిలుకు ఉన్నారు అధ్యక్షా. ఇంకెక్కడ కూడా అధికారికంగా లెక్కలు లేవు. ఎవరన్నా చెబితే ఊహించి, లేదా అబద్ధాలు ఎవరన్నా చెబితే అవి మోసుకొచ్చి ఇక్కడ చెప్పడం తప్ప ఏ చర్చకు తావు లేదు. కావున దయచేసి మా మిత్రులు బలహీన వర్గాల వారికి సామాజిక న్యాయం చేయాలనే ఉక్కు సంకల్పంతో రాహుల్ గాంధీ గారి మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నానికి సహకరించండి. నరేంద్ర మోడీగారు 2021లో లెక్కించాల్సిన జనాభా లెక్కలు ఇంత వరకు లెక్కించలేదు. వాళ్లు అడగరు, వీళ్లు లెక్కించరు. మేము అడుగుదామంటే వారు సహకరించరు. ఈ రకమైన ప్రయత్నాలు బలహీన వర్గాల సంక్షేమానికి ఉపయోగముండదు. దయచేసి ఇట్లాంటి అర్థం పర్థంలేని కాగితాలను తీసుకొచ్చి సభను తప్పుదోవ పట్టించవద్దు. ఇప్పుడు చేస్తున్నది నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉంది. మిగిలిన 16 లక్షల కుటుంబాల వివరాలలో 3 లక్షల పైచిలుకు కుటుంబాలలో నలుగురైదుగురు ఈ సభలోనే ఉన్నారు. ఎందుకు వారు వివరాలు అందించలేదో తెలంగాణ సమాజానికి వారు క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం అధికారికంగా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజా ప్రతినిధులుగా ఉండి పక్కదారి పట్టించి వివరాలు తెలపకుండా ఈరోజు సభలో సంబంధం లేని విషయాలు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? దయచేసి సహకరించాలని ఇప్పుడు కూడా హరీష్ రావు గారిని, చంద్రశేఖర్ రావు గారిని, తారక రామారావు గారిని, పద్మారావు గారిని, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిగారిని వీరందరినీ నేను కోరేదేమంటే దయచేసి ఈ సర్వేలో పాల్గొని, వివరాలు ఇచ్చి, బలహీన వర్గాల వారికి న్యాయం జరిగేవిధంగా మనం చర్యలు చేపడదాము, ఇన్ని సంవత్సరాలు ఆలస్యమైనా, కనీసం ఇప్పుడైనా, వారి కోసం పనిచేద్దామని కోరుతున్నాను.

42 శాతం రిజర్వేషన్ గురించి మా మిత్రులు శ్రీనివాస్ యాదవ్‌గారు అన్నారు. నేను ఒక్కమాట సూటిగా వారికి సమాధానం చెప్పదలుచుకున్నాను. చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి. రాజకీయంగా ఈ వేదిక మీద నిలబడి నేను మాట ఇస్తున్నాను. మా పీసీసీ అధ్యక్షునితో మాట తీసుకొని వచ్చాను. మా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌గారిని నేను అడిగాను.

చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి అవకాశం లేకపోతే పార్టీ పరంగా రేపు జరగబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు ఇస్తామని చెప్పాము, ఈరోజు మేము సిద్ధంగా ఉన్నాము. మీరు సిద్ధంగా ఉన్నారా? నేను ఈరోజు బీఆర్ఎస్, బీజేపి సభ్యులను సూటిగా అడుగుతున్నాను. మా పార్టీ 42 శాతం రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు మా పార్టీ ఇస్తుంది. ఇది మా కమిట్‌మెంట్ అని తెలియజేస్తున్నాను. మీ రెండు పార్టీలకు నేను సవాలు విసురుతున్నాను. మీరు కూడా ఈ వేదిక మీద నిల్చొని మాట ఇవ్వండి. చట్టాన్ని సవరించి చట్టంలో ప్రొవిజన్ వచ్చినప్పుడు చట్టం ప్రకారం ఇద్దాము. ఈరోజు రాజకీయంగా, నైతికంగా కట్టుబడి ఉండి 42 శాతం బలహీన వర్గాలకు సీట్లు ఇద్దామని, మీకు చిత్తశుద్ధి ఉంటే ముందుకు రావాలని వారికి సూచన చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I want to seek a clarification. I have taken permission from you as I wish to seek a clarification from the Government. It is not for my speech. If everybody agrees, I just want to have one clarification and then later on after completion of the BJP Legislator's Speech, I will continue my speech. My only clarification is that Sir, I heard the BRS Party's speech which has ruled for nine and a half years, I have also heard the speech of the BJP legislator and other leaders over here. I am also hearing the clarifications and replies been given by the Treasury Benches, Hon'ble Chief Minister saheb, Uttam Kumar Reddy saheb and everybody. My only clarification is that we are having a debate on a Statement. I was expecting that they will table the report and we will have a discussion on that report. You are saying that the survey conducted by the BRS was not tabled. Yes, they did a mistake. You spoke on length on that. So, why are you running away from tabling that report in this House? Table the report, let us study that, have a debate and we can give our suggestions on that. What is this Sir? We are only having a discussion on a Statement. Unfortunately, it wasn't spoken by any of the Members. I hope that all the Members sitting here cutting across the political parties, whether it is BJP or BRS, will support my demand and I demand that the report to be tabled in this House. Give us a time, we will read and we will come up with the suggestions and say whether your survey is right wrong, good or bad or whatever it is. Table the report. Why are you running away from tabling the report?

4.10 సా.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల):- స్పీకర్ సార్, ముఖ్యమంత్రి గారు లేస్తే చారిత్రాత్మకమైన పద్ధతిలో ప్రత్యేక శాసనసభ సమావేశాలు పెడుతున్నారు. పొద్దున్నే కేబినెట్, బడ్జెట్ సమావేశాలకు చేస్తారు కదా సార్ అట్లా. బడ్జెట్ ముందు ఒక కేబినెట్ పెట్టి వెంటనే తీసుకువస్తే మేము ఏమనుకున్నామంటే సార్, కామారెడ్డిలో డిక్లరేషన్ ఇచ్చిన విధంగా నిజంగా కూడా ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రత్యేకమైన బిల్లు ఏమైనా తెస్తున్నారేమో, ఆ బిల్లు తెచ్చిన వెంటనే శాసనసభలో ఆమోదింప చేసి తద్వారా చట్టబద్ధత కల్పిస్తారేమోనని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా బలహీనవర్గాల సోదరులు, కామారెడ్డిలో డిక్లరేషన్ ఇచ్చిన వారు ఎదురుచూస్తున్నారు. కానీ ఇక్కడ లేచి ముఖ్యమంత్రి గారు ఏమి చేస్తున్నారు సార్, ఒక నాలుగు పేర్లు చదివి.., అధ్యక్షా, మీ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం లేదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి గారూ, మీరే చెప్పారు, సమగ్ర కుటుంబ సర్వే జరిగినప్పుడు తమరిచ్చిన ఉపన్యాసమే యూట్యూబ్‌లల్లో, అన్ని టీవీల్లో ఉంది. ఆ రోజు ఏమన్నారు సార్, ఆ ముఖ్యమంత్రి చెప్తాడు సరే, ఎవరు పడితేవారు ఇంటికి వచ్చి వివరాలు అడిగితే ఇచ్చేస్తారా, హౌలాగాళ్ళు, దివాలాగాళ్ళు ఇచ్చేస్తారా, అని మాట్లాడింది రేవంత్ రెడ్డి గారు. మీరు చెప్పిన మాటలనే ఎన్యూమరేటర్లకు చూపించి చెప్పారు. మీరు 57 రకాల వివరాలు అడుగుతున్నారు, మేము ఇవ్వమని చెప్పారు. ఎట్లా ఇస్తామని మీరే ఆనాడు అన్నారు. ఎవరికి పడితే వారికి వివరాలు ఇచ్చేస్తామా అని మాట్లాడారు. అదే చూపించి అడిగాము.

అధ్యక్షా, వాస్తవమేమిటంటే, 2014లో సమగ్ర కుటుంబ సర్వే జరిగింది. అప్పుడు ప్రభుత్వాధికారులుగా శాంతికుమారి గారు, రామకృష్ణారావు గారు, సందీప్‌కుమార్

సుల్తానియా గారు ఉన్నారు. అప్పుడు కూడా ఇదే అధికారులు ఉన్నారు, వేరేవారు లేరు. సమగ్రకుటుంబ సర్వే Iam saying it on record. I worked as a Minister for Nine and Half years. Yes, చేసింది మొత్తం ప్రభుత్వ అధికారులే, చేయించింది ప్రభుత్వమే, Yes, it is an Official Document. మేము ఓపెన్‌గా వెబ్‌సైట్‌లోనే పెట్టాము. అసెంబ్లీలో కాదు, చాటుమాటుగా కాదు. పారదర్శకంగా వెబ్‌సైట్‌లో పెట్టాము. అందులో నుంచే పాయల్ శంకర్ గారు తీసుకున్నారు. ఒక్క మాట. మీ చేతిలో కూడా అదే ఉంది. అందులో ఏముంది అధ్యక్షా. కేసీఆర్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమిటంటే, సమగ్ర కుటుంబ సర్వేలో కోటి మూడు లక్షల తొంభై అయిదు వేల కుటుంబాలు పాల్గొన్నారు. మొత్తం 3 కోట్ల 68 లక్షలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రోజులో సర్వే జరిగింది. ప్రతి ఇంటిని ఎన్యూమరేట్ చేసి అద్భుతంగా సర్వే చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఎంత మిస్‌లీడింగ్‌గా మాట్లాడుతున్నారంటే, గతంలో మా ప్రభుత్వం చేసిన పని గురించి, వారు అడిగిన ప్రశ్నకు ఇంతకుమించిన టాపిక్ లేదు. వారు ఏవిధంగా అనుమానాలు తలెత్తే విధంగా మాట్లాడారో దాని గురించి చెప్పాలి. అందులో బీసీల సంఖ్య ఎంత అని వారన్నారు.

ఆనాడు సమగ్రకుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య ఒక కోటి 85 లక్షల 61 వేల 856 అంటే, 51 శాతం బీసీలు ఉన్నారు. అది కాకుండా ముస్లీం సామాజికవర్గంలో ఉండే 10 శాతం బీసీలను కలుపుకుంటే మొత్తం బీసీల సంఖ్య 61 శాతం. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా మేము మాట్లాడుతున్నది కాదు. మా శ్రీనివాస్ యాదవ్ గారు కరెక్ట్‌గా చెప్పారు. మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బయట చెబుతున్నారు. దీనిని తగలబెట్టండి అన్నారు. వారు గలీజ్‌గా మాట్లాడారు, నేను అది చెప్పను. తగలబెట్టండి అని అన్నారు. ఈ నివేదిక తప్పుల తడక అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ చెబుతున్నారు, మేము కాదు. రాష్ట్ర వ్యాప్తంగా బలహీనవర్గాల సంఘాలు ఏమని చెబుతున్నాయంటే, సమగ్ర కుటుంబ సర్వేలో ఒక కోటి 85 లక్షల 61 వేల 856 అంటే, 51 శాతం బీసీలుంటే, ఎట్లా ఒక కోటి 64 లక్షలకు తగ్గారని అంటున్నారు. 51 శాతం ఉన్న బీసీలు 46 శాతం ఎట్ల అయ్యిందని అడుగుతున్నారు. శంకరన్న కూడా అదే అడిగారు వారు తప్పేమి అడగలేదు. శంకరన్న ఒక్కరే అడుగతలేరు అధ్యక్షా. బయట మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మాట్లాడుతున్నారు. మీరిచ్చిన స్టేట్‌మెంట్‌ను, నివేదికను తగలబెట్టమని అన్నారంటే మామూలు కాదు.

ఇంకొక విషయం. శాసనసభ సమావేశం ప్రత్యేకంగా పెట్టి మీరు కొత్తగా ఏం చెప్పారు. మీరు ఈ రోజు చెప్పింది మొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి బయట ప్రెస్‌మీట్‌లో చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సబ్‌కమిటీ ఛైర్మన్‌గా ప్రెస్‌మీట్ పెట్టి మీరు చెప్పిన లెక్కలన్నీ మొన్ననే చెప్పారు. ఈ రోజు శాసన సభా సమావేశం మీరు ఎందుకు పెట్టారు. శాసనసభ సమావేశం ప్రత్యేకంగా పెడితే 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తూ, బిల్లు తెస్తారని మేము అనుకున్నాము. మీరు చెప్పినట్లు 56 శాతం బీసీలుంటే ఆ 56 శాతం బీసీలకు బీసీ సబ్‌ప్లాన్ తెస్తారేమోనని అనుకున్నాము. ఏమి తేకుండా స్టేట్‌మెంట్ పెట్టి మీ చరిత్ర సాధించామంటే......, (మైక్ కట్ చేయడం జరిగింది.)

శ్రీ పొన్నం ప్రభాకర్:- మేము సబ్‌కమిటీ ఛైర్మన్ గారి ద్వారా ప్రజల ముందుంచాము. ప్రజాస్వామిక విలువలు కలిగిన శాసన సభలో దానిని న్యాయపరంగా ప్రభుత్వం తరఫున పెట్టాము. మీరు వెబ్‌సైట్‌లో పెట్టామని ఊరికనే మాట మాటాడితే ఎట్లా? ఎవరికైనా ఆ ప్రభుత్వంలో అందుబాటులో ఉన్నదా? ఆనాడు ఉన్న అధికారులే ఈనాడు ఉన్నారు కదా. ఎప్పుడైనా స్టేట్‌మెంట్ ఇప్పించండి. ఎప్పుడైనా సమగ్ర కుటుంబ సర్వే పబ్లిక్ డొమైన్‌లో ఉందని, చట్టబద్ధత కలిగి ఉండటం గురించి మాట్లాడిన సందర్భమే లేదు. 2011లో జనగణన జరిగింది కానీ ఆనాడు బీసీలదీ లేదు. బీసీలకు సంబంధించిన జనగణన చేయాలని అందరి ఆలోచన, జరిగింది. సరే జరిగిన దాని గురించి ఆలోచించకుండా సర్వేలో పాల్గొనకుండా మాట్లాడితే దానికి అర్థమే లేదు. నేను ఏమంటున్నానంటే, ఈనాడు జరుగుతున్న కార్యక్రమానికి ఆనాడు ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారి అభిప్రాయం చెప్పి ఉంటే, మీరు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారని చెప్పండి. మీరు బలహీనవర్గాలకు సంబంధించి సమగ్రకుటుంబ సర్వే

(ఎస్‌కేఎస్) చేశామన్నారు. ఏం మార్పులు తెచ్చారు? ఏం స్కిల్స్ తీసుకొచ్చారు? ఏ బలహీనవర్గాలకు న్యాయం జరిగే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు? సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ద్వారా బహిరంగంగా ప్రజల ముందుంచాము.ఈనాడు సభ ద్వారా ముందుంచు తున్నాము. 42 శాతం రిజర్వేషన్ల కొరకు చట్టబద్ధత తీసుకొచ్చి బరాబర్‌గా కొట్లాడుతాం. మేము పారిపోతున్నామని అనడం లేదు. పార్టీ పరంగా 42 శాతం అడుగుతున్నాము. ఇక్కడ కూడా న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా పెట్టాలనే ఆలోచనతో ఉన్నాము. మేము వెనక్కిపోవట్లేదు. మార్గదర్శకంగా రోడ్‌మ్యాప్ ఇవ్వాలని అడుగుతుంటే, రాజకీయం చేయాలని ఉపయోగించుకుంటున్నారు. కనీసం బీసీలకు సంబంధించిన అంశం వచ్చినప్పటికీ రాజకీయం పక్కన పెట్టి చారిత్రాత్మకమైన సర్వేకు మార్గదర్శకాన్ని చూపెట్టండి. బలహీనవర్గాలకు రోడ్‌మ్యాప్ ఇచ్చే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలని తమ ద్వారా ఆకాంక్షిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, తొమ్మిదిన్నర సంవత్సరాలు మంత్రిగా చేశాను, మా తాతలు నేతులు తాగిండ్రు కాబట్టి మీరు మా మూతులు నాకండని, ఇటువంటి అర్థం పర్థం లేని చర్చలతోని ప్రయోజనాలు లేవు. అధ్యక్షా, ఈ డాక్యుమెంట్ అఫీషియల్ వెబ్‌సైట్‌లో లేదు. తెలంగాణకు టీజీఆన్‌లైన్ వెబ్‌సైట్ ఉన్నది. ఇందులో ఎస్‌కేఎస్ రిపోర్టు లేదు. ఎస్‌కేఎస్‌కు ఎన్ఐసీ ఐటీ పార్టనర్ అధ్యక్షా. ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో కూడా ఈ డెటా డాక్యుమెంట్ లేదు. డాక్యుమెంట్ ఎక్కడ ఉందంటే, MCRHRD వెబ్‌సైట్‌లో ఉంది. ఈ వివరాలు ఎవరు తయారు చేశారు, ఎవరు అందులో పెట్టారు, ఎవరూ ఓనర్‌షిప్ క్లెయిమ్ చేయలేదు.

అధ్యక్షా, రెండవ అంశం ఏమిటంటే, ఆ రోజు వారు 12 గంటల్లో మేము సర్వే చేశామన్నారు. ఆ రోజు ఎవరెవరిని ఎంగేజ్ చేశారో అడగండి అధ్యక్షా. దారిన పోయే దానయ్య నుండి ఎవరొస్తున్నారో, ఎవరుపోతున్నారో, వారికి ఏ బాధ్యత ఉందో, ఎవరు చేశారో వారి వివరాలు వీరి దగ్గర ఉన్నాయా అధ్యక్షా? ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు 12 గంటల్లో ఇన్ని కోట్ల మందిని మేము సర్వే చేశామనే వివరాలు ఉన్నాయా? మేము సర్వే చేస్తున్నామని చెప్పడానికే నటించి సర్వే చేశారు. ఈనాడు మేము పకడ్బందీగా చేస్తే ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఆయన, తొమిదిన్నర సంవత్సరాలు మంత్రిగా చేసిన ఈయన ప్రభుత్వం మీద నమ్మకం లేదని అంటే, ఇదే ప్రభుత్వం ఈ సభను ఏర్పాటు చేసింది, ఇదే ప్రభుత్వం సభలో డాక్యుమెంట్ పెట్టింది ఎందుకు చర్చలో పాల్గొంటున్నారు అధ్యక్షా. అసలు ఈ చర్చలో పాల్గొనే అర్హత ఉందా అధ్యక్షా? ప్రభుత్వం మీద నమ్మకం లేదని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వం మీద ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని సభలకు రాకపోగా, వచ్చిన వారు బరితెగించి మాట్లాడుతుంటే నేను ఒకటే మాట చెప్పదలచుకున్నాను. దయచేసి తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సర్వేలో పాల్గొనని వాళ్లను మీరు శిక్షించాలి. మొట్టమొదటగా ఈ శిక్ష ఎవరికంటే ఈ సర్వేలో పాల్గొనని వాళ్లకు మీరు మైక్ ఇవ్వకూడదు. పాల్గొన్న వారికి మైక్ ఇవ్వండి. దయచేసి ఈ సర్వేలో పాల్గొనని వాళ్లకు సభలో మాట్లాడే అర్హత లేదు. దయచేసి వారికి మైక్ ఇవ్వద్దని సభ్యులందరీ తరఫున నేను తమరిని విజ్ఞప్తి చేస్తున్నాను.

4.20 సా.

(Sri Akbaruddin Owaisi started his speech amidst strong interruptions from Opposition Benches while Sri Payal Shankar, Hon'ble MLA requested the Hon'ble Speaker to give him opportunity to speak for 2 minutes.)

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA)**:-** Hon'ble Speaker Sir, I take the opportunity to participate in the discussion on the Caste Survey findings. I am using the word 'findings' which are mentioned in the Statement tabled and spoken by the Hon'ble Leader of the House, the Hon'ble Chief Minister. I would like to once again…

(Amidst continued interruptions from Opposition Benches, Sri Akbaruddin Owaisi expressed his concern to the Hon'ble Speaker that whenever he rises to voice his views, these interruptions are happening and requested the Hon'ble Speaker to kindly bring the House in order, so as to enable him to speak on such an important issue).

Sir, I am not yielding now. When I say the word 'findings', once again, I would like to reiterate my demand as injustice has been done to the Backward Classes for several years. They have not been given their due right. Everyone sought their votes stating that they are backward and thus caused their political shops to shine, got benefitted and made themselves strong. But justice was not done to the BCs at any point of time. Today, on this Statement, when I speak in this House, I strongly feel that even today no one has the intention to give justice to the BCs. If they have the intention to give justice to the BCs, they can give them their due right, the first and foremost responsibility of the Government and the Chief Minister was that they should have tabled the Survey Report on the floor of the House.

(When Sri Akbaruddin Owaisi tried to continue his speech, Members from Opposition Benches interrupted while Sri Payal Shankar continuously requested the Hon'ble Speaker that he being a person belonging to the BC community, may be permitted to speak for 2 minutes. At this juncture, Sri K.T. Rama Rao showed a newspaper clipping.)

Hon'ble Speaker Sir, tabling of the Report is very important. Unless and until the Report is tabled, what are we going to discuss? Through you, I want the clarification. When the Hon'ble Chief Minister saheb or the Hon'ble Minister for Backward Classes Welfare is going to rise for a reply, I request him to kindly give me the reply. We all are discussing and the Hon'ble Leader of the House is also saying that there is no sanctity as the Report or the survey conducted by the BRS Government was not tabled. Yes, I was also there in the House, it was not tabled; it was not an official announcement; no Minister came and gave the Report to the media or to the people or the public domain. That is right. But, what is happening today Sir? Today also, the Government has done a survey, but it is doing the same thing by not tabling the Report. I really want to know the sincerity and the commitment towards the BCs. If they are sincere and committed and they are for the BCs, they have to table the Report, so that all the BC leaders, all the Legislators, all the Members of the Parliament, all the Political Parties and the Leaders and all the BC Sagham people can also read the Report and see the findings of the Report. Sir, now many Statements have been given in the House and many Statements have different figures and numbers. What will happen if someone says after 5 years, yes, Congress had also done a survey, but it has not been tabled, so there is no sanctity of the Report, then what will be your answer for this? Sir, I always believe in constructive criticism. Criticism should be constructive. Sir, through you, I would like to ask the Government. Is my question wrong, kindly tell me. You are saying that injustice has been done to the BCs. I also say that at every point of time, injustice has been done to the BCs. Many people said about giving justice to them. They became strong and came to power but BCs did not get justice. But, I have faith in you. I hope that you will table the Report so that the truth comes out of it. Your have given certain figures in your Statement stating that this is the population of the BCs, SCs, STs and Minorities. Sir, this cannot go like that. That is the reason why… It is a very important issue Sir. One survey was conducted during the earlier Government's regime and today one survey has been conducted by the present Government. I might be wrong, but I have also told earlier that their population exceeding 50%...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు టేబ్లింగ్ ఆఫ్ రిపోర్ట్ అడిగారు. Definitely we appreciate it. Government is also committed to place the Report but it has 4 volumes with 1000 and odd pages.

(Sri Akbaruddin Owaisi interrupted Hon'ble Minister for Legislative Affairs)

Let me complete Sir. Afterwards, you can give us suggestions and opinions from your side. సార్, ఈ రోజు స్పష్టంగా బ్రాడ్ ఆబ్జెక్ట్స్ ఏవైతే ఉన్నాయో మూడు వాల్యూమ్స్ స్పష్టంగా దాని విషయంలో మా ప్రక్రియ methodologyకి సంబంధించిన రిపోర్ట్ ఇవ్వడం జరిగింది.

ఫోర్త్ వాల్యూమ్‌కి సంబంధించి కూడా ప్రధానంగా ఉన్న highlights of this Report have been given. We would like to literally put 4 volumes with 1000 and odd pages in the public domain. We will put it and do whatever is needed for it but there are some exigencies. My point is Sir, బ్రాడ్‌గా ఈ రోజు స్టేట్‌మెంట్ చేయాలి, స్టేట్‌మెంట్‌కు సంబంధించి, స్టేట్‌మెంట్‌ను టేబుల్ చేయడం జరిగింది. ఈ రోజు నాలుగు వాల్యూమ్స్‌కి సంబంధించి ఏదైతో ఉన్నదో definitely we will put it. మేము ఎక్కడికి పోయేది లేదు. కేబినెట్‌కు సంబంధించిన అప్రూవల్ తీసుకొనే ఈ రోజు ఇక్కడికి రావడం జరిగింది. ఈ రోజు 57 సమాచారాలకు సంబంధించి individual data ఉందో సార్, అది పబ్లిక్ డాక్యుమెంట్ చేస్తే ఈ రోజు నాదే కానీ, కృష్ణారావు గారిదే కానీ, అక్బర్ భాయ్‌దే కానీ, ప్రశాంత్ రెడ్డి గారిదే కానీ the details of each and every individual are related to data privacy. అది డేటా ప్రైవసీకి సంబంధించిన అంశం కనుక we are not able to produce in toto the Report of the Committee. Please try to understand this. This issue relates to the privacy of the people. The concise Report, the broad Report has been placed on the Floor of this House. సార్, వ్యక్తిగత సమాచారానికి సంబంధించి, ప్రభుత్వ పరంగా నమ్మకం ఉంచుకొని వారి వ్యక్తి గత సమాచారాన్ని ప్రభుత్వానికి ఇచ్చిన తరువాత, ఆ సమాచారాన్ని తీసుకెళ్ళి పూర్తి సాయిల్లో ప్రభుత్వం పబ్లిక్ డొమైనన్‌లో పెట్టడం అనేది నైతికత కాదు అని ఈ రోజు పెట్టలేదు. బ్రాడ్‌గా ఉన్న దాని సారాంశాన్ని ఈ రోజు హౌస్ ముందు పెట్టడం జరిగింది. Please try to understand. We are not against it. Whatever data which does not come under the terms of data privacy will be in the public domain.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I thank the Hon'ble Minister for Legislative Affairs for rising and giving reply to my demand. But at the same time, let me correct the Hon'ble Minister saheb. He has been into public life and I have also been into public life. When survey orders have been given, they compiled the Report and then it has been submitted and the Group of Ministers have also studied it. I am not asking about any private details to be given. I am only asking the findings of the Report to be tabled in the House. To win a debate, my learned friend can really win a debate. I do not mind losing my argument over here. But, my only concern is that I am not saying that you should give the Report in full. Even though there are many details therein, we can prepare a concise Report and submit the same. If the Government agrees to our demand for tabling the Report and says yes, the argument ends here, that's it Sir.

4.30 & 4.40 సా.

SRI A. REVANTH REDDY(HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I would like to request my MIM Floor Leader, Akbar uddin Owaisi Saheb that this is a gist of 4 volumes. Government have tried their best to compile everything in the shape of a Statement we have given all the details. Even though if you are not satisfied with this Statement and if you need more information to be given, there are four volumes of which three volumes are for process, 4th volume pertains to each individual data. I cannot disclose the 4th volume and I cannot table the details therein. Why because, the fourth volume pertains to each individual data. It is a contractual agreement between the Government and the individual. So, the Data Privacy Act is there and I cannot disclose the same without their permission. If they give permission, I can table that report. Other than that fourth volume where the individuals' information is there, other than the fourth volume, I am ready to table the three volumes of the data. I don't have any objection to it. Nothing is more than this. We do not have any hidden agenda. We are doing all the works with transparency. You did not ask us to do so, even then we have done all this. We have passed it in the Cabinet and tabled the same in the Assembly. After all, this is our integrity and credibility. We do not intend to share some information and hide some of it. We are only worried about Privacy Act. That's all, other than it, we have nothing to hide. Neither the opposition asked us

about it, nor someone asked us. I, with all responsibility, brought this before the House for discussion by placing all the details. In this Statement, all the information is available one by one in a chronological order. what is the outcome, I have given everything. So, again, I want to tell my learned friend that the Government does not intend to hide anything. Whatever you say, we would proceed with the same legally. Whatever data I can table, I would table the same on the floor of this House. As far as I know, because I was there in the Parliament, the Bill with regard to Data Privacy Act was passed in the Parliament individual. If we place an individual's data in public domain, it amounts to criminal prosecution. This is the reason why we did not table it. Whatever Akbar saheb is demanding, we are ready to table it. Akbar saheb, the second thing is about the official document which was stated by KTR, you kindly study the same. At page No.33, as per their calculation, out of 100% population, there are 51% BCs, 21% OCs, 18% SCs and 10% STs. If we add all this, it is 100%. Muslim BCs are also included in it. At the next page, i.e. page No.34, Muslim Population is shown as 12%. They have shown the Muslim population as 12%. But in my report, it is 12.06%, without 3.01% the same was not shown in the system. In our Report, out of 96.09% the Muslim population is 12.56%. Whether the percentage has increased or decreased? The other thing is that, including Muslim BCs also it is 51%. Muslim BCs are 10%. If we take out the said 10%, it is coming to 46.25 BC's population as shown by the previous Government. Today, I have shown the BC's population as 46.25%. You are looking from the population point of view. This population system is accurate. Hence, Hindu practicing BC's population has increased, BC's Muslim practicing population has also increased, while the population of OCs has decreased. The previous Government had shown the OCs as 21%, but in my Report, including Muslims, OC practicing population is 15%, otherwise 12.5% is as per my calculation. So, which is the caste with which we have done injustice? Whatever the actual data we have shown, we have given all the details. Who are the upper castes people in the Muslims, who are the BCs in Muslims, when I have shown all the things in detail, today, it is being said that our Government is telling false. Speaker Sir, are they not trying to mislead the people? Why are they resorting to falsehood? They do not do any work. When he have done the work, they are criticizing us. I would like to tell this once again.

అధ్యక్షా, ఎస్సీ పాపులేషన్ మా రిపోర్ట్ ప్రకారం ఈ రోజు మొత్తం సర్వేలో పాల్గొన్న కుటుంబాలు, పబ్లిక్ 3,54,77,554మంది వీళ్లందరూ సర్వేలో పాల్గొన్నారు. ఇది ఎంత అంటే 96.9శాతం. ఇందులో ఎస్సీలు 61,84,319మంది, ఇది 17.43శాతం. వాళ్లు అంతకు ముందు ఎస్టీల శాతం 10శాతం చూపించారు. నేడు ఎస్టీలు 37,05,929 మంది, 10.45శాతం. ఇక్కడ ఎస్టీ పాపులేషన్ పెరిగింది. బీసీలు మొత్తం 1,64,09,179మంది ఎంతలో అంటే 3,54,77,554మందిలో .. 46.25శాతం. అదే విధంగా ముస్లీం మైనారిటీలు బీసీల క్రింద ఉన్న వాళ్లు 35,76,588, 10.08శాతం. ఈ 46.25శాతం 10.08శాతం కలిపితే 56.33శాతం. నేడు మొత్తం ఈ రాష్ట్రంలో A,B,C,D, E అయిదు కేటగిరిల క్రింద ఉన్న బీసీలు 56.33శాతం గత ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు 51శాతమే ఇక్కడ రిపోర్టు కూడా ఉంది. గత ప్రభుత్వం A,B,C,D, E కేటగిరీలకు మొత్తం కలిపి 51శాతం ఇస్తే నేడు మా ప్రభుత్వం చేసిన పక్కా లెక్కల ప్రకారం 56.33శాతం వచ్చింది. రాజకీయ ప్రయోజనాల కోసం అవగాహనరాహిత్యంతో అర్థం పర్థం లేని మాటలు రోడ్డు మీద ఎవరో మాట్లాడితే అవి తీసుకొచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు నేను మంత్రిగా పని చేశానని గప్పాలు కొట్టే వ్యక్తి వాటిని తీసుకొచ్చి ఇక్కడ మాట్లాడుతున్నారు. ఆరోజు నేను మాట్లాడింది.. మీరు ఎంగేజ్ చేసిన వాళ్లు ఎవరో మీదగ్గర డేటా ఉందా? మీరు ప్రైవేటు కాలేజీలలో అటెండర్ల నుంచి చిన్నచిన్న వాళ్లను ఎవరో ఊరు పేరు లేని వాళ్లతో మీరు చేయించారు. 12గంటలలో చేయాలని, గొప్పల కోసం, గప్పాల కోసం చేశారు. మీరు లిమ్కా బుక్కు రికార్డుల కోసం చేశారు. లిమ్కా బుక్కు రికార్డుకు వీళ్లు గొప్పలు పొడిచారని పంపించారు. లిమ్కా బుక్ రికార్డుకు వీళ్లు డేటా ఇస్తారు కానీ కేబినెట్‌కు

అలాగే 2014లో చేసిన సర్వేకు దీనికి ఆ ప్రామాణికత, పోలికలు అవసరం లేదని నేను భావిస్తున్నాను. 2014లో ఒక్క రోజులో సర్వే చేశారు. ఇప్పుడు దాదాపు రెండున్నర నెలలపాటు చేశారు. కాబట్టి కొద్దిగా తేడా ఉంటుంది. ఒక్క రోజులో హడావుడిగా చేసిన సర్వేకు, కొద్దిగా సమయం తీసుకొని చేసిన సర్వేకు తేడా ఉంటుంది. కాబట్టి ఒకదానితో ఒకటి పోలికలు అవసరం లేదని నా అభిప్రాయం. ఈ రోజు సభలో పెట్టడానికి ఉద్దేశం ఏమిటో నాకు అర్థం కాలేదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ సర్వేను సభలో పెట్టినందుకు మిమ్మల్ని అప్రిషియేట్ చేస్తున్నాను. ఎందుకంటే, ఎంత జనాభా అనే దానిపై ఒక క్లారిటీ తీసుకొచ్చారు. అందరూ ఊహించినట్లుగా బీసీలు కొద్దిగా తగ్గినట్లుగా ఉంటే, మరల గ్రామసభల్లో పెట్టి సరిచేసుకోండి. కానీ, ఇక్కడ పెట్టిన తరువాత మీరు ఏం చేయదలచుకున్నారో చెప్పలేదు. దీని ద్వారా మీరు ఏం చేద్దామనుకున్నారు? ఇంత జనాభా అని చూపించిన తరువాత మీరు ఏం చేస్తారు? అంటే రిజర్వేషన్ ఇస్తామని పెట్టారా? లేకపోతే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లాగా.. కిరణ్‌కుమార్ రెడ్డి గారి కాలంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మిగతా వాళ్ళు కూడా ఉన్నారు. దానిలాగా బీసీ సబ్‌ప్లాన్ చేయాలని చెప్పదలచుకున్నారా ఏం చేస్తారనేది చెప్పలేదు. కేవలం ఇంతమేరకే మీరు చెప్పారు. దీనిపై ప్రభుత్వానికి క్లారిటీ ఉండాలని నా కోరిక. ఎందుకంటే, బయట ప్రజలందరు అడుగుతున్నారు. బహుశా ఎంత రిజర్వేషన్లు ఫిక్స్ చేస్తారో ఈ అసెంబ్లీలో, కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ అని కామారెడ్డిలో చెప్పింది. అది ఇస్తారా ఇంకా మా జనాభా 'మేము ఎంతో – మాకు అంత' అనే నినాదం చేస్తున్నారు. ఆ ప్రకారం ఇస్తారా? అనేది చాలామంది అడుగుతున్నారు.

అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మీకు కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. కానీ, స్పెసిఫిక్‌గా అసలు పెంచుతారా లేదా ఉన్న రిజర్వేషన్లు ఎన్ని ఉన్నాయి? దానిని ఎంతమేరకు పెంచదలచుకున్నారో అదైనా చెప్పాలి. ఇదే వేదిక అని నేను అనుకుంటున్నాను. లేదనుకుంటే మరొకసారి ఒక సమావేశంలో పిలిచి స్పష్టతివ్వాలి. కేవలం కాగితాలకే పరిమితం అయితే ఉపయోగం ఉండదు. ఎందుకంటే, రిజర్వేషన్‌కు సంబంధించి 1872-1931 వరకు బ్రిటీష్ కాలంలో కులాల పరంగా సర్వే జరిగింది. తరువాత 1953లో కాకా కాలేల్కర్ అధ్యక్షతన మొదటి జాతీయ కమిషన్ ఒక సర్వే చేసింది. 1979లో మండల కమిషన్ సర్వే చేయడం జరిగింది. అది వి.పి. సింగ్ గారి కాలంలో అమలులోకి వచ్చింది. ఈ మూడు సర్వేలు తప్పితే దేశ వ్యాప్తంగా జరిగిన సర్వేలు లేవు. రాష్ట్రాల వారీగా కొంతమంది చేసుకున్నారు. మన రాష్ట్రంలో కూడా బీసీలకు సంబంధించి ఎన్టీ రామారావు గారు ఆనాడు అందరి కంటే.., చొరవగా బీసీలు గానీ, మహిళలు గానీ పంచాయతీలు గానీ 1989 సంవత్సరం కంటే ముందే బహుశా రిజర్వేషన్ ఇవ్వటం జరిగిందనుకుంటున్నాను. అందువల్ల ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని మీ మంత్రి వర్గ సహచరులందరినీ కోరుతున్నాను. స్పష్టంగా ఎంత చేస్తారు? ఏం ఇస్తారు? అది కూడా మీరు చెప్పాలని కోరుతున్నాను. అయితే మీకు ఒక ఇబ్బంది వస్తుంది. రాష్ట్రం, రాష్ట్రానికి తేడా వస్తుంది. తమిళనాడు రాష్ట్రంలో 70 శాతం రిజర్వేషన్ ఇదివరకే ఉంది. కానీ, వాళ్ళ వరకే పరిమితమై ఉంది. ఆ తరువాత సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చింది. అంటే అప్పటికే ఎగ్జిస్టెన్స్‌లో ఉన్నాయి కాబట్టి, వాటి జోలికి వెళ్ళకుండా మిగిలిన రాష్ట్రాలన్నింటికి 50 శాతం రిజర్వేషన్ దాటడానికి వీలులేదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ జడ్జిమెంట్‌కు అనుగుణంగా మీరు చేయాల్సిన అవసరం ఉంటుంది. మరల మేము ఇంతపెట్టామని ఇక్కడి ప్రజలను సంతృప్తి పరచటం కోసం కోర్టులు అంగీకరించలేదని అనకుండా ప్రాక్టికల్‌గానే ఆ జడ్జిమెంట్ పరిధి ఇంతే ఉంది, 50 శాతం లోపే ఉంది. ఆ 50 శాతం ప్రకారంగా మీకు కొంత ఇస్తున్నాము. కామారెడ్డిలో 44 శాతం అని మీరు అన్నా కూడా మీరు పార్టీగా ఉపయోగించుకున్నా ఇక్కడికి వచ్చేసరికి ప్రభుత్వ పరంగా ఆ జడ్జిమెంట్ పరిధిలోనే మేము ఇంతమేరకు పెంచగలుగుతామని ప్రాక్టికల్‌గా, వాస్తవంగా చెబితే ప్రజలు అర్థం చేసుకుంటారని నా అభిప్రాయం. అలా కాకుండా ఎక్కువ అని ఇక్కడ తీర్మానం పెట్టి కేంద్రానికి పంపించినా కూడా ఉపయోగం ఉండదని తెలుపుతున్నాను. అదే విధంగా బీసీలకు సంబంధించి

ఇందాక అక్బర్ గారు చెప్పినట్లుగా కొన్ని వందల సంవత్సరాల నుండి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అనే వివక్షత నడుస్తోంది. మను శాస్త్రం తరువాత మను ధర్మం బహుశా క్రీ.పూ. 200 సంవత్సరాల నుండి ఈ వివక్షత కొనసాగుతోంది. ఈ వివక్షత వలన ఈ దేశం కూడా వెనకబడిపోయిందని నేను భావిస్తున్నాను. కొన్ని కోట్లాది మంది బీసీలకు, ఎస్సీలకు ఉన్నటువంటి నేర్పరితనం, స్కిల్స్ మరెవ్వరికి లేదు. వారికి అదే పాపం అయ్యింది.

5.50 సా. మీరు పద్మశాలి కులాన్ని తీసుకోండి, వారు చక్కగా ఒక్క చీర నేసి అగ్గిపెట్టలో పెట్టేవాళ్ళు అని చెబుతుంటారు. అంత నైపుణ్యం ఎవరికి ఉండదు. అదే విధంగా శిల్పకారులు బండరాళ్ళని తీసుకొని పెద్ద అద్భుతమైన కళాఖండాలుగా సృష్టిస్తారు. ఆ నైపుణ్యత ఎవరికి ఉండదు. అదే విధంగా మీరు ఏ కులానైన్నా తీసుకోండి. వాళ్ళంతా మిగిలిన వారి కంటే, అగ్ర కులాలుగా చెప్పబడిన వారి కంటే నైపుణ్యం ఎక్కువగా ఉన్న వారే బీసీల్లోనూ, ఎస్సీల్లో కూడా బలంగా ఉండేవారు. ఎస్సీల్లో యుద్ధానికి పనికి వచ్చేవారు, వ్యవసాయానికి పనికి వచ్చేవారు ఉన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అన్నింటిలో అర్హత, మెరిట్ ఉన్న వాళ్ళు ఉన్నారు. అదే వారి పాపం అయింది. ఆ రోజుల్లో ఈ కులం అనేది ఎలా వచ్చిందంటే ఆ మల్లయ్య చెప్పాడో, ఈ పుల్లయ్య చెప్పాడో తెలియదు కానీ అప్పటి నుంచి పాపం నీకు బట్టలు నేయడం వచ్చు కాబట్టి నువ్వు ఆ కులం, కుండలు తయారు చేయడం వచ్చు కాబట్టి నీది ఈ కులం, అంటే ఎవరికైతే నేర్పరితనం ఉందో వాళ్ళందరిని కులం అనే దానిలో బంధించారు. కుల నిచ్చెనలు తీసుకువచ్చారు. ఆ విధంగా చేయడం వల్ల ఆ కులాల్లో బంధించబడడం వల్ల ఎవరు సమర్థులో, అర్హత కలిగిన వాళ్ళే హక్కు లేకుండా పోయారు. తెలివితేటలుండి, పైపై తెలివితేటలతో చేసుకున్న వాళ్ళు పైకి వచ్చారు. వాళ్ళు అగ్ర కులాలయ్యారు. సరే అయిపోయారు. దాని జోలికి ఇప్పుడవసరం లేదు. ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు ఏమి న్యాయం కలిగించాలి? ఎందువల్లంటే ఇప్పటికీ కూడా రిక్షాలు తొక్కేవాళ్ళైన, ఆటోలు నడిపే వారైనా ఈ పేదవాళ్ళే. హోటల్లో కప్పులు కడిగే వాళ్ళు కూడా వీళ్ళే. మీరెక్కడైనా తీసుకోండి ఈ పేదవాళ్ళే ఉన్నారు.

కొంత మంది ఈ రిజర్వేషన్స్ ఇంకా ఎంత కాలం అని అంటుంటారు. అఫ్‌కోర్స్ బిగినింగ్‌లో రాజ్యాంగంలో పది సంవత్సరాలని పెట్టారు. పది సంవత్సరాలు పెట్టిన ఈ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. సమస్య పరిష్కారం కానప్పుడు సహజంగానే ఎక్స్‌టెన్షన్ అడుగుతానే ఉంటారు. పది సంవత్సరాల్లో పేదరికం పోయిందా? పది సంవత్సరాల్లో అందరూ క్రింది స్థాయి నుండి సమ స్థాయికి వచ్చారా? ఎక్కడా జరగలేదు. కాబట్టి ఇదంతా ప్రభుత్వాల వైఫల్యం. ప్రభుత్వాల వైఫల్యం నేపథ్యంలో రిజర్వేషన్ అనేది తప్పనిసరి ప్రక్రియగానే మనం చూడాలి. ఎందుకంటే ఒక గ్రామంలో ఒక చదువుకున్న వాడు ఉంటే అతని ప్రభావం చాలా ఉంటుంది. మనం చూస్తున్నాం. ఒక అంబేద్కర్ ఈ జాతి మొత్తాన్ని ప్రభావితం చేయగలిగాడు. ఒక్క గ్రామంలో ఒక్క చదువుకున్న వాడు ఉండి, ఒక్కడికి ఉద్యోగం వస్తే తన ప్రభావంతో కొన్ని వందల మంది, వందల ఇళ్ళలోని వారు పైకి రావడానికి కృషి చేస్తారు. అందువల్ల రిజర్వేషన్ అనేది తప్పదు. అది ఎంత కాలం ఏమిటనేది, ఈ ప్రభుత్వాలు ఎంత కాలం ముందుకు తీసుకువెళ్ళగలుతాయి, అభివృద్ధిలో అసమానతలు లేనటువంటి వ్యవస్థను ఎప్పుడు అందిస్తాయో అప్పటి వరకు ఇది తప్పదు. కానీ ఇదే సమయంలో జనం ఏమని ఆశిస్తున్నారంటే, మాకు రిజర్వేషన్లు వస్తే ఉద్యోగం వస్తుందని ఆశిస్తున్నారు. నేను ఏమి అనుకోవడం లేదు. వస్తే ఒక్క ఉద్యోగం వచ్చినా సంతోషమే. దాన్ని ఏమి నేను తప్పుబట్టను. కానీ జనం ఊహించుకున్నంత, వారు ఆశించినంత ఎత్తుగా ఈ రిజర్వేషన్ల వల్ల లాభముండదనేది నాకు అర్థమైపోయింది. అర్థమయ్యిందంటే నేను దానికి వ్యతిరేకంగా చెప్పడం లేదు. ఉండాల్సిందే. ఎందుకని అడుగుతున్నానంటే ఈ రోజు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు లేవు. ఇది you can take it for granted. ప్రభుత్వంలో కొత్త ఉద్యోగాలు లేవు. ఏవో కొన్ని కొన్ని ఇస్తున్నారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మైకు లేకుండా):- ఇన్ని ఇచ్చిన తరువాత ఇవ్వలేదని అంటున్నారు.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- కానీ ఈ కోట్ల జనాభాలో అది చాలదు కదా. ఎందుకంటే, సార్ ఉత్తమ్ కుమార్ గారూ, రెండు కోట్ల మందో లేదా కోటి తొంభై లక్షల

మందో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల వంటి వారు ఉన్నారు. ఒక్కడి జీతంతో దాదాపు ఆరుగురిని ఉద్యోగాల్లో పెడుతున్నారు. మామూలుగా అయితే ప్రభుత్వంలో తీసుకోవాలి. కానీ వారికి రిజర్వేషన్లు ఉంటాయా? వారికి దాదాపు రూ.9వేలు, 10వేలు ఇస్తున్నారు. ఇందాక సీతక్క గారితో చెప్పాను. పంచాయితీల్లో కొన్ని ఆదాయం ఉన్న పంచాయితీ వాళ్ళు 9వేలు ఎలాగని చెప్పి రూ. 12వేలు, 13వేలు ఇస్తున్నారు. మా పంచాయితీలో అట్లా ఇప్పించాను. మొత్తం ఇప్పుడేదో జీఓ ఇచ్చారంట. మన సెక్రటరీ గారు, ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్తున్నాను. వాళ్ళందరూ పేదవాళ్ళే. అక్కడ పని చేసే వాళ్ళు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు. ఏదో గవర్నమెంట్‌గా ఇచ్చేది కాదు అది. ఆ పంచాయితీ తరఫున ఉన్న ఆదాయంలో ఒక్కొక్క వ్యక్తికి మా పంచాయితీలో దాదాపు 12వేలు, 13వేలు ఇస్తున్నారు. అట్లా చాలా పంచాయితీలు ఉన్నాయి. అందరూ 9వేలు ఇస్తున్నారు కాబట్టి వీళ్ళకి ఎక్స్‌ట్రా ఎందుకు ఇస్తున్నారు. అందరికి సమానంగా చేయాలని, వారి జీతాలు తగ్గించారని చెప్పి ఈరోజు చాలా మంది సమ్మెలోకి వెళ్ళారు. చాలా మంది సమ్మె చేస్తున్నారు. నేను కొత్తగూడెం వెళ్తే అందరూ నా దగ్గరకు వచ్చారు. సమ్మె ఎందుకు చేస్తున్నారంటే మా జీతాలు పెంచట్లేదని అడగడానికి వచ్చారని అనుకున్నాను. వారు మాకు ఇస్తున్న దాన్ని తగ్గించారని చెబుతున్నారు అధ్యక్షా. అందువల్ల ఇటువంటి వాటిపై మనం కొద్దిగా జాగ్రత్తలు తీసుకోవాలి. రిజర్వేషన్ల వలన ఎంత ఉపయోగం ఉందో నాకు తెలియదు కానీ, ఏమి చేస్తారో ఒక స్పష్టతగా చెప్పితే ప్రజలు అర్థం చేసుకుంటారని నేను భావిస్తున్నాను, ముఖ్యమంత్రి గారికి కూడా నేను చెబుతున్నాను. ఎందుకంటే మీకు సాధ్యం కానిది మీరు చేస్తామని చెప్పినా, రెండు రోజులు మురిపించినా, ఎవరినైనా మభ్య పెట్టాలని ఏ ప్రభుత్వం చేసినా శాశ్వతంగా కుదరదు. ప్రజలు అర్థం చేసుకుంటారు. మేము 40 శాతం చేస్తామని చెప్పినా మీరు పార్టీగా అన్నారు సంతోషం. ప్రభుత్వంలో ఇది సాధ్యం కాదు. ఎందుకంటే అన్ని చోట్ల కోర్టులు కొట్టి వేస్తున్నాయి. కాబట్టి ఒక క్లారిటీతో, స్పష్టంగా, పారదర్శకంగా, ట్రాన్స్‌పరెంట్‌గా ఈ రోజు ఒక మంచి పని చేశారు. For that I appreciate your Government. ఎందుకంటే, As far as my knowledge is concerned, until now, especially in Telugu speaking States, no kind of caste census report has ever been introduced in the Assembly. We have done that one, for that I appreciate you. At that time, I was not the Member of this House in 2014. ఒక్క రోజులో చేశారు, కానీ ఇక్కడ పెట్టారో లేదో తెలియదు. పెట్టి ఉంటే సంతోషమే. ఎవరూ పెట్టలేదు, మీరు పెట్టారు. చేశారు. With good intention, you have done this much. But ultimate result what I want to know is what kind of intention you have in your mind in introducing this Bill here, in introducing this statement or report here. So, you should have some idea about whatever you want to do, there should be some plan, without having the plan, without having to do something like that, if you simply introduce this Bill here, it doesn't serve the purpose Sir. Repeatedly I tell you, ఇప్పుడు immediateగా చేయలేక పోయినా ఏమి చేస్తారో చెబితే సంతోషమని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా బీసీలు పని చేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ లాంటి వాళ్ళ పైన కనికరం చూపించండి. వాళ్ళకు కొన్ని జీఓలు ఉన్నాయి. ఆ జీఓలను అమలుచేయడానికి ప్రయత్నం చేస్తే at least if such G.Os are implemented, they get minimum wage అది కూడా ఒక ఉద్యోగస్తుడికి ఇచ్చే దానిలో ఇస్తున్నారు. ఈ విధంగా కొన్ని అంశాలన్నింటిలోనూ..., ఇంకా చివరి వరకు వెళ్ళలేను as I am not feeling well. ముఖ్యంగా తెలంగాణలో ఈ కుల వివక్ష వల్ల జరుగుతున్న ఇబ్బందులకి మీరు ఓపెన్‌గా ఉండడం వలన, ఎందుకంటే చాలా మంది బీసీలు అన్ని పార్టీల్లో ఉన్నారు. ఆ ఓపెన్‌గా ఉండడం వలన వారికి మరింత సంతోషం ఉంటుందని నేను తెలియజేస్తూ, I request our Chief Minister and other Ministers to come to a decision, to come to a declaration saying that we provide this much. In such a way, I request you to come to a proposal. Thank you Sir.

(వారికి మైక్ ఇవ్వవలసిందిగా బీఆర్ఎస్ సభ్యులు కోరారు.)

6.00 సా. **SRI N. UTTAM KUMAR REDDY (HON'BLE MINISTER FOR IRRIGATION & CAD, FOOD AND CIVIL SUPPLIES)**:- Speaker Sir, I will finish my speech within three minutes. గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు గారు చాలా బాగా మాట్లాడటమే కాకుండా చాలా పాజిటివ్‌గా కొన్ని మంచి సూచనలు కూడా ఇచ్చారు. సాంబశివరావు గారు, నేను చాలా టర్మ్స్ నుండి ఈ శాసన సభలో సభ్యులుగా ఉన్నాము. వారు ప్రతిపక్షంలో ఉన్నా రూలింగ్ అలయన్స్‌లో ఉన్నా ఈ శాసనసభ ప్లాట్‌ఫాంను చాలా అప్రాప్రియేట్‌గా యూజ్ చేసుకునే వ్యక్తి. మీకొక మంచి శుభవార్తను ఈరోజు చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారి ప్రతిపాదన మేరకు, ఈ ప్రభుత్వం ప్రతిపాదన మేరకు కొత్తగూడెంలో కొత్త ఎయిర్‌ఫీల్డ్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఫీజిబిలిటీ స్టడీని మొదలుపెట్టిన విషయాన్ని కూడా మీకు మనవి చేస్తున్నాను.

వారు అడిగిన విషయాలకు సంబంధించి.. ఇది సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్ మరియు ఆల్ కైండ్స్ ఆఫ్ సర్వే. మా ప్రియతమ నాయకుడు, లోక్‌సభలో ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ గారి ఆదేశాల మేరకు సర్వే చేయించడం జరిగింది. వారి యొక్క ఇన్‌స్పిరేషన్‌తో భారతదేశంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సెన్సెస్‌లో వాళ్ల జనాభా వివరాలు తెలుస్తుంటాయి. కానీ బీసీల జనాభా మాత్రం ఆథెంటికేటెడ్‌గా ఎక్కడా తెలియడం లేదు. వారి సంఖ్య తెలియడమే కాకుండా వాళ్ల ఆర్థిక పరిస్థితుల గురించి పూర్తిగా సమాజంలో అన్ని వర్గాలకు మేలు చేయడానికి poorest of the poor, weakest of the weak సొసైటీలో అన్ని సెక్షన్స్‌కు మేలు చేయడానికి తెలంగాణలో మా ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేపట్టిందని మనవి చేస్తున్నాను. అందులో భాగస్వామ్యం..ఒకటి పొలిటికల్ రిజర్వేషన్‌లు. అదే విధంగా బీసీలకు ఏ విధంగా మేలు చేయాలి, వాళ్లకు ఆర్థికంగా ఏ రకమైన మేలు చేయాలి, వాళ్లకు ఎంప్లాయ్‌మెంటులో ఏ విధంగా మేలు చేయాలి, ఎడ్యుకేషన్‌లో ఏ విధంగా మేలు చేయాలి అనే విధంగా అన్ని విషయాలలో బీసీల జీవన ప్రమాణాలు పెంచడానికి మేం ఈ సోషియో ఎకనామిక్ సర్వే చేపట్టడం జరిగింది.

చాలా మంది వక్తలు అనవసరంగా ఈ అంకెల్లో తేడాలున్నాయని కొంత అనుమానాలు రేకెత్తించే విధంగా మాట్లాడారు. వారికి నేను మరొకసారి మనవి చేస్తున్నదేమంటే పూర్తి ఇంటిగ్రిటీతో పకడ్బందీగా స్వతంత్ర్య భారత దేశంలో ఎక్కడా జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సోషియో ఎకనామిక్ సర్వే చేయడం జరిగింది. గతంలో అంటే 2014లో అప్పటి ప్రభుత్వం ఏదో సర్వే చేశామని చెబుతున్నారు. నేను ఆరోజు శాసన సభ్యుడిగా ఉన్నాను. ఆరోజు కూడా వారు చేసిన సర్వే అంకెలను ఎక్కడా ప్రకటించలేదు. వాళ్లు చెప్పిన అంకెలు చూస్తే ఆరోజు ఉన్న 51శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్ మా టైంలో 56శాతానికి వచ్చిందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఓసీలది ఆనాడు 21శాతం ఉంటే ఈరోజు అది 15శాతానికి వచ్చిన విషయాన్ని కూడా నేను మనవి చేస్తున్నాను. Speaker Sir, once again I reiterate that our Government is committed for the upliftment of the Backward Classes అందుకోసమే సిన్సియర్‌గా, కమిటెడ్‌గా ఈ సోషియో ఎకనామిక్ సర్వే చేపట్టడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER:- Now, I request the Chief Minister to move the Resolution.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి(గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, తమరి అనుమతితో ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెడుతున్నాను.

"తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించింది. ఈ సర్వే రాష్ట్రంలోని వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి మరియు రాజకీయ స్థితిగతులను వెలుగులోకి తెచ్చింది. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులు (BC), షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST) మరియు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంది.

రాష్ట్రంలోని వివిధ కులాల మధ్య వెలువడిన అసమానతలను తగ్గించడానికి అనుకూల విధానాలు మరియు అఫెర్మేటివ్ పాలసీలను రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉంది. దేశ స్వాతంత్ర్యం నాటి నుంచి ఎదురు చూస్తున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి ఆచరించడం ఆదర్శనీయం.

దేశంలోని వివిధ కులాల సంబంధిత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, తెలంగాణలో నిర్వహించిన విధంగానే దేశ వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ తీర్మానించింది." దయచేసి సభ్యులందరూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR.SPEAKER:- Resolution moved. The question is:

"తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించింది. ఈ సర్వే రాష్ట్రంలోని వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి మరియు రాజకీయ స్థితిగతులను వెలుగులోకి తెచ్చింది. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులు (BC), షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST) మరియు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంది.

రాష్ట్రంలోని వివిధ కులాల మధ్య వెలువడిన అసమానతలను తగ్గించడానికి అనుకూల విధానాలు మరియు అఫెర్మేటివ్ పాలసీలను రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉంది. దేశ స్వాతంత్ర్యం నాటి నుంచి ఎదురు చూస్తున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి ఆచరించడం ఆదర్శనీయం.

దేశంలోని వివిధ కులాల సంబంధిత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, తెలంగాణలో నిర్వహించిన విధంగానే దేశ వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వేను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ తీర్మానించింది."

Those who are for the Resolution, Please say 'Aye',

Those who are against, Please say 'No',

'Ayes' have it,'Ayes have it'.

The Resolution is unanimously adopted.

*****

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలోని ప్రత్యేక వర్గాల ఉపవర్గీకరణ–డా. జస్టిస్ షమీమ్ అక్తర్ (ఏక సభ్య కమిషన్) కమిషన్‌పై గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటన :

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి – పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు మరియు ఇతర కేటాయించబడని శాఖలు):- అధ్యక్షా, ఇది అత్యంత కీలకమైన కొన్ని దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య. ఈ సమస్యకు సుప్రీమ్‌కోర్టు తీర్పు ద్వారా తెలంగాణ ప్రభుత్వం శాశ్వతమైన పరిష్కారం చూపించాలనుకుంటుంది. సభ్యులందరూ సహకరించి ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు సంబంధించిన ప్రకటనను, ఈ ప్రకటన తర్వాత ప్రభుత్వం చేపట్టబోయే చర్యలను సమర్థించవలసిందిగా కోరుకుంటూ, తమరి అనుమతితో తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలోని ప్రత్యేక వర్గాల ఉపవర్గీకరణ – డా. జస్టిస్ షమీమ్ అక్తర్ (ఏక సభ్య కమిషన్) కమిషన్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ప్రకటన చేస్తున్నాను.

ఎస్సీ కులాల ఉప వర్గీకరణపై గౌరవ సుప్రీంకోర్టు భారత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు దేశంలోనే మిగతా రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్సీ రిజర్వ్‌డ్ కేటగిరిలో ఉప వర్గీకరణపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ దవిందర్‌సింగ్ అండ్ అదర్స్ (సివిల్ అప్పీల్ నెం.2017/2011 తేది.01.08.2024) కేసులో తీర్పు వెలువడింది.

6.10
సా.

అదే రోజున.. 2024 ఆగస్ట్ 1వ తేదీన ఇదే శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటన చేసింది.

ఎస్సీల వర్గీకరణ అమలు చేసే బాధ్యతను మా మిత్రులు, మా మంత్రి వర్గ సహచరులు.. మేమందరం తీసుకుంటామని అదే రోజున ఎస్సీ సోదరులకు మాట ఇచ్చాం. ఈ ప్రక్రియలో భాగంగా న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పటి నుంచే కార్యాచరణ చర్యలు చేపట్టింది.

గౌరవ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అధ్యయనం చేయటం, ఈ తీర్పుతో ముడిపడి ఉన్న వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించి ముందుకు వెళ్లే మార్గాలను సూచించటంతో పాటు అవసరమైన సిఫారసులు చేయాలని కోరుతూ 2024 సెప్టెంబర్ 12వ తేదీన నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అధ్యక్షతన మంత్రులు శ్రీ దామోదర రాజనర్సింహ, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ సీతక్క, ఎంపీ శ్రీ మల్లు రవి సభ్యులుగా కమిటీని నియమించింది. కమిటీ పలు దఫాలుగా సమావేశమై విస్తృతంగా చర్చలు జరిపింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఎస్సీల ఉప కులాల వర్గీకరణ అమలు తీరును అధ్యయనం చేసేందుకు సీనియర్ అధికారుల బృందాన్ని పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలకు పంపించింది. సుప్రీంకోర్టు తీర్పు అమలుకు అనుసరించాల్సిన విధానాలపై రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి, రాష్ట్ర అడ్వకేట్ జనరల్ నుంచి న్యాయ సలహాను స్వీకరించింది. విస్తృత సమావేశాలు, సంప్రదింపుల అనంతరం వర్గీకరణపై లోతైన అధ్యయనం కోసం ఏకసభ్య న్యాయ కమిషన్ వేయాలని కమిటీ సిఫారసు చేసింది.

కమిటీ సిఫారసు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 11వ తేదీన డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌గారి అధ్వర్యంలో ఏక సభ్య న్యాయ కమిషన్‌ను (జీవో సెం 8)

ఏర్పాటు చేసింది. 60 రోజుల వ్యవధిలో కమిషన్ తమ నివేదికను అందించాలని అందులో నిర్దేశించింది. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి కానందున 2025 జనవరి 11 వ తేదీన మరో 30 రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఈ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది.

కమిషన్ విధి విధానాలు

- తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ కులాలు, ఉప కులాల హేతుబద్ధమైన వర్గీకరణకు అందుబాటులో ఉన్న జనాభా గణన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలి.
- ఎస్సీల్లోని వివిధ ఉప సమూహాల మధ్య ఉన్న అంతరాలను గుర్తించేందుకు సమగ్ర అధ్యయనాలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల్లో తగినంత ప్రాతినిధ్యం లేకపోవడంపై దృష్టి పెట్టాలి.
- ఎస్సీల్లోని ఉప సమూహాల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా వెనుకబాటుతనానికి సంబంధించిన వివిధ కోణాలను పరిశీలించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ కులాల ఉప వర్గీకరణను సమర్థవంతంగా అమలుచేసే విధానాన్ని గుర్తించాలి.

➢ రిజర్వేషన్ ప్రయోజనాలను షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉప సమూహాలకు పంపిణీ చేసేందుకు చేపట్టాల్సిన ఇతర చర్యలను సూచించాలి.

2024 నవంబర్ 11వ తేదీన విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించింది. 13.11.2024న కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ రూల్స్ 1968లోని 4(1) (బి) కింద నోటిఫికేషన్ జారీ చేసింది. కమిషన్‌కు అప్పగించిన విధి విధానాల ప్రకారం ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించింది. 2024 డిసెంబర్ 4 నుంచి, 2025 జనవరి 3 వ తేదీ వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కమిషన్ పర్యటించింది. మెదక్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్.. పది పూర్వ జిల్లాలను సందర్శించి ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించింది. ప్రజల అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకుంది. కొన్ని జిల్లాల్లో ఎస్సీ ఆవాసాలను సందర్శించింది.

ఈ పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 4750 విజ్ఞప్తులను కమిషన్ స్వీకరించింది. వీటితో పాటు కొందరు వ్యక్తిగతంగా అర్జీలు అందించారు. కొందరు హైదరాబాద్‌లోని విచారణ కమిషన్ కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపించారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా మొత్తం 8681 విజ్ఞాపనలను కమిషన్ అందుకుంది.

వీటితో పాటు ఎస్సీల (59 కులాలు) జనాభా, అక్షరాస్యత, ఉపాధి, విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక సహాయం మరియు రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన డేటాను అన్ని ప్రభుత్వ విభాగాలు, గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి విచారణ కమిషన్ సేకరించింది.

వీటన్నింటితో పాటు వివిధ సంస్థలు, సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను, అన్ని విభాగాల నుంచి అందిన సమాచారాన్ని కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించి తమ నివేదికను తయారు చేసింది. కేవలం 82 రోజుల వ్యవధిలో ఫిబ్రవరి 3వ తేదీన కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

కమిషన్ సమర్పించిన 199 పేజీల నివేదికలో ఎస్సీల్లోని 59 కులాలపై వివరణాత్మక చర్చను పొందుపరిచింది.

కమిషన్ ప్రధాన సిఫారసులు:

1. ఎస్సీలకు చెందిన 59 కులాలను I, II, III మూడు గ్రూపులుగా విభజించాలని కమిషన్ సిఫారసు చేసింది. (గ్రూపుల వారీగా ఎస్సీ కులాల పూర్తి వివరాలు అనెక్జర్‌లో పొందుపరచనైనది)

కేటగిరీ	గ్రూప్ పేరు	కులాల సంఖ్య	జనాభా శాతం (2011 జన గణన ప్రకారం)	సిఫారసు చేసిన రిజర్వేషన్ శాతం
గ్రూప్ - I	సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యా పరంగా అత్యంత వెనుకబడిన/ పట్టించుకోని షెడ్యూల్డ్ కులాలు	15	3.288	1
గ్రూప్ – II	మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డ్ కులాలు	18	62.748	9
గ్రూప్ – III	మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలు	26	33.963	5
మొత్తం		**59**	**100**	**15**

2. ఉద్యోగ ఖాళీలను క్రమబద్ధంగా మరియు సమాన పద్ధతిలో భర్తీ చేయడానికి కమిషన్ ప్రిఫరెన్షియల్ మోడల్‌ను ప్రతిపాదించింది. గ్రూప్- I లో నోటిఫై చేయబడిన మరియు భర్తీ చేయని ఖాళీలను తదుపరి ప్రాధాన్యత గ్రూప్ అంటే గ్రూప్- II ద్వారా భర్తీ చేయాలి. గ్రూప్- II లో భర్తీ చేయని ఖాళీలను గ్రూప్-III ద్వారా భర్తీ చేయాలి. అన్ని గ్రూపులలో తగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే భర్తీ చేయని ఖాళీలను క్యారీ ఫార్వర్డ్ చేయాలి.

3. ఎస్సీ కులాలకు రోస్టర్ పాయింట్లను కమిషన్ ఈ విధంగా సిఫారసు చేసింది.

గ్రూప్ పేరు	ప్రతిపాదిత రోస్టర్ పాయింట్లు
గ్రూప్- I	7
గ్రూప్- II	2,16,27,47,52,66,72,87,97
గ్రూప్- III	22,41,62,77,91

4. క్రీమీ లేయర్ ప్రవేశపెట్టాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పీ ఛైర్‌పర్సన్లు, మేయర్లు తదితర ప్రజా ప్రతినిధులతో పాటు గ్రూప్ I సర్వీసుల్లో ఉన్న వారిని, ఇలాంటి స్థానాల్లో ఉన్న వారిని క్రీమీ లేయర్‌గా పరిగణించాలని సూచించింది. ఈ వ్యక్తుల రెండో తరం రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందకుండా మినహాయించేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నేతృత్వంలోని ఏక సభ్య న్యాయ కమిషన్ ఇచ్చిన సిఫారసులను పరిశీలించిన ప్రభుత్వం పైన పేర్కొన్న వాటిలో 1, 2 మరియు 3 సిఫారసులను ఆమోదించింది. రిజర్వేషన్ల పరిధి నుండి క్రీమీ లేయర్‌ను మినహాయించడానికి సంబంధించిన 4వ నంబర్ సిఫారసును తిరస్కరించింది.

అంటే అధ్యక్షా, క్రీమీలేయర్ విధానాన్ని రిజర్వేషన్లలో ప్రవేశపెట్టండని ఏదైతే కమిషన్ సూచన చేసిందో, ఆ క్రీమీలేయర్ విధానాన్ని మంత్రివర్గ ఉపసంఘం రికమెండేషన్ మేరకు మంత్రివర్గం తిరస్కరించింది. ఈ విషయాన్ని సభ ద్వారా సమాజానికి అందరికి కూడా నేను చెప్పదలచుకున్నాను.

అదేవిధంగా ఎస్సీ వర్గీకరణకు కమిషన్ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఎస్సీ కులాల వర్గీకరణకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి మేలు జరుగుతుందని మా ప్రభుత్వం ఆశిస్తుంది.

దీనికి సంబంధించిన అనుబంధ వివరాలు, ఉప కులాలు ఏ, ఏ గ్రూపులలో వచ్చాయనే వివరాలు డాక్యుమెంట్ రూపంలో పెట్టడం జరిగింది. సభ్యులందరూ కూడా దీనిని చూసుకోవచ్చు. పూర్తి వివరాలను టేబుల్ చేయడం జరిగింది.

అనుబంధం

కేటగిరి	గ్రూప్ పేరు	కులాల సంఖ్య	జనాభాలో శాతం (2011 జనాభా లెక్కల ప్రకారం)	సిఫారసు చేసిన రిజర్వేషన్ శాతం
గ్రూప్ - I	సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన/ పట్టించుకోని షెడ్యూల్డ్ కులాలు	15	3.288	1
గ్రూప్ - II	మధ్యస్తంగా లబ్ధి పొందిన షెడ్యూల్డ్ కులాలు	18	62.748	9
గ్రూప్ - III	మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలు	26	33.963	5
మొత్తం		59	100	15

గ్రూప్ - I				
వరుస సంఖ్య	కులం	కులం పేరు	జనాభా	మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం
1	8	బావురి	127	0.002
2	9	బేడా (బుడ్గ) జంగం	1,11,710	2.141
3	12	చచాటి	125	0.002
4	17	డక్కల్, డొక్కల్వార్	2558	0.049
5	27	జగ్గలి	2579	0.049
6	29	కొలుపులవాండ్లు, పంబాడ, పంబండ, పంబాలా	931	0.018
7	42	మాంగ్	13260	0.254
8	43	మాంగ్ గరోడి	1392	0.027
9	44	మన్నె	29656	0.568
10	45	మష్తి	1246	0.024
11	46	మాతంగి	704	0.013
12	47	మెహతర్	6973	0.134
13	49	ముండాల	212	0.004
14	55	సంబన్	108	0.002
15	56	సప్రు	44	0.001
మొత్తం			171625	3.288

గ్రూప్ - II				
వరుస సంఖ్య	కులం	కులం పేరు	జనాభా	మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం
1	5	అరుంధతీయ	107	0.002
2	10	బైండ్ల	13082	0.251
3	14	చమర్, మోచి, ముచి, చమర్-రవిదాస్, చమర్-రోహిదాస్	17068	0.327
4	15	చంబర్	632	0.012
5	16	చండాల	64	0.001
6	18	దండాసి	86	0.002
7	20	డోమ్, డోంబరా, పైడి, పానో	1926	0.037
8	21	ఎల్లమ్మల్వార్, ఎల్లమ్మలవాండ్లు	504	0.010
9	23	గోదారి	208	0.004
10	28	జాంబువులు	108	0.002
11	31	మాదిగ	3233642	61.967
12	32	మాదిగ దాసు, మష్తీన్	1663	0.032
13	51	పామిడి	51	0.001
14	52	పంచమ, పరియ	63	0.001
15	54	సమగర	1046	0.020
16	57	సింధొల్లు (చిందోల్లు)	3872	0.074
17	58	యాటల	163	0.003
18	59	వల్లువన్	92	0.002
మొత్తం			**3274377**	**62.748**

గ్రూప్ – III				
వరుస సంఖ్య	కులం	కులం పేరు	జనాభా	మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం
1	1	ఆది ఆంధ్ర	2289	0.044
2	2	ఆది ద్రావిడ	651	0.012
3	3	అనాముక్	17	0.0003
4	4	అరే మాల	1992	0.038
5	6	అర్వ మాల	8398	0.161
6	7	బారికి	83	0.002
7	11	బ్యాగర, బ్యాగరి	9672	0.185
8	13	చలవాది	160	0.003
9	19	ఢోర్	2146	0.041
10	22	ఘాసి, హడ్డి, రెల్లి, చాచండి	84	0.002
11	24	గోసంగి	23351	0.447
12	25	హోలెయా	358	0.007
13	26	హోలెయ దాసరి	8482	0.163
14	30	మాదాసి కురువ, మదారి కురువ	3707	0.071
15	33	మహర్	31938	0.612
16	34	మాల, మాల అయ్యవార్	1527143	29.265
17	35	మాల దాసరి	6630	0.139
18	36	మాల దాసు	925	0.018
19	37	మాల హన్నాయ్	37	0.001
20	38	మాలజంగం	3187	0.061
21	39	మాల మస్తీ	108	0.002
22	40	మాలసాలే, నేతకాని	133072	2.550
23	41	మాల సన్యాసి	162	0.003
24	48	మిత అయ్యల్వార్	3118	0.060
25	50	పాకీ, మోటీ, తోటీ	947	0.018
26	53	రెల్లి	3025	0.058
మొత్తం			1771682	33.963

6.20 సా. అధ్యక్షా, తమరికి తెలుసు. ఈ సభలో ఉన్నటువంటి దాదాపుగా ప్రతీ సభ్యుడికీ తెలుసు. దాదాపుగా 3 దశాబ్దాలకుపైగా ఈ సమాజంలో అణగారిన అట్టడుగువర్గాలైన దళితులు, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారు. ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. చాలా మంది తమ విలువైన మొత్తం జీవితాన్నే ఇందులో పణంగా పెట్టి కొట్లాడుతున్నారు.

గతంలో కొంతకాలం అమలు జరిగినా ఆ తరువాత న్యాయపరమైన ప్రక్రియతో ఈ అంశాలన్నీ కూడా మొత్తం కోర్టు పరిధిలోకెళ్ళి వాయిదా పడింది, రద్దయిపోయింది. ఆ తరువాత జరిగిన పరిణామ క్రమాలలో సుప్రీమ్ కోర్టు వరకు ఈ కేసు వెళ్ళి, ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన డైరెక్షన్స్ మేరకు ఈరోజు, ఈ శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకురావాలని మన రాష్ట్రప్రభుత్వం మొట్టమొదటగా ప్రయత్నం చేసింది.

అధ్యక్షా, మీకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ ఈరోజు మహాత్మాగాంధీ గారి నుండి మొదలు పెడితే, ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి నేతృత్వంలో..., రాజ్యాంగానికి సంబంధించిన డ్రాఫ్టింగ్ కమిటీకి వారిని ఛైర్మన్‌గా నియమించి, ఆనాటి నుంచి ఈనాటి వరకు దళితుల కోసం, గిరిజనుల కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడిన విషయం మీకందరికీ తెలుసు. జాతీయస్థాయి అధ్యక్షులను, దామోదరం సంజీవయ్య లాంటి వాళ్ళను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిని చేయడమే కాదు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేయడమే కాదు, రాష్ట్రపతులుగా, లోక్‌సభకు స్పీకర్‌లుగా, వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, వివిధ రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులుగా.... ఆనాటి నుండి ఈనాటి వరకు దళితుల పట్ల అపారమైన ప్రేమను, వారికి అపారమైన అవకాశాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చుకుంటూ వచ్చింది.

ఆనాడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సభలో, 2004లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్సార్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, రాజ్యాంగసవరణ చేపట్టాలని శాసనసభలో తీర్మానం చేయడం జరిగింది. ఇదే సభలో, ఇదే స్థానంలో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, రాజ్యాంగ సవరణకు కూడా ఈ సభ ద్వారానే మనం తీర్మానం చేసి పంపించడం జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు దాదాపుగా 20 సంవత్సరాలు ఎన్నో ఒడుదొడుకులను ఈ సమస్య ఎదుర్కొంటూ వచ్చింది. అందుకే, ఈరోజు నా జీవితంలో...., నేను ఇరవైసంవత్సరాల నుంచి ప్రజా జీవితంలో ఉన్నాను. ఈ 20 సంవత్సరాలలో నాకు నిజంగా ఏదైనా ఆత్మసంతృప్తిని కలిగించేది, నిజంగా నా జీవితకాలంలో, ప్రజా జీవితంలో నేను చేయగలిగిన గొప్ప పని ఏదైనా ఉంది అనంటే, ఈరోజు ఈ వర్గీరకణను అమలు చేయడం ద్వారా...,

(సభలో హర్షాతిరేకాలు)

అదేవిధంగా, బలహీనవర్గాలకు సంబంధించిన కులగణన, వాళ్ళయొక్కసామాజిక, ఆర్థిక సర్వేను చేయడం ద్వారా, ఒక ప్రజాప్రతినిధిగా నా రాజకీయ జీవితానికి ఒక పరిపూర్ణత వచ్చిందని నేను ఈరోజు భావిస్తున్నాను.

(సభలో హర్షాతిరేకాలు)

అధ్యక్షా, ఇదేదో సాంకేతికంగా.., ట్రాన్సాక్షనల్ రిలేషన్‌గానో, లేకపోతే ఇంకేదో యాంత్రికంగానో ఈ వ్యవహారాన్ని చేయలేదు. మానసికంగా ఎంతో ఆలోచన చేసి, ఒక ప్రజాప్రతినిధికి జీవితకాలంలో.... కొంతమందికి అవకాశాలు రావు. చాలామంది ముఖ్యమంత్రులున్నారు. తెలంగాణ రాష్ట్రానికి నాకంటే ముందున్నటువంటి వారుగానీ, ఉమ్మడి రాష్ట్రంలో దాదాపుగా 16 సార్లు ముఖ్యమంత్రులుగా ఉన్నవాళ్ళకు గానీ రానటువంటి అవకాశం, ఈరోజు తమరి ద్వారా నాకు, ఈ అవకాశం వచ్చింది.

(సభలో హర్షాతిరేకాలు)

నిజంగా నా రాజకీయ జీవితంలో ఏరోజైనా నాకోసం నేను గుర్తు పెట్టుకునేది గానీ, నాకోసం ఒక పేజీ ఏదైనా రాసుకోవాల్సి వస్తే, ఈ రోజును..., "ఫిబ్రవరి 4, 2025' ను నేను తప్పకుండా పొందుపరచుకుంటానని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

(సభలో హర్షాతిరేకాలు)

అధ్యక్షా, ఈ వర్గాలను ఎంతసేపూ చాలా రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూసినాయి తప్ప, వారి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలనే ఆలోచన చేయలేదు. అందుకే ఈరోజు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించడం ద్వారా సమాజంలో దశాబ్దాలుగా, తరతరాలుగా నిర్లక్ష్యానికి లోనై, దోపిడికి గురై ఈ సమాజం మాపట్ల ఈ విధంగానే ఉంటుందని, సమాజం మీద విశ్వాసం కోల్పోయే సందర్భంలో సంపూర్ణమైన విశ్వాసాన్ని ఈ సమాజంపైన, మా కాంగ్రెస్ పార్టీపైన, మా ప్రభుత్వం మీద వాళ్ళకు కల్పించడానికి ఈ అవకాశం నాకు వచ్చింది. దీన్ని అమలు చేసే బాధ్యత ఈరోజు మా ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ ప్రక్రియలో చాలా లోతైన విషయాలున్నాయి. వాటన్నింటినీ విశ్లేషించాం. వీటన్నింటినీ పరిష్కరించాలన్న ఆలోచనతోటి మా మంత్రివర్గ సహచరులు, వాళ్ళందరూ కూడా..., పెద్దలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు, అన్న దామోదర రాజనరసింహ గారిని, మా సహచర ఎమ్మెల్యేలందరినీ సుప్రీమ్ కోర్టులో కేసున్నప్పుడు దామోదర రాజనరసింహ గారి నేతృత్వంలో ఢిల్లీకి పంపించి, సుప్రీమ్ కోర్టులో న్యాయ ఉద్ధండులను, పంజాబ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియాలో ఉన్న కేసులు, వీటన్నింటినీ కూడా మేము న్యాయ నిపుణులను పెట్టి, అక్కడ వాదింపజేసి ఈ సమస్యకు ఒక పరిష్కారాన్ని చూపించాలనుకున్నాం.

అందుకే, సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మరుక్షణమే, ఇదే సభలో ఇక్కడే నిలబడి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని మా ప్రభుత్వం చూపిస్తుంది, మాకు చిత్తశుద్ధి ఉంది అని చెప్పాము. ఈరోజు దామోదర రాజనరసింహ గారినీ, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారినీ, పొన్నం ప్రభాకర్ గారిని, మా అక్క సీతక్కను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అతి తక్కువ సమయంలో అత్యంత సంక్లిష్టమైన సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించే విధంగా ఈరోజు ప్రవేశపెట్టిన బీసీ కులగణన కావచ్చు, లేకపోతే మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కావచ్చు... చరిత్రలో నిలిచిపోయే అంశాలు అధ్యక్షా. ఇలాంటి చరిత్రలో నిలిచిపోయే అంశాలను మంత్రివర్గ ఉపసంఘంగా వాళ్ళు బాధ్యతను నిర్వహించడం, వాళ్ళు ఇచ్చిన తీర్మానాలను, వాళ్ళిచ్చిన ప్రతిపాదనలను మంత్రివర్గంలో పెట్టి, ఆమోదించడం, సభానాయకుడిగా నా జీవితానికి ఒక పరిపూర్ణత వచ్చింది అని ఈరోజు నేను భావిస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, ఈరోజు మీరూ ఆలోచన చేయండి. వాళ్ళ కోసం ప్రభుత్వాలు, వాళ్ళను ఆదుకోవడానికి ప్రభుత్వాలు ముందుకు రాకపోతే, ప్రభుత్వాల మీదే విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఈరోజు ఉంది అధ్యక్షా. అందుకే, ఈరోజు ఈ మాదిగ, మాదిగ ఉపకులాలకు సంబంధించిన కేటగరైజేషన్ విషయంలో అందరూ సహకరించాలి, ఈరోజు ఆయా దామాషా ప్రకారం, వాళ్ళ ఆర్థికస్థితిగతుల ప్రకారం, రిజర్వేషన్ల విషయంలో కమిషన్ రికమెండేషన్స్ ఇచ్చింది. ఈ రికమెండేషన్స్ అన్నింటినీ కూడా ఆమోదించాల్సిన అవసరం ఈరోజు ఉంది. అందుకే, ఈ సభలో దీనిమీద నాకు తెలిసి, ఏ పార్టీకి కూడా , ఏ సభ్యుడికీ కూడా దీనిపట్ల అభ్యంతరం ఉంటుందని నేననుకోవడం లేదు. ఎందుకంటే, చాలా నిశితంగా గమనించి జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన రికమెండేషన్స్‌ని ఈరోజు సభలో పెట్టాం. అందుకే, ఈరోజు మనం దేశంలోనే ఈ విషయంలో ఆదర్శంగా నిలబడదలచుకున్నాం.

అందుకే, శ్రీ రాహుల్‌గాంధీ గారు నిన్న పార్లమెంటులో కులగణన మీద గానీ, ఈ ఎస్సీ కేటగరైజేషన్ మీద గానీ, వారికున్న చిత్తశుద్ధి, వారిచ్చిన డైరెక్షన్, వారిచ్చిన సూచనను...., ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మల్లిఖార్జున ఖర్గే గారున్నారు. ఒక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వారు. ఒక బ్లాక్ కాంగ్రెస్ స్థాయి నుండి ఏఐసిసి అధ్యక్షుడిగా ఒక దళితబిడ్డ కాగలిగాడంటే, ఆనాటి హైదరాబాద్ ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించినటువంటి మనవాడు, మనం గొప్పగా మనవాడని చెప్పుకునే మల్లిఖార్జున ఖర్గే గారు ఈరోజు ఏఐసిసి అధ్యక్షుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారనంటే ఈరోజు కాంగ్రెస్ పార్టీ వల్లనే అది సాధ్యమయ్యింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో ఈ నియామకం ద్వారా ఈరోజు నిరూపితమయ్యింది. అందుకే మల్లిఖార్జున ఖర్గేగారి నేతృత్వంలో నడుస్తున్నటువంటి ఈ పార్టీ, లోక్‌సభలో లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఉన్న రాహుల్‌గాంధీ గారి డైరెక్షన్‌లో ఈరోజు మా పార్టీ, మా మంత్రివర్గం అంతా పనిచేస్తున్నాం. మంత్రివర్గ సభానాయకుడిగా ఈరోజు ఇది తు.చ. తప్పకుండా అమలుచేస్తాం. దీనికి సంపూర్ణంగా ఈ సభలో ఉండే సభ్యులందరూ పూర్తిగా సహకరించండి.

ఇలాంటి సామాజిక సమస్య..., ఎన్నో రోజులుగా జటిలంగా మారిన ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ సభ మొత్తం సహకరించుకుని ముందుకు వెళ్తే, మిగతా రాష్ట్రాలను మనం ఆదర్శంగా నిలబడే అవకాశం ఉంటుంది. ఒకనాడు ఇదే సభలో నేను, సండ్ర వెంకటవీరయ్య గారు, సంపత్‌కుమార్ గారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే, ఆనాడు సభానాయకుడు, ఆనాటి ప్రభుత్వం మమ్మల్ని ఈ సభ నుంచి బహిష్కరించింది. కానీ, ఈ సభలో మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినందుకు ఈ సభలో నుండి బహిష్కరించబడ్డ నేను ఈరోజు సభానాయకుడిగా ఇక్కడ ఉండి, దీనిని అమలు చేయడానికి ప్రతిపాదనలను ప్రవేశపెట్టడమంటే...

(సభలో హర్షాతిరేకాలు)

రాజకీయము, ప్రజాస్వామ్యము..., డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు మనకిచ్చిన రాజ్యాంగం ఎంత గొప్పదో ఈరోజు

మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే 'రంగుల గోడలు, అద్దాల మేడలు అభివృద్ధి కాదు, నిజమైన పేదవాడికి, చివరివాడికి సంక్షేమ పథకాలు చేరినప్పుడే, ప్రభుత్వం యొక్క విధివిధానాలు అందినప్పుడే అభివృద్ధి జరిగినట్టు' అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు ఏదైతే చెప్పారో, ఆ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ ప్రతిపాదనను అందరూ మనస్ఫూర్తిగా ఆమోదించి, ఈ ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిందిగా కోరుకుంటూ, మీ అందరి దగ్గరా సెలవు తీసుకుంటున్న అధ్యక్షా.

(సభలో హర్షాతిరేకాలు)

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనరసింహ గారు..

6.30 సా.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ(గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు):- అధ్యక్ష, ఈనాడు మా నాయకుడు.. సభా నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో One Man Commissionపైన statement ఇస్తూ, దళిత సమాజంపై వారికున్న commitment, శ్రద్ధ, దార్శనికత్వాన్ని తెలంగాణ దళితులు ఎవ్వరూ మరువలేరు. ఇదొక చారిత్రక దినం. The day of social justice.

(హర్షధ్వానాలు)

30,40 సంవత్సరాల కల ఈరోజు సంపూర్ణంగా సాకారం కాబోతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారికి, మరియు మా సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి, సహచర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి, పొన్నం ప్రభాకర్‌గారికి, సీతక్కగారికి, ఎం.పి.మల్లు రవిగారికి జాతి తరఫున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

(ఈ సమయంలో గౌరవ ప్యానల్ స్పీకర్ – శ్రీ నేనావత్ బాలూ నాయక్ అధ్యక్ష స్థానం వహించారు)

1885 నుండి 2025 వరకు కాంగ్రెస్ పార్టీకి ఒక గొప్ప చరిత్ర ఉంది. Congress Party always stood for social justice. అందులో మన రిజర్వేషన్స్ వచ్చి 75,76 సంవత్సరాలైనా ఏవో అసమానతలు, అభద్రత, ఆందోళన కొన్ని వర్గాలకు కలుగుతోంది, కొనసాగుతోంది. మాకు వర్గీకరణ కావాలనేది ఒక తపన, ఒక ఆకాంక్ష, ఒక కల. I want to make one thing very clear అధ్యక్షా. మా నాయకుడు, మా ప్రభుత్వం ఏ వర్గానికి వ్యతిరేకం కాదు. We are for social justice. మనం ఒక్కసారి బాబా సాహెబ్ అంబేద్కర్ కోట్స్ మనం వింటే మనకు అర్థం అవుతుంది. Equal opportunities and Equal Rights, అదే విధంగా, చాలా గొప్ప కోట్ బాబా సాహెబ్‌ది. Be educated, be organized and be ready for agitation. విద్యావంతులు కావాలి, నీలో మార్పు రావాలి, సమూలంగా ముందుకు పోవాలి, అవసరమైతే పోరాటం చేయాలి. ఇది బాబా సాహెబ్ ఇచ్చిన స్ఫూర్తి. ఈ స్ఫూర్తి యావత్ భారత సమాజానికి, ప్రపంచానికి ఒక ఆదర్శం. సమాజంలో అసమానతలు పెరగకూడదు. అసమానతలు పెరిగితే అభద్రత, అసహనం, ఆందోళన కూడా పెరుగుతాయి. ప్రతి ఒక్కరికి విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక రంగాలలో సమాన అవకాశాలు ఉండాలి. Education, Employment, Economic Empowerment and Social Equality.

నేను సబ్జెక్టులోకి డెప్త్‌గా పోకముందు అధ్యక్షా... నేను కొద్దిగ చరిత్ర చదివాను. ప్రధానంగా భారతదేశ చరిత్ర, గత రెండు వేల సంవత్సరాల చరిత్ర. చరిత్రలో ఆనాటి సాంప్రదాయాలు, నమ్మకాలు, విశ్వాసాలు, రాను రాను ఒక చతుర్వర్ణ సిస్టం, ఆ తరువాత ప్రపంచంలో వివక్ష ఉండేది. Racial discrimination, slavery ఉండే. కానీ, అన్నింటిలో బాధాకరమైన విషయం ఏమిటంటే, it is the only society in the entire world, which practised untouchability, because I hailed from that community. ఆ బాధ, ఆ అవమానం నాకు బాగా తెలుసు. ఎంత చదువుకున్నా, ఎంత నిబద్ధతతో ఉన్నా, ఎంత స్ఫూర్తిని తీసుకున్నా, మహనీయులు గాంధీజీ, అంబేద్కర్, అయినా .. ఏదో ఒక జాగల వివక్ష తప్పదు. మనిషి ఆత్మగౌరవంతో బ్రతకాలనుకుంటాడు. The most important character in an individual is self respect నేర్చుకున్నది బాబా

సాహెబ్ ద్వారా. ఈ వివక్షను, అస్పృశ్యతను వ్యతిరేకించింది గాంధీ, బాబా సాహెబ్. విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో సమానత్వం కోసం రిజర్వేషన్ కల్పించాలనే గొప్ప ఆలోచన బాబా సాహెబ్ గారిది. రాజ్యాంగంలో వివిధ ఆర్టికల్స్ ద్వారా విద్య, ఉద్యోగ చట్ట సభల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌కు చట్ట భద్రత కల్పించారు. ప్రత్యేకంగా భారత సమాజంలో, రాజకీయాలలో social justiceకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ చాలా పెద్ద పాత్ర పోషించింది. మనకు స్ఫూర్తి దాత బాబా సాహెబ్ అయితే, బాబు జగ్జీవన్ రామ్ ఒక రక్షణ మంత్రి, వ్యవసాయ శాఖామంత్రి, రైల్వే మంత్రి, ఉప ప్రధాని మన రాష్ట్ర, మన తెలుగు బిడ్డ, దామోదరం సంజీవయ్యగారు ఆనాడు 50, 60 సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఒక దళిత బిడ్డ. ఇది కాంగ్రెస్ చరిత్ర అధ్యక్ష.

(హర్షధ్వానాలు)

ఈనాడు మళ్ళీ ఇదే అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్షనాయకుడు బ్లాక్ కాంగ్రెస్ నుంచి ఎదిగి ఈరోజు AICC అధ్యక్షుడు ఒక దళితుడు అయిండంటే, అది కేవలం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అధ్యక్షా.

ఇక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్... ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు చరిత్రలో ఫ్యూడలిస్టిక్ సొసైటీ, అలాంటి ఫ్యూడలిస్టిక్ సొసైటీ 1956లో తెలుగు రాష్ట్రం(ఆంధ్రప్రదేశ్) గా ఏర్పడింది. 70వ దశకంలో, 80వ దశకంలో ఆనాడు ఇంద్రాగాంధీగారు భూ సంస్కరణలు చేపట్టారు. ఆ భూ సంస్కరణల ద్వారా భూ పంపిణీ, ఇండ్లస్థలాలు, ఇండ్లు, సబ్సిడీ మీద ఆర్థికసహాయం..ఇలాంటి చర్యలు, ప్రత్యేకంగా దళితులు, ఆదివాసీలపైన చొరవ చూపెట్టింది. 1950 ఆ తరువాత 40 సంవత్సరాలకు దళిత సమాజంలో దేశంలో కొన్ని రాష్ట్రాలలో అలజడి. ఈ అలజడి ఏమిటంటే అభద్రత, అసహనం, అసంతృప్తి ఈ ఆందోళనలకు దారి తీసింది. ఇందులో రిజర్వేషన్లలో కొన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుంది. సమతుల్యాన్ని పాటించాలి, అన్ని రంగాలలో సమగ్రంగా ఈ వర్గాలు అభివృద్ధి చెందాలి, అనే మొట్టమొదటి రాష్ట్రం దేశంలో పంజాబ్ రాష్ట్రం. పంజాబ్ రాష్ట్రం, తమిళనాడు రాష్ట్రం, 45 సంవత్సరాలకు.. 45 సంవత్సరాలకు తిరిగి రిజర్వేషన్లలల్లో దళితులలో ఒక అభద్రత చోటు చేసుకుంది. ఆ అభద్రతనే ఉద్యమానికి దారి తీసింది. ఒక కులానికి వ్యతిరేకం కాదు, it is not against any community, we are all a family, but somewhere what has happened to my rights... ఇది బాధాకరం. ఆనాడు మన రాష్ట్రంలో కూడా ఉద్యమం జరగడం. ఆనాటి ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయడం. కమిషన్ యొక్క సిఫార్సులు ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడం. చట్టం చేయడం. నాలుగు సంవత్సరాలు ఆ చట్టం అమలులో ఉండడం. ఆ తరువాత న్యాయస్థానం, సుప్రీం కోర్టు తిరస్కరించడం.

6.40 సా. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇదే అసెంబ్లీ తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆర్టికల్ 341 లో సవరణలు తీసుకురండి, తద్వారా ఈ వర్గాలకు న్యాయం చేయొచ్చు, ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయండి, ఆ కమిషన్ రిపోర్టును సబ్మిట్ చేయమని రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు 2007వ సంవత్సరంలో ఉషా మెహ్రా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఇది నేను చెపుతున్నది కాదు అధ్యక్షా. ఉషా మెహ్రా కమిషన్ రిపోర్టును ఒక్కసారి గౌరవ సభ్యులందరూ చదవాలి. నాలుగు సంవత్సరాలు ఎలాంటి మార్పు చెంది, ఎలా ఈ వర్గాలకు లాభం చేకూరింది అన్న దానికి ఒక ఉదాహరణ చెపుతాను అధ్యక్షా. రెల్లీ సామాజిక వర్గం.. ఒక్క ఎం.బి.బి.ఎస్ సీటు లేకుండేది. సంవత్సరానికి ఏవరేజ్‌గా ఏడు సీట్లు ఉండేవి. అదే మాదిగ కులం, దాని ఉపకులాలకు సంవత్సరానికి అడిషనల్‌గా 30 సీట్లు. రెల్లి కులానికి, ఆ సామాజిక వర్గానికి ఇంజనీరింగ్‌కి ఐదారు పాయింట్లు. మాదిగ కులానికి 18 శాతం. అంటే మెడిసిన్, ఇంజనీరింగ్, పిజిలలో గణనీయంగా అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. ఒక్కసారి ఉషా మెహరా కమిషన్ రిపోర్టు చదివితే అర్థమవుతుంది అధ్యక్షా.

ఇంతకుముందు చెప్పినట్లు, సామాజిక న్యాయానికి సమతుల్యం, అందరికీ న్యాయం, అందరికీ ఫలాలను అందించాలనే తపన కాంగ్రెస్ పార్టీది. ఆనాడు 2018వ

సంవత్సరంలో రాహుల్ గాంధీగారు హైదరాబాదు వచ్చినపుడు మేము కేటగిరైజేషన్‌కు కట్టుబడి ఉన్నామని వారు ప్రకటించారు. అదే రకంగా మొన్న ఎన్నికలకు ముందు చేవెళ్ళ డిక్లరేషన్, కాంగ్రెస్ మానిఫెస్టోలో ఈ వర్గీకరణను పొందుపరిచారు. ఆనాడు చేవెళ్ళ డిక్లరేషన్‌లో పెద్దలు ఎఐసిసి అధ్యక్షులు ఖర్గేగారు ప్రకటించారు."We stand by categorization. We are committed to categorization".

2024వ సంవత్సరం.. పంజాబ్ గవర్నమెంట్ వర్సెస్ దేవేందర్ సింగ్, ఇది ప్రొలాంగ్‌డ్ కేసు. ఈ కేసులోరాష్ట్రాల అభిప్రాయం, వాళ్ల స్టాండ్.. ఆనాడు మా ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచి సీనియర్ మోస్ట్ కౌన్సెల్‌ను ఏర్పాటు చేద్దామని చెప్పారు. మనం ఒక కులానికి వ్యతిరేకం కాదు, ఒక వర్గానికి వ్యతిరేకం కాదు కానీ న్యాయంగా, ధర్మంగా ఏ వాటా అయితే మనకు రావాలో ఆ వాటా కొరకు ఖచ్చితంగా మనం ప్రయత్నం చేద్దాము, కృషి చేద్దామని చెప్పారు. సీనియర్ కౌన్సెల్‌ను సుప్రీంకోర్టులో వాదించడానికి మనం ఏర్పాట్లు చేసుకుందాము, ఒక డెలిగేషన్ రూపంలో మీరందరూ కలిసి వెళ్ళండి, పర్యవేక్షించండి, ఏమి జరుగుతుందో చూడండి అని ముఖ్యమంత్రిగారు అన్నారు అధ్యక్షా. ఆ తరువాత సుప్రీంకోర్టు తీర్పు .. ఎస్.సి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉంది., ఏడుగురు జడ్జీలు ఉన్న రాజ్యాంగ ధర్మాసనంలో6:1. ఎస్.సి వర్గీకరణ చేసే అధికారం రాజ్యాలకు/రాష్ట్రాలకు ఉందని తీర్పునిచ్చారు. వర్గీకరణ చేసే అంశంలో ఆర్టికల్ 341 వర్తించింది. " caste can be considered as heterogeneous but not homogenous. Different castes within the SC category experience various levels of social and economic backwardness, thus cannot be treated as a single uniform class". రాజకీయ కారణాలతో నిర్ణయాలు తీసుకోకూడదు. ఎంపరికల్ డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి through a Commission. What is empirical data? క్షేత్ర స్థాయిలో అనుభవపూర్వకంగా సేకరించిన సమాచారం ఉండాలి. జనాభానే కానీ, అక్షరాస్యతనే కానీ, వృత్తే కానీ, ఉపాధే కానీ, ఆర్థికస్థితిగతులు కానీ, అన్‌కల్చరల్ ప్రాక్టీసెస్.. అన్నీ పరిగణనలోనికి తీసుకుని ఆగస్టు 1వ తేదీ, 2024వ సంవత్సరం, ఉదయం 11.30 – 12 గంటలకు సుప్రీంకోర్టు ప్రకటించిన తీర్పు తరువాత ఒక్క గంట, గంటన్నర వ్యవధిలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒక్కరోజు ఆలస్యం లేదు. ఆలోచన లేదు. ఆ కమిట్మెంట్‌ని చూడండి. ఆలోచన లేదు. Within one and a half hour time, the Hon'ble Chief Minister made a Statement on the Floor of the House that this Government is committed to social justice in the form of categorization. Then, ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయడం, పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఛైర్మన్‌గా, నేను కో–ఛైర్మన్‌గా, గౌరవ సభ్యులు మేమందరం కలిసి నాలుగైదు సమావేశాలు how to move forward? What is the way out, ఏమి చేయాలి., అధికారులకు చెప్పాము. ఏ రాష్ట్రాలు అయితే దీనిని ఇంప్లిమెంట్ చేస్తున్నాయో, ఆ రాష్ట్రాల నివేదికలు తెప్పించండి, మీరు పర్యటించి రండి అని, దానికి తోడు ఈ చర్చల తరువాత based on the essence of the Supreme Court judgment, the Sub-Committee has recommended to the Government to constitute a One Man Commission – "Commission of Enquiries", దానికి terms of reference పెట్టారు అధ్యక్షా. Terms of reference పెట్టి, దాని ప్రకారం ఎంపరికల్ డేటాని తెప్పించి సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం సబ్ కమిటీ అధ్యయనం చేయాలని సూచించింది.

ఇందులో అక్టోబర్ 10వ తేది, 2004వ సంవత్సరం రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఛైర్మన్‌గా జుడీషియల్ కమీషన్ నియామకం చేసింది. అన్ని వర్గాల నుంచి అప్పీళ్లు, దరఖాస్తులు స్వీకరించి 82 రోజుల పాటూ అధ్యయనం చేసింది. అన్ని వర్గాల నుంచి వచ్చిన సూచనలు, అప్పీళ్ళు సేకరించి 3వ తేదీన సబ్ కమిటీ తయారు చేసిన నివేదికను అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. అందులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి అధ్యక్షా. ఒకటి ఈ 59 కులాలది., ఇంతకు ముందు మా నాయకుడు చెప్పినట్లు..

6.50 సా. అధ్యక్షా ఈ 59 కులాలు, how to categorize them? అంటే basically, empirical data which is connected to backwardness and the population. ఇందులో A,B,C, the most backward communities జనాభా సుమారు 3 లక్షల 20 వేలు. 1% reservation. మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డు కులాలు, జనాభా percentage is 12%. 3.2 is the percentage. మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డు కులాల జనాభా శాతం 62.75 percent. and the recommendation quota is 9%.

ఈ A,B,C గ్రూపులల్లో మార్పులు ఎక్కడా కూడా మా ప్రభుత్వానికి సంబంధం లేదు.It is absolutely fair, it is absolutely clear. The Commission was guided by Terms of Reference and those Terms of Reference were based on the essence of the Supreme Court judgment. ఇందులో ఏ కులాలైతే తీవ్రంగా నష్టపోయాయో ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, the most backward, వాళ్లని ఒక గ్రూపు, మధ్యస్థంగా ఉన్న వాళ్లను ఒక గ్రూపు, మెరుగైన స్థితిలో ఉన్న వాళ్లను ఒక గ్రూపు, సో ఈ అలకేషన్‌తో మన కొక క్లారిటి వచ్చి, క్లియర్‌గా అర్థం కావాలి. This Government is there for social justice. This Government is not against any Community.

ఈ విషయంలో కొంత క్రానలాజికల్‌గా చెబుతాను అధ్యక్షా.

1. On 01.08.2024 - Supreme Court judgment.

2. On 01.08.2024 i.e on the same day - Statement of Hon'ble Chief Minister on the Floor of the House.

3. On 12.09.2024 - Formation of Cabinet Sub Committee.

4. On 11.10.2024 - Appointment of One Man Commission.

5. On 03.02.2025 - Sub- Committee's Report submission.

6. On 04.02.2025 - Report tabled on the Floor of the House.

This shows the commitment and the desire to do justice. మాటలు గావు, ప్రగల్భాలు కావు. We are committed. ఆ కమిట్‌మెంటుతో ముందుకు పోతున్నాము. అధ్యక్షా, I am not new to this House. Leadership లో రాజకీయ సేవా దృక్పథం ఉండాలి, నాయకుడు దార్శనికుడు కావాలి. అణగారిన వర్గాలకు, జాతులకు బాసటగా నిలవాలి. ఇవ్వాళ వాళ్లకు life time opportunity. చరిత్రలో మిగిలిపోవాలి. ఫలానా కాలంలో, ఫలానా ప్రభుత్వంలో, ఫలానా ముఖ్యమంత్రి మాకు న్యాయం జరిగింది, మమ్మల్ని ఆదుకున్నది ఆ ప్రభుత్వం అని చరిత్రలో మిగిలిపోవాలి. ఆ నాయకుడినే దార్శనికుడు అంటారు. ఈ రోజు ఆ కోవకు చెందిన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, గౌరవనీయులు రేవంత్‌రెడ్డి గారు.

ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మన గౌరవ రేవంత్‌రెడ్డి గారు,ఆనాటి గౌరవ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్యగారు, సంపత్‌కుమార్‌గారు ఆనాటి ప్రభుత్వం వారిని expel చేసింది. అంటే you need a leader with commitment; you need a leader with vision; you need a leader with humanity; మానవత్వం ఉన్న లీడర్ కావాలి. ఈ సమాజంలో మనిషి బతకాలంటే అన్నిటికంటే ముఖ్యమైనది ఆత్మగౌరవంతో బతకాలి. విద్యావంతులు కావాలి, విద్యాధికులు కావాలి. ఆర్థిక స్థిరత్వం సాధించే దిశగా కృషి చేయాలి. Again, there is something called "Pay Back to the Society". నీ మూలాలను మరువకు. నీ చరిత్రను మరువకు. నీ తాతలు, ముత్తాతలను మరువకు. తిరిగి సమాజానికి ఆ వర్గాలకు సేవ, unconditional సేవను అందించే దిశగా మనం ఎదగాలి. దానితోపాటు అన్నిటి కంటే ముఖ్యమైనది విద్య. ఉపాధి లేదా employment. ఈ సదుపాయాలన్నిటిని కల్పిస్తూ ఆర్థిక స్థిరత్వం కొద్దిగా పెరిగితే

ఈ జాతులలో పిల్లలు ఆత్మగౌరవంతో బతకాలి. The entire summary of this presentation to the Hon'ble House is that భారత సమాజానికి రెండు వేల సంవత్సరాల కుల చరిత్ర ఉంది. social discrimination, అహము, అహంకారము... కాని ఈ జాతులను కాపాడడానికి ఎవరో ఒకరు పుడతారు అధ్యక్షా. ఈ జాతులకు ఒక మార్గదర్శకం చూపడానికి ఎవరో ఒకరు వస్తారు. ఈ జాతులన్నీ అదృష్టవంతులు. ఈ ప్రభుత్వం వచ్చిన 13 మాసాలకే we are going to rewrite the history. ఎంత పారదర్శకంగా అంటే we have not given any scope to anybody to criticize us. It is a political; it is a One Man Commission report, transparent and justice with a balance.

ఆ దిశగా మా ప్రభుత్వం కృషి చేస్తున్నది అధ్యక్షా. మరొక్కసారి ఈ జాతులన్నిటి తరఫున, again I want to reiterate, ఈ వర్గీకరణ, categorization or classification is not against any community. it is not against any Community. We are a family, we are all together. But, somewhere justice has to prevail.

ఆ దిశగా మా ప్రభుత్వం, మా నాయకుడు ముందుకు పోతున్నాము. ఈ గౌరవ సభ, ఈ ప్రభుత్వానికి సహకరించాలి. రాబోయే అతి త్వరలోనే దీనికి సంబంధించిన further action ప్రభుత్వం తరఫున తీసుకుంటామనే విషయాన్ని తెలియజేస్తూ, మరొక్క సారి ఈ జాతుల తరఫున మా ముఖ్యమంత్రిగారికి, సబ్ కమిటీ ఛైర్మన్‌గారికి, మా ఉప ముఖ్యమంత్రిగారికి సభ్యులందరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

7.00 రా. **మిస్టర్ ప్యానల్ స్పీకర్**:- చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడాలని కోరుతున్నందున దయచేసి సభ్యులందరూ సమయాన్ని పాటించాలని కోరుతున్నాను. ఒక్కొక్కరు 5, 5 నిమిషాలు మాట్లాడాలని సభ్యులందరినీ కోరుతున్నాను. కె.టి. రామారావుగారూ...

శ్రీ కె.తారక రామారావు(సిరిసిల్ల):- ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పుడే 5, 5 నిమిషాలు మాట్లాడండి, చాలా మంది సభ్యులు మాట్లాడే వారున్నారనే మాటన్నారు. నిజంగానే ఇప్పుడు మా ప్రశాంత్‌రెడ్డిగారు చెప్పినట్లు ఇవ్వాళ సభ స్ఫూర్తే .. ఎవరెంతో వారికంత అన్న దాని మీద . మా సభ్యుల సంఖ్య 38. మరి 38 మందికి అనుగుణంగా మాట్లాడడానికి సమయం ఇవ్వాలి గానీ, 5 నిమిషాలు, రెండు నిమిషాలు మాట్లాడాలి అంటే.., ఎందుకంటే వారికేమో ఇష్టం వచ్చినట్లుగా సమయం ఇచ్చి, మరి ఇటువైపు ఇలా మాట్లాడితే బాగుండదు అధ్యక్షా.

సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం డా. జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నేతృత్వంలో వేసిన ఏకసభ్య కమిషన్ చేసిన సిఫార్సులను ఈ సభలో ప్రవేశపెట్టింది. ఆ సిఫార్సులకు ముందుగా కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను. ఈరోజే కాదు మొదటి నుండి ఒక ప్రజాస్వామిక ఉద్యమంగా, మలిదశ తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన పార్టీగా టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అంశంలో మొదటి నుండి కూడా చాలా స్పష్టంగా ఉన్నది. సంపూర్ణమైన మద్ధతును 2001నుండి చెబుతూనే వస్తున్నది.

ఒక అస్థిత్వ ఉద్యమానికి నాయకుడిగా, తెలంగాణ ఆకాంక్షను సంపూర్ణంగా అర్థం చేసుకున్న నాయకుడిగా, నాలుగు కోట్ల ప్రజల తరఫున కొట్లాడిన నాయకుడిగా ఆనాడు మరొక అస్థిత్వ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సోదరులు మంద కృష్ణ మాదిగ గారి గురించి మాట్లాడుకోవాలి. ఇక్కడ వర్గీకరణ గురించి మాట్లాడి కృష్ణ మాదిగ గారి గురించి మాట్లాడకపోతే అది కరెక్ట్ కాదు అధ్యక్షా. తప్పకుండా ఈ సభ మంద కృష్ణమాదిగ గారు, వారితోపాటు పోరాడి అసువులు బాసిన అమరులను తప్పకుండా మనం గుర్తు చేసుకోవాలి. ఆనాడు ఎంఆర్‌పిఎస్, టిఎంఆర్‌పిఎస్, ఇతర సంఘాలు, ప్రజా సంఘాలు, సంస్థలు, వ్యక్తులు వారు చేసిన ప్రతి పోరాటానికి కేసీఆర్‌గారు ఉద్యమ నాయకుడిగా అండగా నిలబడ్డారు. ఆ తరువాత 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగా అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం నుండి ఏదో చెప్పే ప్రయత్నం చేశారు. వర్గీకరణ

విషయంలో వారు పోరాడితే మేము అడ్డుకున్నట్లుగా చిత్రీకరించే ఒక కుయుక్తిని ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసింది. మీరు పాజిటివ్ దృక్పథంతో అడిగితే పాజిటివ్ సజెషన్స్‌ను ఇస్తాము కానీ, వాస్తవాలను మార్చలేరు ఎందుకంటే ఇది అసెంబ్లీ రికార్డ్ కాబట్టి. నవంబర్ 29, 2014లో సరిగ్గా కేసీఆర్‌గారు నిరాహార దీక్షకు కూర్చున్న 5 సంవత్సరాల తరువాత ఆరోజు దీక్షా దివస్ సందర్భంగా ఇదే శాసన సభలో గౌరవ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు ఆనాడు వర్గీకరణకు అంశానికి సంబంధించి తీర్మానాన్ని ప్రవేశపెట్టిన దానిని నేను చదివి వినిపిస్తాను. This House supports the policy of categorization of scheduled caste to ensure equitable distribution of statutory benefits as per their population and their relative backwardness and resolves to request the Government of India to bring in necessary amendment to the Constitution of India to give effect to the same అంటే అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా సరే ఎస్సీ వర్గీకరణకు నడుం బిగించండి అని ఏకగ్రీవ తీర్మానం చేసారు. తీర్మానం చేసి చేతులు దులుపుకోలేదు. ఆనాడు ముఖ్యమంత్రిగారు, నాకు తెలిసి ఉప ముఖ్యమంత్రిగా కడియం శ్రీహరి గారు ఉన్నారు, ఇద్దరూ ఆనాడు నరేంద్ర మోడీగారిని కలిసి ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇది మా ప్రభుత్వం చిత్తశుద్ధి అని ప్రధానమంత్రికి నేరుగా ఆ తీర్మానం కాపీని కూడా నేరుగా అందించిన ఘనత మా నాయకుడు కేసీఆర్ గారిది అధ్యక్షా.

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని మంత్రిగారు కూడా గుర్తుచేసుకున్నారు. I wanted to quote Dr. Baba Saheb Ambedkar. అధ్యక్షా, బాబా సాహేబ్‌గారు చెప్పిన ఒకగొప్ప మాట so long as you do not achieve social liberty, whatever freedom is provided by the law is of no avail to you అంటే ఏమిటంటే అధ్యక్షా, సామాజిక స్వేచ్ఛ అనేది నీకు లేకపోతే చట్టం ద్వారా సంక్రమించిన ఏ హక్కు అయినా, అది వ్యర్థం, నిరర్థకం అవుతుందని ఆనాడే వారు చెప్పారు. డా.బాబా సాహెబ్‌గారు చెప్పిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్‌గారి తత్వాన్ని జీర్ణించుకొని పోరాడిన పార్టీగా మేము మొదటినుండి కూడా ఈ అంశంలో ఉన్న నిజాయితీని గుర్తించి ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా, ఉద్యమ పార్టీగా ఉన్నా ఈ అంశాన్ని మేము గుర్తించాము. అందుకే కేసీఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆనాడు గాంధీభవన్ మీద ఎంఆర్‌పిఎస్ పోరాటంలో నిరసన జరిగినప్పుడు కొంత మంది అమరులైనారు. ఆనాడు వారిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోయినా, ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వారి కుటుంబాలను కూడా ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమన్న మాటను నేను గుర్తుచేస్తున్నాను.

పది సంవత్సరాల పాటు ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యి గట్టిగా వాదించి, ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, సీనియర్ మోస్ట్ కౌన్సిల్స్‌ను చాలా, చాలా ఖర్చుతో కూడుకున్న ప్రయాసతో కూడిన వ్యవహారమైనప్పటికీ, వ్యయంతో కూడిన ప్రయత్నమైనప్పటికీ నియమించి ఈ అంశంలో గట్టిగా వాదించి, చివరికి తీర్పు మొన్న వచ్చి ఉండవచ్చు కానీ, ప్రయత్నం మాత్రం ఎప్పటినుండో జరుగుతోంది. అయితే ఆ ప్రయత్నాన్ని మా ప్రభుత్వ హయాంలోనే బలంగా చేశామన్న విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు డా. జస్టిస్ షమీమ్ అక్తర్ గారు ఇచ్చిన నివేదికమొత్తాన్ని చదివారు. మేము కూడా ఇప్పుడే చదివాము. డా. జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నివేదికలో రెండు ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పారు. ఎస్సీల 59 కులాల జనాభా, అక్షరాస్యత, ఉపాధి, విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక సహాయం మరియు రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన డేటాను అన్ని ప్రభుత్వ విభాగాలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ సంస్థలు, ప్రభుత్వ రంగసంస్థల నుంచి విచారణ కమిషన్ సేకరించిందని చెప్పారు. చాలా సంతోషం. ఆ తరువాత అన్ని అధ్యయనం చేసిన తరువాత మూడు గ్రూపులుగా విభజించారని చెప్పారు. ఈ మూడు గ్రూపులుగా విభజించే క్రమంలో మీరు ఏం చెప్పారు అధ్యక్షా? సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యా పరంగా అని చెప్పారు. డా. బాబా సాహేబ్ అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా

తీసుకొని భారతదేశంలో దళిత పారిశ్రామికవేత్తలు, గిరిజన పారిశ్రామికవేత్తలు కూడా రావాలని ఫిక్కీ తరహాలో, సిఐఐ తరహాలో డిక్కీ అనే సంస్థ దళిత ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించడానికి వచ్చింది. దానికి ఈ Milind Kamble అనే వ్యక్తి అధ్యక్షుడుగా ఉంటారు. ఆయన Let us fight caste with capital అనే ఒక మాటన్నారు. అంటే షమీమ్ అక్తర్ చెప్పిన మాట పరంగా ఆలోచిస్తే కేవలం విద్యలో, ఉపాధిలో మాత్రమే కాదు ఆర్థికంగా ముందుకు పోవడానికి కూడా దళితులకు అవకాశాలు కల్పించినప్పుడే న్యాయం జరుగుతుంది అనే ఆలోచన ఉంది. బహుశా అందులోంచేనేమో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఆఫ్ కాంగ్రెస్ పార్టీ .. అందులో షమీమ్ అక్తర్ గారు చెప్పినట్లుగానే సామాజికంగా, విద్యా పరంగా కేవలం ఉపాధి పరంగా మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అధ్యక్షా, ఇది. కేసీఆర్‌గారు దళితబంధు పథకం క్రింద రూ. 10 లక్షలు ఇస్తున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయహస్తం పేరిట ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం చేస్తామని అందులో చాలా స్పష్టంగా చెప్పినందున, తప్పకుండా ఈ కమిషన్ సిఫార్సులను అమలు చేయడంతోపాటు, రాబోయే నెలలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో దానికి తగిన మొత్తంలో నిధులు కేటాయించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆర్థిక వెనుకబాటుతనం గురించి కూడా డా. షమీమ్ అక్తర్ గారి ఏకసభ్య కమిషన్ ప్రస్తావించింది. ఆరోజు ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్‌లో అంటే అన్ని కాంట్రాక్ట్‌లలో, సివిల్ వర్క్స్‌లలో ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో చెప్పారు. ఎందుకంటే let us fight caste with capital అన్నప్పుడు మరి కేవలం విద్యలో, ఉపాధిలో కాకుండా ఆర్థికంగా కూడా ముందుకు పోవాలంటే ఈ వెసులుబాటు కల్పించాలి కాబట్టి, తప్పకుండా ప్రభుత్వం ఈ 18 శాతం, 12 శాతాలను ఎస్సీ, ఎస్టీలకు ప్రొక్యూర్‌మెంట్‌లో కల్పించాలని కోరుతున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో చాలా కాంట్రాక్ట్‌లను పిలుస్తున్నందున దానిలో ఈ 18 శాతం, 12 శాతాలను ఎప్పటి నుండి అమలు చేస్తారు? ఆర్థికంగా ఎస్సీ, ఎస్టీలు కూడా ముందుకు పోవాలంటే మీ మల్లిఖార్జున ఖర్గేగారి చేత ప్రవేశపెట్టబడ్డ ఈ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఎప్పటి నుండి అమలులో తీసుకొస్తారన్న విషయాన్ని ప్రభుత్వం తెలపాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక మాట కూడా ఇక్కడ చెప్పాలి. రెండు ప్రధానమైన సామాజిక వర్గాలు ఇటు దళితుల వర్గీకరణ విషయంలో మొదటి నుండి స్వాగతిస్తున్నాము, ఈనాటి నివేదికను కూడా తప్పకుండా స్వాగతిస్తాము. కానీ, మరొకవైపు 61 శాతం ఉన్న బలహీన వర్గాలకు సంబంధించి కూడా ఈరోజే శాసన సభలో ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. మేము బలహీన వర్గాల విషయంలో ఈవేళ మా శాసన సభ్యులు 38 మందిలో బలహీన వర్గాల శాఖకు మంత్రిగా పని చేసిన కమలాకర్‌గారు, మా కే. పీ. వివేక్‌గారు, న్యాయవాది మిత్రుడు కాలేరు వెంకటేష్ గారు, మా చింతా ప్రభాకర్‌గారు బలహీన వర్గాల తరఫున మాట్లాడడానికి చాలా మంది సభ్యులు ప్రిపేర్ అయ్యారు. ఎందుకంటే సమగ్ర కుటుంబ సర్వేతో సంఖ్య తగ్గిందనే ధోరణిలో బయట ప్రజలు గగ్గోలు పెడుతున్నారు, ఇబ్బందులు పడుతున్నారు. బీసీ సంఘాలు , కాంగ్రెస్ ఎమ్మెల్సీలతో సహా అందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

7.10 రా. స్పష్టంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో వందశాతం ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీల గొంతు కోసి ఏదైతో దగా చేసిందో, 51 శాతం నుండి 5 శాతం బీసీ జనాభాను తగ్గించి చూపెట్టిన దానిని తీవ్రంగా నిరసిస్తూ, మా పార్టీ తరఫున ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తూ, బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని, దగాను నిరసిస్తూ మేమందరం వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది.)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు, మా మంత్రి దామోదర రాజనర్సింహా గారు చరిత్రకు సంబంధించి ఒక మార్పు తీసుకొస్తున్న సందర్భంలో వారు దీనికి సపోర్టు చేస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా అని చెప్పకుండా, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని..

సమాజంలో అసమానతలను తొలగించి ఈ రోజు మొత్తం పూర్తిస్థాయిలో నవసమాజాన్ని నిర్మించాలన్నదే మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం. వీరికి పేరు వస్తుందని ఏ మాట మాట్లాడకుండా, వారికి ఏం మాట్లాడాలో తెలియక మాకు సంబంధించిన మేనిఫెస్టో అంశాలు మాట్లాడారు. అసలు నిజంగా దళితులకు సంబంధించి రాబోయే కాలంలో ఆర్థిక, సామాజిక, విద్య పరంగా ఇంకా ఏ విధమైనా ఆలోచన చేస్తే బాగుంటుందని కేటీఆర్ గారు చెప్తారని అనుకున్నాను. కానీ, ఏమి చెప్పకుండా ఏ కారణం లేకుండా....., ఈ రోజు ఈ స్టేట్‌మెంట్‌పై మీరు చర్చకు అనుమితిచ్చారు. ఈ స్టేట్‌మెంట్‌పై మాట్లాడేందుకు ఒక్కరికో, ఇద్దరికో, ముగ్గురికో మీరు అనుమతించినప్పుడు, ఇది షార్ట్ డిస్కషన్ కూడా కాదు, ఆ సందర్భంలో స్పీకర్‌గా ఉన్నవారు ఆ ఛైర్‌లో కూర్చున్నప్పుడు డైరెక్షన్ ఇచ్చిన తరుణంలో దానిని కూడా వారు ప్రశ్నించి దానిపై కూడా వాకౌట్ చేసారు. ఏదో కారణంగా ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదని లక్ష్యం పెట్టుకొని ముందుకు నడుస్తున్న టీఆర్ఎస్ పార్టీకి ప్రజలే జవాబు చెబుతారని, ఇప్పటికైనా వారి ఆలోచన తీరును ప్రజలందరు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- డా. జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ నివేదికపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ సమాజంలో చిట్టచివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే దానికి సార్థకత ఉంటుందని మొట్టమొదటి నుండి మా బీజేపి పార్టీ ఆలోచన. ఈ సందర్భంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ విషయంలో దాదాపు 30 సంవత్సరాలుగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులందరికీ నివాళులు అర్పించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మందకృష్ణ మాదిగకు కూడా ఈ సభ నుండి శుభాకాంక్షలు తెలపాలని అనుకుంటున్నాను. ఏ రాజకీయ పార్టీ అయినా రకరకాలుగా మాట్లాడే ప్రయత్నం చేసినా వాస్తవాలు ఎప్పటికీ దాగవు. 30 సంవత్సరాల పోరాట సమయంలో ఉషా మెహ్రా కమిషన్ కావచ్చు, మిగతా కమిషన్ రిపోర్టులు కావచ్చు, అసెంబ్లీ తీర్మానాలు కావచ్చు, చివరికి కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వ వాదన కావచ్చు, గౌరవ సుప్రీంకోర్టు తీర్పు కారణంగా ప్రభుత్వ ఎస్సీ ఉపకులాల వర్గీకరణను అమలు చేయబోతున్నందుకు బీజేపీ పార్టీ తరఫున స్వాగతిస్తూ పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నది.

ఈ ఉపకులాల వర్గీకరణ విషయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మాట్లాడిన మాటలు ఈ సభలో ఉన్నటువంటి సభ్యులందరికీ కూడా తెలిసిన విషయమే. గౌరవ సుప్రీంకోర్టు అన్ని కోణాల నుండి ఆలోచించి ఈ సమాజంలో చిట్టచివరి వరుసలో ఉన్న వారికి ప్రభుత్వ ఫలాలు అందాలన్న గొప్ప ఆలోచనతో వచ్చిన తీర్పును ప్రభుత్వం ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకుండా పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మాములు విషయం కాదు. అనేకమైన అపోహలు కూడా వారికి వచ్చే అవకాశం ఉంది. ఏ అపోహలు వచ్చినా ప్రతి విషయాన్ని ప్రభుత్వం పారదర్శకంగా వారందరికీ చూపించాల్సిన అవసరం ఉంది. ఈ ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు బీజేపీ ఈ వర్గీకరణ పోరాటంలో అనేక సందర్భాల్లో ఆ రోజు మందకృష్ణ మాదిగ పడుతున్న ఇబ్బందిని గాని, సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం చేసిన విషయాన్ని గాని, ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు చేసిన కృషిని గాని, సుప్రీంకోర్టు తీర్పు కన్న ముందు జరిగిన అనేక విషయాల మీద ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి గారు, మంత్రులు మిగతా విషయాలన్నీ కూడా మాట్లాడతారని అనుకున్నాము. సరే, ఏదేమైనా గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పకడ్బందీగా వారు వద్దనకుండా అమలు చేయాలని ప్రొద్దున్నే మీడియాలో, సోషల్ మీడియాలో చాలా వార్తలు వచ్చాయి. వాటికి సంబంధించి పూర్తిగా చర్చ అవసరం లేకున్నప్పటికీ ఆ వర్గాల మధ్య ఏదైనా అపోహ ఉంటే ప్రభుత్వం అందరికీ అండగా ఉండే విధానాన్ని కూడా ప్రభుత్వం తరఫున పూర్తిగా స్పష్టం చేయాలి. ఇది బాధాకరమైన విషయం అధ్యక్షా. బీసీలకు సబంధించి 42 శాతంపై చర్చ జరిగింది. సభలో....,

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- శంకర్ గారూ, బీసీలకు సంబంధించిన సబ్జెక్ట్ పూర్తి అయ్యింది. కేవలం ఎస్సీల వర్గీకరణకు సంబంధించి మాట్లాడండి.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను ఉదాహరణ మాత్రమే చెబుతున్నాను. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పుకన్న ముందే కేంద్ర ప్రభుత్వం మా వాదనను వర్గీకరణకు సంబంధించిన సంపూర్ణ మద్దతును హైదరాబాదులో ప్రవేశపెట్టిన సభలో నరేంద్ర మోదీ గారు మాట్లాడిన మాటలు మనందరికీ తెలుసు. నేను ఆ ఉదాహరణ ఎందుకు చెప్పే ప్రయత్నం చేశానంటే, ఒక విషయాన్ని అమలు చేస్తున్నప్పుడు మిగతా వారికి ఏమైనా అపోహలుంటే దానిని దూరం చేసే ప్రయత్నం చేయాలనే సూచన మాత్రమే చేశాను. ఒక బీసీ బిడ్డగా ఈ సభకు తప్ప ఇంకెవరికీ నా బాధ చెప్పుకోవాలి అధ్యక్షా. మీకే నా బాధ చెప్పుకోవాల్సి వస్తుంది. ఎందుకంటే, బీసీలకు సంబంధించిన అంశం మీద నేను ముగింపు చేయకుండానే కూర్చోవాల్సి వచ్చింది. భవిష్యత్తులో కూడా ఆ రకమైన అవమానాలు ఈ సభలో జరగవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. బీసీల బాధలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాము.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- శంకర్ గారూ, మీకు ఎంత సమయం కేటాయించాలో ఉదయం కేటాయించాము. ఆ సబ్జెక్ట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాము. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణపై మాత్రమే మాట్లాడండి.

7.20 & 7.30 రా. **శ్రీ పాయల్ శంకర్**:- అధ్యక్షా, మిగతా వారికి సమయం ఎందుకు ఇచ్చారని నేను అనను. నా ఆవేదనను మీకు చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. వాళ్ళు ఎందుకు గంటన్నర మాట్లాడరని నేను అనను. నాకు మాత్రం ముగింపు సమయం ఇవ్వలేదు. భవిష్యత్తులో ఆ రకమైన అవమానాలు సభ్యులకు జరగకుండా మీరే మా హక్కులను కాపాడాలని మీకు విజ్ఞప్తి చేస్తూ, ఈ రోజు ప్రభుత్వం ఈ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- Hon'ble Panel Speaker Sir, బీఆర్ఎస్ పార్టీ వారు బీసీ కులగణనపై కొన్ని అవాస్తవమైన మాటలు మాట్లాడి వారు ఆ విషయంలో నిరసన తెలియచేస్తూ, వాకౌట్ చేయడంపై నేను కొంత క్లారిఫై చేస్తాను. ఒకటి, వారి సమయంలో పది ఏళ్ళ పాటు బీసీలకు ఏమి చేయలేదు. ఈ రోజు మేము చేపట్టిన Comprehensive Socio Economic Survey వంటి కార్యక్రమం కూడా చేయలేదు. చాలా స్పెసిఫిక్‌గా నేను మూడవ సారి intervene అవుతున్న విషయంలో Congress Party stands for social justice, Congress Party stands for inclusive growth. మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారి inspirationతో, ఆదేశాలతో, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం సమాజంలో ఒక total comprehensive, inclusive, Socio Economic Survey చేపట్టి పోయిన సంవత్సరం ఫిబ్రవరి 4వ తారీఖున exercise మొదలు పెట్టి ఈరోజు ఫిబ్రవరి 4వ తారీఖుకి ఆ సర్వే పూర్తి చేసి ఈ రోజు శాసన సభలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఒక విషయంలో వారు పదే పదే అబద్ధాలు చెబుతున్నారు కాబట్టి నేను మళ్ళీ ఆ విషయాన్ని ఖండించవల్సిన అవసరమొస్తోంది. వాళ్ళు సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు కూడా నేను ఎమ్మెల్యేగా ఉన్నాను. ఎక్కడా కూడా వాళ్ళు ఆ వివరాలు ప్రచురించలేదు, వెబ్‌సైట్‌లో పెట్టలేదు, శాసన సభలో ప్రవేశ పెట్టలేదు, ఎవరికి దాని గురించి తెలియదు. అయినా సరే దాని గురించి వాళ్ళు కోట్ చేస్తున్నారు కాబట్టి వాళ్ళ హయాంలో వారి సర్వేలో బీసీలు 51.09% రావడం జరిగింది. మేము చేసిన దానిలో 56.33% బీసీల పర్సంటేజ్‌గా నిర్ధారించిన విషయం కూడా నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా, ఎస్టీ జనాభా కూడా అప్పటి కంటే ఇప్పుడు 1% ఎక్కువ మా సర్వేలో వచ్చిన విషయం కూడా నేను మనవి చేస్తున్నాను. అప్పుడు 9.8% వస్తే ఇప్పుడు 10.45% వచ్చింది. అదే విధంగా, వాళ్ళ సర్వేలో ఓసీ పాపులేషన్ 21.55 % ఉంటే, ఇప్పుడు మేము చేసిన సర్వేలో 15.79% వచ్చింది. OC percentage of population is reduced from 22.55% to 15.79% అదే విధంగా వారి లెక్కల్లో ఎంత తేడా ఉందంటే వాళ్ళు ఆ రోజు వారి సమగ్ర కుటుంబ సర్వేలో చేసిన లెక్కలు మొత్తం లెక్క పెడితే ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు మొత్తం 114%కి

వస్తుంది. మరి ఆ విధంగా పూర్తిగా అవాస్తవాలు, అబద్ధాలతో వారి డిబేట్‌లో కూడా అబద్ధాలు మాట్లాడిన విషయం నేను తెలంగాణ సమాజానికి తెలియజేస్తున్నాను. మరో మారు మీ ద్వారా ఇక్కడున్న సభ్యులకి, యావత్తు తెలంగాణ సమాజానికి మా ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో, కమిట్‌మెంట్‌తో, సిన్సియారిటీ తో సమాజంలో అణగారిన వర్గాలకి, బలహీనవర్గాలకి, "Weakest of the weak, poorest of the poor", Backward Classesకి న్యాయం చేయడానికి ఈ Socio Economic Survey చేపట్టడం జరిగింది. రాజకీయంగా రిజర్వేషన్స్‌లోనే కాదు, Economicగా, Employmentలో, ఎడ్యుకేషన్‌లో అన్ని రంగాల్లో మా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయడానికే ఈ Socio Economic Survey చేపట్టడం జరిగింది. మా నాయకుడు రాహుల్ గాంధీ గారు చాలా స్పష్టంగా తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, తెలంగాణలో సామాజిక న్యాయం మేరకు మేము ఈ Socio Economic Survey చేపట్టడం జరిగింది. వారు నిన్న గాకమొన్న పార్లమెంట్‌లో మాట్లాడారు. పార్లమెంట్‌లో బయట అనేక సందర్భాల్లో మొత్తం భారతదేశంలో కూడా Socio Economic Survey చేపట్టాలి, Backward Classకి, Backward Casteకి న్యాయం జరగాలని వారి యొక్క మాటల inspirationతో మేము చేపట్టడం జరిగింది. స్పీకర్ సార్, మీ ద్వారా నేను స్పష్టంగా యావత్తు తెలంగాణ సమాజానికి తెలియజేస్తున్నాను. గతంలో ఉన్న దాని కంటే బీసీ జనాభా శాతం పెరిగింది. ఓసీ జనాభా శాతం తగ్గింది. దీని మీద బయట ఒక తప్పుడు ప్రచారం, కొన్ని అపోహలు, అనుమానాలు స్ప్రెడ్ చేసినా అది నమ్మొద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం Social Justiceకి, inclusive growthకి కట్టుబడి ఉన్నదని చెప్పి నేను మనవి చేస్తూ, మరి వారు వాకౌట్ చేసిన విషయం కూడా అది పూర్తిగా అబద్ధాలు, అవాస్తవాల మీద బేస్ ఉంది. అది కూడా ఖండిస్తున్నామని మనవి చేస్తూ ముగించుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA):- Hon'ble Panel Speaker Sir, I thank you very much for giving me the opportunity to speak in the discussion on the Sub-Classification within the Scheduled Castes Reserved Categories in Telangana State. The demand for categorization of Scheduled Castes reservation has been going on for the last three decades. It was in 1994 that his demand was raised for the first time in United Andhra Pradesh prompting the then Government headed by Sri Chandrababu Naidu to appoint the One Man Commission under the Chairmanship of Justice P. Ramachandra Raju in September, 1996. I may recall that Ramachandra Raju Commission in its report submitted in May, 1997 inter alia recommended the classification of Scheduled Castes into four categories to avail the reservation according to their population. The A.P. Government later enacted a Legislation to implement the categorization of Scheduled Castes reservation but the Legislation was cancelled in the A.P. High Court. After the High Court struck down the Legislation of the categorization, the Supreme Court also upheld the High Court verdict and turned down the Appeal. After the Congress came to power in Andhra Pradesh and the UPA assumed power at the Centre in the year 2004, Usha Mehra Commission was appointed in May, 2007 and the Commission submitted its Report in May, 2008 favouring classification of Scheduled Castes reservation and it recommended a Constitutional Amendment in this direction Sir.

However, there was no progress and the issue remained alive after the bifurcation of Andhra Pradesh and formation of Telangana State in June, 2014 despite attempts by both the Andhra Pradesh and Telangana Government to seek Central intervention in enacting the Centre Legislation facilitating the categorization of Scheduled Castes reservation in both the States. In August, 2024 the Hon'ble Supreme Court delivered its Judgment in Civil Appeal No.2317 of 2011 in the case of State of Punjab and others Vs. Davinder Singh and others on Sub-Classification of SCs paving the way for implementation of Sub-categorization of Scheduled Castes reservation. As pointed out by the Hon'ble Chief Minister saheb, Mr. A. Revanth Reddy, the Telangana Government

promptly appointed the Cabinet Sub-Committee chaired by Janab Uttam Kumar Reddy saheb and to make recommendations on the way forward in the matter Sir. Subsequently, the Government appointed the One Man Commission headed by Justice Shameem Akther to make its recommendation on implementation of Categorization or Sub-Classification of SCs into different groups.

Hon'ble Panel Speaker Sir, the Commission submitted its report on 3rd February, 2025. The Commission had made four major recommendations including categorization of SC groups into three groups namely Group 1, Group 2, and Group 3. Now, when I talk about the recommendation made by the Commission, Hon'ble Panel Speaker Sir, once again I come with the same demand and the request to the Government as to why the Government has not tabled the Report of the Commission in this House. Sir, it is very important that when a Commission submits its Report and it is being given to the Government, it is so unfortunate that we are coming here in the House, we have to get all the information from the newspapers and then come back. Sir, I once again through you, request the Government to kindly table the Report. Let us all share the recommendations of the Report.

SRI D SRIDHAR BABU:- Sir, I would like to bring to the notice of the House and also to my dear friend. Sir, this is a Statement which we are tabling it on the Floor of the House. This is a Judicial Commission Report Sir. Never in the history of this House, either it may be a combined Andhra Pradesh House or separate Telangana, never in the history any judicial commission report has been placed on the Floor of the House. You know that we just have put what is our further action in terms after the Judicial Commission has submitted the Report. This is just a Statement, this is purely a Statement Sir. On this statement, we are doing it Sir. This is for your clarification Sir.

SRI AKBARUDDIN OWAISI:- Fine Sir, the Government has the right to reply and I also hold a reply to ask, and the Government is clarifying it. So, I don't think you should feel bad or I should feel bad about it. So you don't have to be upset about it. And you know the more transparency comes and as far as the Hon'ble Minister saheb is saying that no reports have been tabled Sir. Sir, just give me some time I will get all the lists. Probably my office is listening to that and they will give me the list very soon. Before concluding I would also like to give the details as to how many reports were tabled. Sir, the Commission has made four major recommendations including categorization of SC groups into 3 groups namely Group 1, Group 2, and Group 3. The Commission recommended inclusion of 15 Scheduled Caste communities with a population of 3.29 of SC population in Group 1 with 1% reservation, 18 Scheduled Castes communities with SC population of 62.75% in Group 2 with 9% reservation and 26 Scheduled Caste communities with SC population of 33.96% in Group 3 with 5% reservation. The total quantum of reservation is spelt out at 15% of 59 Scheduled Castes communities in the State. Sir, now I hope that the Hon'ble Minister saheb would again give me a clarification. Sir, I was a bit surprised with the recommendations of the Commission Sir because the Commission has omitted the fourth recommendation. Not only me Sir, I think the entire Dalit community and SC communities would like to know what was the fourth recommendation. So probably that would also be spelt out and said yes, this was the fourth recommendation and we did that. It was about the Creamy Layer and it is also there. Sir, incidentally, Dr.Justice Shameem Akther (One Man Commission) Commission had recommended for introduction of Creamy Layer and suggested to the State Government to consider the individuals like MLAs, MPs, ZP Chairpersons, Groups, Mayors, Group 1 Officers etc. as part of creamy layer and identified others in the similar position Sir. I really don't know why the Government have rejected this Sir. I mean to say that a proper clarification could have been given. The Commission has also suggested to take appropriate measures ... if I am wrong, I may be corrected ... appropriate measures to exclude the second

generation of these individuals for availing the benefits of reservation. Sir, now, I would like to say that the Commission depended on Scheduled Castes population data from the Census of the year 2011 though it was expected that the data would be culled from the Caste Survey taken up by the Telangana Government. Sir, I may recall that the Congress in its Chevella SC ST Declaration, has promised to implement Scheduled Castes categorization and to raise the quantum of reservations to 18% for Scheduled Castes and Scheduled Tribes proportionate to their share in the State's population Sir. Sir, the Chevella Declaration has promised that the categorization will be implemented in four categories i.e. A,B,C and D. Sir, I am really disappointed that the State Government has promptly accepted three of the major recommendations including reservation ceiling of 15% instead of 18% promised by the Congress and three way classification instead of four way categorization in the Congress Party's manifesto.

7.40 రా. You had promised this to the people. I would urge the Government to review the issue including the report and the recommendations of Dr. Justice Shameem Akther (One Man Commission) Commission. It will be worthwhile to rely on the data from the caste survey and rework the classification of four categories before implementing the reservations for the Schedule Castes in Sub-Categories. This debate is going on for such a long time and you have defended it and stated that this caste survey is a historic one. When everything has been done, the question which arises is that why have you not included the findings of the caste survey in this Statement. Why have you relied on the old data of 2011? You might have considered and relied on the latest data. I do not understand why the census of 2011 was taken and not the latest survey. I do not know what is the reason behind it Sir? I might be wrong once again because mostly I make so many mistakes. They might be having some strong reason for that. Probably, they think that what I am saying is that the caste survey has not been conducted correctly. That might be the reason for it. You also might be thinking that this survey has not been done correctly, so we have to rely on the old data of 2011. I do not know what exactly it is. If I am enlightened, I would really thank the Treasury Benches and the Congress Government for knowing the reason why it has been done so. It will add on to my knowledge also. It will be worthwhile to rely on the data from the caste survey and to rework the classification into four categories before implementing the reservations for SCs in sub-categories. I would urge the Government to convene an All Party Meeting and also to hold consultation with the stakeholders viz. the various organizations representing the different SC sub-communities. This is very important. Sir, I may also suggest that there is a need for bringing consensus among various groups within the Congress party also which are taking opposite view on SC categorization issue. I do not need to remind that a prominent Legislator and an Ex-Member of Parliament from the Congress party had organized a massive rally in Hyderabad. Your party has internal democracy, God bless you on your internal democracy and it should be like that only. But, I just want to say that the former M.P. had conducted a massive rally in Hyderabad opposing the categorization of SCs and also even urged the party high command not to give green signal for the categorization of SC reservations. Sir, another special Session of the Legislature can be convened to discuss this issue afresh after tabling the report of the Commission and the Sub-Caste. Only after going through the process, the Government needs to bring in foolproof Legislation. This is very important Sir. Foolproof Legislation in the State Assembly to implement the SC categorization. Sir, for your kind information I just said that Sri Justice Ramachandra Raju Commission's Report was tabled in the Assembly. Please get a copy of the old record from the Legislative Assembly Library. This was during the Telugu Desam regime. The Hon'ble Minister has said that we don't table the reports. Sir, I mean it is bound to table the report of the Enquiry Commission along

with the Action Taken Report in the Legislature. The Hon'ble Minister has denied and said that earlier no reports were tabled in the Assembly, but I would like to say that Sri Justice Ramachandra Raju Commission's report was tabled in the Assembly. They can get the old records of the copy from the Legislative Assembly Library Sir.

Sir, while going further ahead, before just concluding I would like to say once again the same thing which I had said about the B.Cs. Now, the S.Cs are also in the same state. Many great things are spoken about the SCs, paradise is shown in the palm and golden dreams are shown, but instead of making them strong, political parties become stronger. The people become leaders but the SC and Dalit Samaj which is backward since last several years, is still backward today. They put their hope in every Government and every Leader assured that justice would be done to them. One of the great leaders had said that we would make a Dalit leader the Chief Minister and Deputy Chief Minister of Telangana. In this way, they were given false hopes, the leaders sought their votes but did not remove their backwardness. I am not saying all this casually. If we have to see the budgetary allocation for Scheduled Caste Development Department, it is Rs.28,724 Crore for the year 2024-25 Hon'ble Panel Speaker Sir. The Telangana Government had launched the Dalit Bandhu Scheme under which each beneficiary was provided a grant of Rs.10,00,000 in the Financial Year 2021-22 and the expenditure on the scheme was Rs.2,000 Crore in the Financial Year 2022-23. Hon'ble Panel Speaker Sir, as I pointed out in the Debate of the State Budget, Rs.17,700 Crores were allocated for the Dalit Bandhu with a target to cover 1,500 beneficiaries per Assembly Constituency in the Financial Year Budget-2023-24. But, the actual Budget expenditure was Zero since not even a singe rupee was disbursed by the BRS and the Congress Governments in the last Financial Year. In the current year the allocation for Dalit Bandhu which is now renamed as Ambedkar Abhaya Astham has been reduced to Rs.2,000 Crore which will be sufficient to cover only 20,000 beneficiaries, Hon'ble Panel Speaker Sir.

Apart from the S.Cs, I may recall that Chevella SC/ST Declaration of the Congress party had promised to provide Rs.12 Lakh families of SC/STs within five years starting from 2023-24 under Ambedkar Abhaya Hastham. Apart from the S.C Development Corporation the Congress Government has established two separate corporations for Malas and Madigas to assess the prominent castes among the SCs. I already pointed out during the Budget Debate that there is huge shortfall in the Budget expenditure in SC-SDF in the current year. The Government should take steps to spend Rs.33,123 Crores earmarked for SC-SDF. I would request the Hon'ble Chief Minister saheb to spell out the time frame for the implementation of the promise of A,B,C & D categorization of reservations and for raising the reservations to 18% of the S.Cs in the State as promised in the Chevella SC,ST Declaration. Once again Sir, I conclude by making my demand that I would request the Government to table the report of the Telangana B.C Commission, Dedicated Commission, S.C. categorization Commission as well as the caste survey. Sir, when I say this I would also like to remind to the Congress that today the B.Cs. and S.Cs. were thinking that it is going to be a historic day wherein the Government will fulfil the promises made to them before the polls, they were expecting that the percentage of reservations would be enhanced and they were expecting that the promises would be delivered. But, I am sorry to say that many B.Cs. and S.Cs. might be very disappointed today that we had only discussion but the reports have not been implemented nor the promises have been implemented. But, I am sure that we still have time in the coming four years. In the coming four years at least the Congress Government will make sure that it would fulfil the promises made to the BCs, SCs and also STs and give them their due share in this State

of Telangana and with which their lives could improve and their coming generations would be equal to the other upper castes people.

I thank you very much for giving me this opportunity Sir.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రప్రభుత్వం రెండు విధాన నిర్ణయాలకు సంబంధించి దశాబ్దాలకు తరబడి సమాజంలో అలజడికి కారణభూతం అవుతున్నటువంటి బిసిలకు సంబంధించినటువంటి జనాభా గణన ప్రవేశపెట్టి తద్వారా ప్రధాన సమస్యకు పరిష్కారం చూపెట్టింది.

అలాగే ఎస్.సి. వర్గీకరణకు సంబంధించి కూడా ఆనాడు కృష్ణమాదిగ గారు గానీ, లేదా ఇతర అనేకమంది గత 30, 35 సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. దానికి అనుగుణంగానే సుప్రీంకోర్టు జడ్జిమెంట్, దాని బ్యాక్‌గ్రౌండ్, మన రాష్ట్రప్రభుత్వం లీగల్‌గా అక్కడ ఫైట్ చేయడం ఇవన్నీ జరిగాయి. ఆ జడ్జిమెంట్‌లో వర్గీకరణకు సంబంధించి రాష్ట్రాలకు సంబంధించిన అంశంగా వారు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అలా ఇప్పుడు రాష్ట్రప్రభుత్వ చేతుల్లో, ఈ ప్రభుత్వ కోర్టులో ఉన్న ఈ బాల్, దీనిని కూడా రాష్ట్రప్రభుత్వం, ప్రతిష్ఠాత్మకంగా ఆనాడు అన్నమాట ప్రకారంగా వర్గీకరణ అమలు చేయడానికి ముందుకు వచ్చి, జస్టిస్ అక్తర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటైనటువంటి కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం మన ముందు పెట్టడం వలన ఈ రాష్ట్రంలో ప్రధానమైనటువంటి ఆ రెండు అంశాలు ఇక శాశ్వతంగా పరిష్కారం అయినట్లుగా నేను భావిస్తున్నాను. ఇంకా కొన్ని అంశాలు ఏమైనా ఉంటే, వాటిని తదుపరి కార్యాచరణలో చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. అందుకని మనస్ఫూర్తిగా ప్రభుత్వానికి నేను మా పార్టీ తరుపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, మొట్టమొదటిసారిగా మా సిపిఐ పార్టీగా వర్గీకరణకు సపోర్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా బిసిల గణాంకాలను కూడా మా ధర్మభిక్షం గారు ఎంపిగా ఉన్న కాలం నుండి కూడా అనేకమంది మా కమ్యూనిస్టు పార్టీ నాయకులు మొదటి నుండి కూడా బిసిల పట్ల పోరాటాలు చేసిన వాళ్లు ఉన్నారు. కులం పేరుతో కాకుండా వర్గం పేరుతో చేసిన వారు ఉన్నారు. వారందరి కోరిక కూడా ఇవాళ నెరవేరినట్లుగా మేము భావిస్తున్నాము.

అలాగే, ఇందాకా మంత్రివర్యులు శ్రీ రాజనరసింహ గారు చాలా చక్కగా మాట్లాడారు. చాలా ఎమోషనల్‌గా ఆయన అనుభవాన్ని, తన సామాజిక నేపథ్యాన్ని, ఇప్పుడున్న పరిణామాలను జోడించి చాలా భావోద్వేగంగా మాట్లాడారు. ఒక డిమాండ్‌ను మనం కోరుతున్నామంటే, అది it is not against any other caste. ఇంకో కులానికి వ్యతిరేకంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు అంబేద్కర్ గారు రాజ్యాంగం వ్రాశారు. ఆయనది ఏ కులమని, ఏ వర్గమని మనం అడగం. ఈవాళ నాకు చాలా బాధ వేస్తుంది. రోడ్లమీద బాగా వాళ్లకి డీప్ క్రైసిస్ వచ్చింది. దళితుల మధ్య చాలా డీప్ డివిజన్ వచ్చింది. అది రాకూడదని నేను కోరుకుంటున్నాను. వర్గీకరణ అనేది వీళ్లకు సంబంధించిన అంశం. మాల కమ్యూనిటీకి గానీ, ఇతర కమ్యూనిటీస్‌కి గానీ వాళ్ల ఇబ్బందులు ఏమైనా ఉంటే, వాటిపైన కూడా ఫైట్ చేయాల్సిందే, మేము కూడా సపోర్ట్ చేస్తాం. కానీ, ఈ అంశం పట్ల అన్నదమ్ముల లాగా ఉండేటువంటి వాళ్ల మధ్య కలహం రాకూడదని చెప్పి నేను మీద్వారా, సభ ద్వారా ఆ ఇద్దరినీ కలయికగా, కలిసి ఉంటేనే మీ హక్కులు మరిన్ని సాధించబడతాయని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఈ రెండు మంచి నిర్ణయాలను ప్రభుత్వం చేసింది. దీనికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక అద్భుతమైన సబ్‌ప్లాన్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పదేళ్ల కాలంలో సబ్‌ప్లాన్ ప్రకారంగా వాళ్లు ఎవరు ఎంత జనాభా ఉన్నారో, ఆ జనాభాకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. కానీ, అది జరగలేదు. ఇప్పుడు దానిని అమలు చేయమని చెప్పి ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అప్పుడు దానికి తగ్గ నిధులు వాళ్లకి ఆయా వర్గానికి అనుగుణంగా వస్తే, వర్గీకరణ వల్ల ఉద్యోగాలు వస్తే ఎంత ఉపయోగం ఉంటుందో అంతకంటే ఎక్కువగా వాళ్ల నిధులు వాళ్లకు కేటాయిస్తే వాళ్లకి మరింత ఉపయోగం

ఉంటుందని తెలియజేస్తున్నాను. అలాగే బిసిలకు కూడా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఉద్యోగాలు ఇవ్వకపోయినా, వాళ్లకు సబ్‌ప్లాన్ లాంటిది ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా సూచన.

7.50 రా. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధికారత కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మనం ఏమి జరుగుతోందనే అంతిమ ఫలితాన్ని చూడడం లేదు. బడ్జెట్‌లో చూపించిన కేటాయింపులు వేరు, అమల్లోకి వచ్చేటప్పటికి వేరుగా జరుగుతున్నాయి. పోనీ, కేటాయింపులను ఖర్చు చేసినా సరే, ఫలితం అందుతోందా! మనం అనుకున్న రిజల్ట్ వస్తోందా, సరయినటువంటి అవుట్‌పుట్ వస్తుందా లేదా అనేటువంటి జాగ్రత్తలను ప్రభుత్వాలు తీసుకోవడం లేదు. అధికారులు కూడా తీసుకోవడం లేదు.

మనం పెట్టే ఖర్చుకు ప్రతిఫలంగా చదువుకునేటువంటి పిల్లల దగ్గర్నుండి ఆయా వర్గాలకు సంబంధించినటువంటి వారిలో ఒక సాధికారికత రావాలి, వాళ్ళలో ఒక ఆత్మ విశ్వాసం పెరగాలి. దానిపై ప్రత్యేకమైన శ్రద్ధని ప్రభుత్వం పెట్టకపోతే మనం ఎన్ని బడ్జెట్‌లు పెట్టినా, ఎంత కేటాయింపులు చేసినా ఫలితముండదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆఖరుగా, క్రీమీలేయర్‌కు సంబంధించి... దీనిలో ఈ క్రీమీలేయర్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టడం చాలా సంతోషకరంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే పెద్దవారి పిల్లలకే మళ్ళీ అన్ని అవకాశాలు... ఎందుకంటే వారి పిల్లలను వారు చదివించుకోగలుగుతారు. వారి కుటుంబ నేపథ్యం మారుతుంది. దానివల్ల బెనిఫిట్ అయినటువంటి వారి పిల్లలే మరలా బెనిఫిట్ పొందుతున్నారు. ఇది వాస్తవం. అది కూడా, అదే వర్గంలో ఒక అసంతృప్తి ఉంది. ఈ విషయంలో ధైర్యంగా క్రీమీలేయర్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టడానికి కమిషన్ సిఫారసు చేయడం, దాన్ని ప్రభుత్వం ఆమోదించడం కూడా నాకు సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా కూడా నేను ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

ఎందువల్లనంటే, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఛైర్‌పర్సన్స్, మేయర్లు, తదితర ప్రజా ప్రతినిధులతోపాటు గ్రూప్-1 కన్నా పైసర్వీసుల్లో ఉన్న వారిని, ఇందులో గ్రూప్-1 వరకే పెట్టారు, ఆ పైసర్వీసులను కూడా పెట్టాలి. అటువంటి సర్వీసుల్లో ఉన్నవాళ్ళ పిల్లలకు కూడా ఈ క్రీమీలేయర్ వర్తించాలని పెట్టాలి. మంత్రి శ్రీధర్‌బాబు గారూ, ఇందులో రిటెన్‌గా లేదు. మేయర్‌ని తదితర ప్రజాప్రతినిధులతోపాటు గ్రూప్-1 సర్వీసుల్లో ఉన్న వారిని, ఇలాంటి స్థానాల్లో ఉన్నవారిని క్రీమీలేయర్‌గా పరిగణించాలని సూచించింది. గ్రూప్-1 సర్వీసుకి పైనున్న సర్వీసుల్లో ఉన్న వాళ్ళందరి పిల్లలకీ ఈ క్రీమీ లేయర్ వర్తించాలనే ఆ వర్డింగ్ ఉంటే బాగుంటుందనేది నా అభిప్రాయం. ఆవిధంగా ఇవాళ మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా,

శ్రీ డి.శ్రీధర్‌బాబు:- సర్, జస్టిస్ షమీమ్ అక్తర్ గారి ఏకసభ్య కమిషన్ ఇచ్చిన సిఫార్సుల్లో ప్రధానంగా క్రీమీ లేయర్‌ని ఇంప్లిమెంట్ చేయాలనే ఈ సిఫార్సు కూడా ఉంది. కానీ, కేబినెట్ సబ్ కమిటీ క్రీమీ లేయర్‌కు సంబంధించి ఏమని రికమెండ్ చేసిందంటే, దాన్ని మనము అంగీకరించవద్దు అని రికమెండ్ చేసి, తిరస్కరించింది. So, creamy layer is not there now.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- సార్, నేనైతే మంచిపని చేశారేమో అనుకున్నా. మీరేమో దాన్ని అంగీకరించవద్దని అనుకున్నామని రాశారు. Just, I wrongly got this concept. కానీ, నేను still, whatever the proposal was made by the Commission, I am for that. Why because, downtrodden లో ఉండే వాళ్ళలో ఇప్పటికీ అభద్రత గానీ, అసంతృప్తి గానీ ఉంది. మీరు ఎందుకు దాన్ని వదిలేశారో నాకు తెలవదు. మీరు దాన్ని చేశారనుకున్నా. I didn't read it out clearly. Anyway sorry for that and at the same time, I am for the report given by the Commission. సరే, మీరు ఇప్పుడేమీ చేయలేరేమో గానీ, భవిష్యత్తులో అయినా సరే, సరిచేసుకుంటే బాగుంటుందని నేను కోరుకుంటూ, ఈ అవకాశాన్ని నాకిచ్చినందుకు ధన్యవాదాలు.

డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు):- అధ్యక్షా, ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు. ఎస్సీ వర్గీకరణ సందర్భంగా ఈరోజు నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ గారికి హృదయపూర్వక ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, నా తరఫున, మా మానకొండూరు నియోజకవర్గం తరఫున మాదిగ, మాదిగ ఉపకులాల తరఫున, దళితుల తరఫున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముందుగా, ఈ దేశంలో నా మాదిగ జాతి, మాదిగ ఉపకులాలు, అట్లాగే ఈ దేశంలో అసమానతలకు గురవుతున్నటువంటి ఎంతోమంది ప్రజల పక్షాన ఈ వర్గీకరణ చేసేందుకు మొదటగా మన ముఖ్యమంత్రి గారు, దళితుల దైవం, దళితులకు మరీ ముఖ్యంగా మాదిగలకు అభినవ అంబేద్కర్‌గా, ఒక ధైర్యముండి, ఒక సాహసం చేసి, ఒక నమ్మకమైన వ్యక్తిగా, ఒక నమ్మకమైన నాయకుడిగా, విశ్వసనీయతకు మారుపేరుగా మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు నిలిచారు. ఇంటిగ్రిటీ ఉన్న నాయకుడిగా ధైర్యంగా ఎన్నో ఆటుపోటులున్నా, ఈ బిల్లుని ప్రవేశపెట్టాలా, వద్దా, కేటగరైజేషన్ చేయాలా వద్దా... గత 30 ఏళ్ళుగా 1994 నుండి మాదిగల కోసం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ నుండి మంద కృష్ణ మాదిగ ఎంత కష్టపడ్డారు! మేమందరం కూడా చాలా బాధాతప్త హృదయంతో చాలాసార్లు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్ళి, ముఖ్యమంత్రి గారిని కలవడం, ముఖ్యమంత్రి గారికి చెప్పడం... చెప్పిన ప్రతీసారీ వారు చేస్తానని అనడం... అంటే, అన్ని విషయాలను సంయమనించుకుని ఈరోజు మాదిగల తరఫున పెద్ద మాదిగగా నిలబడినటువంటి మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి చేతులెత్తి మాదిగల తరఫున నేను ఆయనకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు, దండాలు పెడుతున్నా.

నేను మా ముఖ్యమంత్రి గారికి ముఖ్యంగా... ఎందుకనంటే, చాలా సంవత్సరాలుగా మీరు చూస్తున్నారు..., ఇది ఒక్కరోజుతో వచ్చిన పోరాటం కాదు. ఎందుకనంటే, ఎప్పుడైతే 1997లో రామచంద్రరాజు కమిషన్ వేసినప్పుడు, చాలా మంది వక్తలు కూడా చెప్పారు, 1997లో ఆ కమిషన్ ఏవిధంగా మాదిగలు, మాదిగ ఉపకులాలు నష్టపోతున్నారో, దాన్ని బట్టి చేసిన తరువాత 2000 లోపల ఇంప్లిమెంటేషన్ తీసుకొచ్చి, రిజర్వేషన్స్ కల్పించి, కేటగరైజేషన్ చేసినా అప్పటి ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి జిల్లాలో ఈరోజు ఆయనను మనం తలచుకుంటున్నాం. కానీ, అది ఎప్పుడైతే హైకోర్టులో కొట్టివేయబడ్డదో, ఆ తరువాత సుప్రీం కోర్టులో కొట్టివేయబడ్డదో దాని తరువాత దానిని మళ్ళీ ప్రారంభించలేదు.

కానీ, మన నాయకుడు ఇంటిగ్రిటీ ఉన్న నాయకుడు. విశ్వసనీయత. మాటంటే మాట మీదుండే వ్యక్తి. మరి, ఒక దూరదృష్టిగల వ్యక్తి మన ముఖ్యమంత్రి గారు. వారు మమ్మల్నందరినీ కూడా ప్రోత్సహించి, ఎప్పుడైతే సుప్రీం కోర్టులో కేసు జరుగుతోందో, మీరందరూ కూడా వెళ్ళి నిలబడండి అని చెప్పినటువంటి వ్యక్తి. అందుకు ఎంతోమంది ప్రజల పక్షాన, ఈ వర్గీకరణ చేసినందుకు మొదటగా శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, గౌరవ మంత్రివర్యులు సబ్‌కమిటీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి, అదేవిధంగా మా అన్న దామోదర రాజనర్సింహ గారికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దేశంలో అణగారిన అణచివేయబడ్డ అసమానతలకు గురవుతున్న జాతుల పక్షాన, దేశ సర్వోన్నత న్యాయస్థానం, గౌరవ సుప్రీమ్ కోర్టు ఆగష్టు 1, 2024న ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకిచ్చిన రోజు, భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. ఒక్క క్షణం కూడా..., తీర్పు వెలువడిన గంటలోపల మీకు నేనుంటాను, ఈ వర్గీకరణ చేస్తాను అని నిండు అసెంబ్లీలో ఆరోజు ప్రకటించినటువంటి గొప్ప నాయకుడు మా రేవంత్‌రెడ్డి గారికి మా మాదిగల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

8.00 రా. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వానికి, మా మంత్రివర్యులకు, మంత్రివర్గ ఉప సంఘానికి, అదే విధంగా సపోర్టు చేసిన ప్రతి శాసన సభ్యునికి మా అందరి తరఫున, మా కుల బంధువుల తరఫున వారందరికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా మా శ్రీధర్‌బాబు గారికి, ఎల్.ఎ.మినిస్టర్ వెనకుండి అన్ని విధాల నడిపించి ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిన్నటి రోజే రిపోర్ట్ ఇవ్వడం, నిన్ననే రాత్రి

11.00 గంటల వరకు ఆమోదింపజేయడం, ఈరోజు అసెంబ్లీ పెట్టి దానిని అమలు చేయడం చాలా swiftగా యాక్షన్ చేయడం చాలా greatness అని నేను తెలియజేస్తున్నాను. అలాగే, ఈ దేశంలో దళిత పక్షాణ ఏదైనా పార్టీ ఉంది అంటే, అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు వర్గీకరణ జరుగుతున్న 4 ఫిబ్రవరి, 2025 రోజున తెలంగాణ చరిత్రలో ఘనంగా లిఖించబడాలని తెలియజేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా ఈ దేశంలో పేదరికం నిర్మూలనైనా, దళితులకు కనీస అవసరాలైన కూడా, గుడ్డ, నీడనిచ్చి మా జీవితాలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా. ఈ దేశంలో దళితులు ఆత్మగౌరవంతో ఉన్నారంటే, అది కేవలం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ధైర్యం. దేశ చరిత్రలో అటు స్వాతంత్ర్యానికి పూర్వం 1917 కాంగ్రెస్ మొట్ట మొదటిసారిగా రిజర్వేషన్ ప్రాతిపాదించిన దీక్ష తరువాత స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించినటువంటి హక్కులను కంటికి రెప్పలా కాపాడుతున్నది నెహ్రూ, జగ్జీవన్ రామ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా. అప్పుడున్న పరిస్థితులకనుగుణంగా ఈ దేశంలో రిజర్వేషన్ల అమలు పరిస్థితిని 1965లో మొట్టమొదటిసారిగా గౌరవ దేశ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా దేశంలో దళితుల పరిస్థితులపై ..

(బెల్)

ఒక్క నిముషం అధ్యక్షా. ఇది మేము కృతజ్ఞతలు తెలియజేసుకునే రోజు. తరువాత టీఆర్ఎస్ వాళ్ళు మాకు వర్గీకరణ జరుగుతుందంటే బాయ్‌కాట్ చేసి పోయారు. వాళ్ళ చరిత్ర కూడా చెప్పాలి కదా. వాళ్ళు దళితులకు అంటే మరీ ముఖ్యంగా మాదిగలకు వ్యతిరేకంగా ఉన్నటువంటి వ్యక్తులు ఎందుకంటే రాజయ్యను ఉప ముఖ్యమంత్రిని చేసి బర్తరఫ్ చేసినటువంటి చరిత్ర టీఆర్ఎస్ పార్టీ చరిత్ర. కాబట్టి అవన్నీ ..

మందకృష్ణ మాదిగ బిడ్డ పెళ్లి ఉంటే, వారిని జైలులో వేసిన చరిత్ర టీఆర్ఎస్ పార్టీది అధ్యక్షా. ఇవన్నీ కూడా మర్చిపోతామా? ఈరోజు నిజంగా ఒక విధంగా సంతోషమున్నది, మరొక విధంగా బాధాతప్త హృదయంతో మా ముఖ్యమంత్రిగారికి గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ, ఇక్కడున్న శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకునే రోజు. తప్పకుండా మాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలి. చాలా ఆవేశంతో ఉన్నాం. కానీ, మాట్లాడలేకపోతున్నాం. కాబట్టి, అందుగురించే మిమ్మల్ని...నేను రెండు నిముషాలలో ముగిస్తాను. ఎక్కువ సమయం కూడా తీసుకోను, కాకపోతే నేనేదైతే అనుకున్నానో అవన్నీ కూడా పెట్టాలి, వాళ్ళు కనీసం వినే ఓపిక కూడా లేకుండా వెళ్ళిపోయారు. వాళ్ళు సపోర్టు చేయకుండా వెళ్ళిపోయారు.

వాళ్ళు బీసీ కులాల పక్షాన మాట్లాడారు. మరి అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఏమి చేశారో? దళితులకు ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నాడు, దళితులకు మూడెకరాలన్నాడు, దళిత బంధు ప్రతి ఒక్కరికీ చేస్తానన్నాడు, ఇన్ని వాగ్దానాలను చేసి మరిచిపోయినటువంటి పార్టీ గురించి మనం మరొక్కసారి ఈ శాసన సభ ద్వారా అందరికీ తెలియజేయాల్సిన అవసరమున్నది. కాబట్టి, ఇక్కడ.. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మీరు ఏ పల్లెకు వెళ్ళినా, ఏ గ్రామానికి వెళ్ళినా ఇప్పటికీ నూటికి 99 శాతం నా జాతి ప్రజలు నివసిస్తున్న ఇళ్ళు ఇందిరమ్మ ఇళ్ళు. ఈ దేశంలో మా జీవితాల్లో ఒక ఇంటి నుంచి అమ్మలా మారింది ఇందిరమ్మ, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డిగారు ఈ వర్గీకరణ అమలు చేస్తూ నా జాతి బిడ్డల భవిష్యత్తుకు విద్య, ఉద్యోగ అవకాశాలు అలాగే ఇంకా వెనుకబడిన కులాలకు సమాన అవకాశాలు ఇచ్చే విధంగా రిజర్వేషన్లను అమలు చేస్తున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారు మా జాతులకు ఆధునిక అంబేద్కర్‌గా పేర్కొన దలిచాను. నేను గత రెండు కమిషన్లు, అలాగే నిర్ణయించిన కమిషన్ రిపోర్టు కూడా చూశాను. గత 30 సంవత్సరాలుగా రామచంద్ర రాజు కమిషన్ నుంచి మొదలుకుంటే, నిన్నటివరకూ అది ఉషా మెహ్రా కమిషనో, లోకూర్ కమిషనో, జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్

వరకు నా జాతి ప్రజలు తీవ్ర అన్యాయానికి, అసమానతలకు గురవుతున్నారని నేను సూచిస్తూనే ఉన్నాను.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు, అలాగే మా పెద్దాయన గౌరవ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారికి, అలాగే మా జాతి కోసం శ్రమపడి రిపోర్టు ఇప్పించినటువంటి మంత్రివర్యులు మరియు సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, అదే విధంగా నా జాతి బిడ్డ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ గారికి, జాతి ఎమ్మెల్యేలకు అందరికీ మరీ ముఖ్యంగా ఈ సభలో ఆసీనులైనటువంటి మొదటి నుండి వర్గీకరణకు మద్దతు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలందరికీ, వివిధ పార్టీల ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా నా జాతి తరఫున అసెంబ్లీ సాక్షిగా ఈ నిర్ణయం దళితుల భవిష్యత్తును మెరుగుపరిచే ఒక కీలక మైలు రాయి అవుతుందనే నమ్మకంతో కృతజ్ఞతలు తెలియజేస్తా ఉన్నాను. జై కాంగ్రెస్, జై మాదిగ, జై. !

శ్రీ కడియం శ్రీహరి:- ధన్యవాదాలు అధ్యక్షా... ఈరోజు ...

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- అన్నా ఒక్క నిముషం... గౌరవసభ్యులు... దయచేసి సభ్యులందరూ కూడా సమయపాలన పాటించాలి. ఎందుకంటే, చాలామంది సభ్యులు మాట్లాడాలని వారికి కోరికున్నది. కాబట్టి దయచేసి పెద్దవారు మీరు కొద్దిగా సమయాన్ని.., అందరూ కూడా పాటించాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి(స్టేషన్ ఘనపూర్):- అధ్యక్షా, ఇదొక ముఖ్యమైన అంశం. సభ్యులందరూ కూడా ఈ చర్చలో పాల్గొనాలని చాలా ఉత్సాహపడుతున్నారు. ఒక పవిత్రమైన రోజు, ఒక చరిత్రాత్మకమైన రోజు, దళిత జాతులకు మేలు జరుగుతున్న రోజు. ఈ సమయంలో స్పీకర్‌గారిని, అదే విధంగా Legislative Affairs Ministerగారిని కూడా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను అందరికీ అవకాశమివ్వండి. ఒకటి, రెండు నిముషాలు ఎక్కువ సమయం కూడా ఇవ్వమని ప్రత్యేకంగా మిమ్మల్ని కోరుకుంటున్నాను.

1994లో ప్రకాశం జిల్లా ఈదుముడిలో షెడ్యూల్ కులాల వర్గీకరణను కోరుతూ ఒక సమావేశం జరిగింది. ఇప్పుడు 2025... 30 సంవత్సరాలు గడిచిపోయింది. 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో బ్రహ్మాండంగా దండోరా ఉద్యమం జరిగింది. 30 సంవత్సరాలుగా ఈ దండోరా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ మాదిగను ప్రత్యేకంగా అభినందించవలసిన అవసరమున్నది. మాదిగ, మాదిగ ఉపకులాల తరఫున ఈ వర్గాలు అనేక దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్నాయి. రిజర్వేషన్ ఫలాలను అందుకోలేకపోతున్నాయి. వారి తరఫున గొంతెత్తాలని ఆలోచన చేసి ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. సంతోషకరమైన విషయం ఏమిటంటే, దండోరా ఉద్యమానికి ఆనాడు సమైక్య రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాజకీయ పార్టీల మద్దతు దొరికింది. అన్ని సంస్థల, సంఘాల యొక్క మద్దతు దొరికింది, అదే విధంగా సమాజం యొక్క సంఘీభావం దొరికింది. నాకు తెలిసినంత వరకూ ఒక సామాజిక ఉద్యమానికి social acceptance వచ్చిందంటే only దండోరా ఉద్యమానికే వచ్చిందని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అందుకే దానిని సామాజిక ఉద్యమం అన్నాం. అంతేకాకుండా, ఈ 30 సంవత్సరాలలో సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వాలు కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కానీ షెడ్యూల్ కులాల వర్గీకరణను సమర్థిస్తూ శాసన సభలో ఏకగ్రీవ తీర్మానాలు చేసినాయి. తెలుగుదేశం ప్రభుత్వం కావచ్చు, కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు, బీఆర్ఎస్ ప్రభుత్వం కావచ్చు, మళ్ళీ వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు. అన్ని రాజకీయ పార్టీలు కూడా సంఘీభావం తెలిపినాయి. అన్ని ప్రభుత్వాలు కూడా శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసినాయి. 30 సంవత్సరాలుగా ఇంత acceptance ఉన్న దండోరా ఉద్యమానికి, ఆ దండోరా ఉద్యమం యొక్క ప్రధానమైన డిమాండ్ అయిన వర్గీకరణకు ఈరోజు... ఈరోజు... పరిష్కారం లభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పి నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను.

8.10 రా. 1994వ సంవత్సరం నుంచి 2025వ సంవత్సరం ఈరోజు వరకూ కూడా నేను దండోరా ఉద్యమంతోని మమేకమై ఉన్నాను. మొదటిసారిగా 1994వ సంవత్సరంలో నేను ఎంఎల్ఏగా ఎన్నికైన తొలినాళ్ళలోనే దండోరా ఉద్యమం

ప్రారంభమైంది. ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్న సమయంలో నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు చేయడానికి ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉండడము అందుకొక అవకాశమైంది. ఈనాడు మళ్ళీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవనీయులు, ప్రియతమ నాయకులు రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో ఈ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి వీలుగా అసెంబ్లీలో చర్చ జరిగిన రోజు కూడా నేను ఈ సభలో సభ్యునిగా ఉండటం కూడా ఒక గొప్ప అవకాశంగా నేను ఈ సందర్భంగా అభిప్రాయ పడుతున్నాను.

అధ్యక్షా, వర్గీకరణకి సంబంధించి వేసిన అన్ని కమిషన్లు కూడా వర్గీకరణకు అనుకూలంగా నివేదికలను ఇచ్చాయి. 1996వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన రామచంద్రరాజు కమిషన్, ఆ తరువాత వచ్చిన ఉషా మెహరా కమిషన్, ఈరోజు వచ్చిన డా జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలు అన్నీ కూడా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయి. వర్గీకరణ చేయవలసిన అవసరముందని చెప్పారు. కాకపోతే రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం లేదు, పార్లమెంటులో చట్టసభల ద్వారా మాత్రమే వర్గీకరణ చేయాలని చెప్పి హైకోర్టు, సుప్రీంకోర్టులు ఈ వర్గీకరణకు సంబంధించిన జి.ఓ.లను కొట్టివేయడం జరిగింది.

కానీ 2024వ సంవత్సరం, ఆగస్టు 1వ తేదిన ఏడుగురు జడ్జిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. ఆ తీర్పులో రాజ్యాంగానికి లోబడి షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టసమ్మతంగా చేయవచ్చని ఒక మాట అన్నది. Categorization is permissible under the Law అని, Categorization is permissible as per Constitution అని ఏడుగురు న్యాయమూర్తులున్న ఆ రాజ్యాంగ ధర్మాసనంలో ఆరుగురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. ఒక్కరు మాత్రమే వ్యతిరేకించారు.

అందులో అనేక న్యాయ సూత్రాలను వారు ఉటంకించడం జరిగింది. ఆర్టికల్-14, ఆర్టికల్-15, ఆర్టికల్-16, ఆర్టికల్-341, ఆర్టికల్-335 రాజ్యాంగంలో పొందుపరచిన అన్ని ఆర్టికల్స్‌ని కూడా వాళ్ళు స్పృశిస్తూ వర్గీకరణ చేసే అవకాశం ఉంది, this is permissible as per the Law అని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

ఈ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు మద్ధతుగా చర్చలు జరుగుతున్న సందర్భంలో State Government under the leadership of Hon'ble Chief Minister Sri Revanth Reddy గారు.. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో మీరు ఢిల్లీ వెళ్ళండి, మీకు అనుకూలమైన అడ్వకేట్‌ను పెట్టుకోండి, రాష్ట్రప్రభుత్వం ఖర్చులు భరించడానికి సిద్ధంగా ఉందని చెప్పి క్యాటగిరైజేషన్‌కు అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం తరపున అఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది. అదే సందర్భంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ కూడా వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ ఫైల్ చేయడం, సుప్రీంకోర్టు ధర్మాసనంలో ఉన్న ఏడుగురు న్యాయమూర్తులలో ఆరుగురు దీనికి అనుకూలంగా తీర్పునివ్వడం జరిగింది. నిజంగా ఇన్ని సంవత్సరాల పోరాటం, ఇన్ని సంవత్సరాల కల ఈరోజు సాకారం కావడం చాలా గొప్ప విషయమని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకా దీనిగురించి చర్చోపచర్చలు చేయడం, దీనిని వ్యతిరేకించే ప్రయత్నం చేయడం ఏ న్యాయ సూత్రాలకు కూడా సరైనది కాదు అని నా ఆలోచన.

నేను ఒకమాట చెప్పాలి అనుకుంటున్నాను. ఈరోజు సమాజంలో డిమాండ్లన్నీ మేమెంతమంది ఉన్నామో మాకంత అనే డిమాండ్లు వస్తున్నాయి.. మనం కులగణన పైన చర్చ చేశాము. కులగణనలో ఎస్.సిలు, ఎస్.టిలు, బి.సిలు, మైనారిటీలు, ఓ.సిలు ఎంత మంది ఉన్నారు అని చాలా స్పష్టంగా మనం చెప్పాము. చెప్పడమే కాకుండా ఏమన్నాము, ఈ కులగణన ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనే మాట ఈరోజు మనం చెప్పాము.

నేనింకొక మాట కూడా మీకు చెప్పాలి. 2014వ సంవత్సరంలో తెలంగాణ ప్రజల సమైక్య పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన

సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్యన ఆస్తుల పంపకానికి సంబంధించిన విషయం వచ్చినపుడు, పాపులేషన్ ఆధారంగా, జనాభా ఆధారంగా 58 శాతం అస్సెట్స్ ఆంధ్రాకి, 42 శాతం అస్సెట్స్ తెలంగాణాకి ఇచ్చారు.

ఏ బేసిస్ మీద ఇచ్చారు? జనాభా దామాషా పైన ఇచ్చారు. కులగణన చేసిన తరువాత ఏమి చెప్తున్నాము? జనాభా దామాషాపైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్తున్నారు. అదే కదా మేము అడుగుతున్నది. అదే కదా మాదిగ, మాదిగ ఉపకులాలు 30 సంవత్సరాలుగా అడుగుతున్నది. మా జనాభా దామాషా పైన, జనాభా ప్రాతిపదికపైన డా బి.ఆర్. అంబేద్కర్‌గారు మాకు ఇచ్చిన ఆ రిజర్వేషన్లను మాకు వర్తింప చేయండి, సమ పాళ్ళలో వాటిని పంచండి అని అడుగుతున్నారు.

డా. బి.ఆర్. అంబేద్కర్‌గారి పైన గౌరవం ఉన్న వాళ్లు ఒక్క విషయాన్ని మాత్రం మర్చిపోవద్దు. డా. బి.ఆర్. అంబేద్కర్ గారు అనేక సందర్భాలలో, అనేక వేదికల పైన ఒక మాట చెపుతూ ఉండేవారు. Equal opportunities and equal rights అనే మాట ప్రతి సందర్భంలో వారు నొక్కి చెప్పేవారు. అలాంటి అవకాశం అందరికీ రావాలి. అవకాశాలు వచ్చినపుడే అందరూ ఎదగడానికి అవకాశం ఉంటుంది. అవకాశాలు రానపుడు వారి కేపబిలిటీస్, వారి క్యాలిబర్‌ని ప్రూవ్ చేసుకోవడానికి అవకాశం ఉండదు. కాబట్టి జనాభా దామషా పద్ధతిన షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లను సమపాళ్ళలో పంచాలి అన్నదే ఇందులో ఉన్న మూల సూత్రం.

ఇది ఏ కులానికీ, ఏ వర్గానికీ వ్యతిరేకం కాదు. దళితులందరం అన్నదమ్ముళ్ళమే. అందరం ఒకే సమూహంలో ఉన్నాము. బాలగోపాల్ అని ఒక సామాజిక కార్యకర్త ఉండేవారు. పాపం ఆయన చనిపోయారు. ఆయన గురించి ఒక మాట చెప్పాలి. ఉవ్వెత్తున దండోరా ఉద్యమం నడుస్తున్న రోజుల్లో బాలగోపాల్ గారు ఒక ఆర్టికల్ రాశారు. ఆ ఆర్టికల్‌లో ఆయన ఏమన్నారంటే – 'దళితులందరూ అణిచివేసిన సమూహం, అణిచివేతకు గురవుతున్న సమూహం. ఈ అణిచివేతకు గురవుతున్న సమూహంలో అసమానతలున్నాయని' బాలగోపాల్ గారు చెప్పారు. అసమానతలు ఉన్నాయి కాబట్టి సమానత్వం కొరకు వారి హక్కుల కొరకు ఈరోజు మాదిగ, మాదిగ ఉపకులాలు ఆందోళన చేస్తున్నాయి, దాన్ని మనం సమర్ధించాలని చెప్పారు.

అదేవిధంగా ఆనాడు ఆర్.ఎస్.యు మొదలుకుంటే ఆర్.ఎస్.ఎస్ వరకు అందరూ కూడా వర్గీకరణను సమర్ధించారు. ఏ ఒక్కరూ కూడా వర్గీకరణను వ్యతిరేకించలేదు. న్యాయం ఉన్నదని అనుకున్నారు. వీరికి నష్టం జరుగుతుందని, అన్యాయం జరుగుతుందని భావించారు. కాబట్టే ప్రతీ ఒక్కరూ కూడా వర్గీకరణకు మద్ధతుగా నిలబడ్డారని నేను ఈ సందర్భంగా మీ అందరికీ సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఒక్కటే. ఇంకా కాలయాపన జరగొద్దు. 30 సంవత్సరాలుగా నష్టపోయాము. 30 సంవత్సరాలుగా ఓపిక పట్టారు. మా దళిత బిడ్డలు చాలా మంది చనిపోయారు. వారి భవిష్యత్తును ఆగం చేసుకున్నారు, వారి ఉపాధిని, వారి ఉద్యోగాలను కోల్పోయారు. పోలీసు కేసులల్లో ఇరుక్కున్నారు, ఇప్పుడు కూడా జైళ్ళ చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. చాలా మంది వారి బంగారు భవిష్యత్తును ఈ ఉద్యమంలో కోల్పోయారు.ఇంకెన్ని సంవత్సరాలు ఓపిక పట్టాల్నో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఇంకేమాత్రం కాలయాపన చేయకుండా మాదిగ, మాదిగ ఉపకులాల యొక్క ఓపికను పరీక్షించకుండా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా ఇంకా మీనమేషాలు లెక్కించకుండా తక్షణమే దీని అమలుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చాలా చక్కటి నివేదిక ఇచ్చారు. ఎ,బి,సి,డి కేటగిరీలు గతంలో ఉండేది. ఈరోజు ఎ,బి,సి మూడు కేటగిరీలుగా దీనిని సభ ముందు పెట్టారు. దీనికి పూర్తి సంఘీభావాన్ని మేము తెలుపుతున్నాము. క్రీమీలేయర్ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నేను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను.

నేను ఎంఎల్ఏనే కావచ్చు, వివేక్ ఎంఎల్ఏనే కావచ్చు. కానీ మేము ఎంఎల్ఏలు అయినంత మాత్రాన మా కులం పోతలేదు. మా అవమానాలు పోతలేవు, మమ్మల్ని చిన్నచూపు చూసే పరిస్థితి మాత్రం పోతలేదు. కాబట్టి ఎన్ని సంవత్సరాలైతే కుల వ్యవస్థ ఈ సమాజంలో ఉంటుందో.. ఆ కుల వ్యవస్థ ద్వారా వచ్చిన అంటరాని తనం, అసమానతలు, అవమానాలను మేము భరిస్తూనే ఉన్నాము.

8.20 రా. ఒక ఎమ్మెల్యే అయినా, ఒక ఎం.పి. అయినా, ఒక మంత్రి అయినా వారిని ఒక ఎస్సీగానే చూస్తున్నారు. వారిని ఒక ఎస్సీ ఎమ్మెల్యేగా, ఒక ఎస్సీ ఎం.పి.గా, ఒక ఎస్సీ మంత్రిగానే చూస్తున్నారు తప్ప, ఎంత calibre ఉన్నా, ఇతరులతో పోటీపడి పనిచేసే skills ఉన్నా, ఇతరులతో పోటీపడి పరిపాలించే సమర్థత ఉన్నా, అనుభవం ఉన్నా, చివరికి వచ్చేవరకు ఇతను ఎస్సీ అని ముద్ర వేసి ఆ calibre నంతా కూడా తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ఏదో ఎమ్మెల్యే అయిపోయారు, ఎం.పి. అయిపోయారు, లేకపోతే మంత్రి అయిపోయారు అంటారు.

ఇందాక కూనంనేని సాంబశివరావు గారు మాట్లాడి వెళ్లిపోయారు. నేను వారిని అడగదలచుకున్నాను, ఇది మీ సిపిఐ పాలసీయా, లేకుంటే వ్యక్తిగతంగా మీరు చెబుతున్న అభిప్రాయమా? అది కూడా స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. నాకు తెలిసినంత వరకు సిపిఐ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోను క్రీమీలేయర్‌ను సమర్థించదు. కాని ఎందుకో కూనంనేని సాంబశివరావు గారు తొందరపడి మాట్లాడినారేమోనని నేను అనుకుంటున్నాను. క్రీమీలేయర్‌ను తిరస్కరించినందుకు నేను రాష్ట్రప్రభుత్వానికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. నేను ఒక్క విషయం చెప్పాలనుకుంటున్నాను. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ధైర్యం చేసి, రిస్కు తీసుకుని ఇవ్వాళ ఈ ప్రతిపాదనతో ముందుకు వచ్చారు. ఈ నివేదికను, కమిషన్ ఇచ్చిన రిపోర్టును అమలు చేయాలనుకుంటున్నారు. చాలా సంతోషం, మనందరం కూడా ఈ ప్రభుత్వానికి సంఘీభావం తెలుపవలసిన అవసరం ఉన్నది. కాని నా అభ్యర్థన ఏంటి అంటే చేవెళ్ల సభలో ఖర్గే గారు చెప్పారు స్వయంగా– కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్డు కులాల రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచుతామని చెప్పారు. ఇవ్వాళ ఈ సభలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేలో షెడ్యూల్డు కులాల పర్సెంటేజి 17.43గా ప్రభుత్వం చూపిస్తున్నది. గతంలో సమగ్ర కుల సర్వేలో కూడా షెడ్యూల్డు కులాల జనాభా 18 శాతంగా చూపించబడింది. నేను కోరుతున్నా, మా మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారిని, దామోదర్ రాజనర్సింహ గారిని, కోమటిరెడ్డిగారిని, ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. మాకు 18 శాతం రిజర్వేషన్ ఇవ్వండి, మా జనాభా ఈరోజు 18 శాతం ఉన్నది. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్డు కులాల రిజర్వేషన్‌ని 15 శాతం నుండి 18 శాతానికి కనుక పెంచితే, ఏ రకంగానూ లీగల్‌గా మీకు సమస్యలు రావు. ఎందుకంటే గతంలో రెండు పర్యాయాలు.. ఎన్టీరామారావు గారు ఆనాడు 14 శాతం ఉన్న షెడ్యూల్డు కులాల రిజర్వేషన్‌ను 15 శాతం చేశారు. అదే విధంగా 4 శాతం ఉన్న షెడ్యూల్డు ట్రైబ్స్ యొక్క రిజర్వేషన్‌ను 6 శాతం చేశారు. మొన్నటికి మొన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్‌గారు షెడ్యూల్డు ట్రైబ్స్ యొక్క రిజర్వేషన్‌ను 6 శాతం నుండి 10 శాతం చేశారు. ఇది రాజ్యాంగం ప్రకారమే మాకు దక్కవలసిన అవకాశం. మాకు దక్కవలసిన హక్కు ఇది. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. మీరు 15 శాతానికే పరిమితం చేయకుండా, 18 శాతానికి షెడ్యూల్డు కులాల రిజర్వేషన్‌ను పెంచి, ఆ 18 శాతంలో ఈ మూడు కేటగిరీలకు దామాషా పద్ధతిన ఇస్తే బాగుంటుందని చెబుతూ, ఆ రకంగా మీరు జీ.ఓ. ఇచ్చేటప్పుడు వీటన్నిటిని కూడా పరిగణనలోకి తీసుకుని, రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచి ఈ దామాషా ప్రకారం ఇచ్చి, మీరు ముందుకు పోతే బాగుంటుంది, ఆ రకంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నాను. ఇంకే మాత్రం కూడా ఆలస్యం చేయవద్దని నేను కోరుతున్నాను.

చివరిగా రెండు విషయాలు చెప్పాలనుకుంటున్నాను. డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు మా దళితులందరికీ ఆరాధ్య దైవం. వారే లేకుంటే మాలో చాలామంది ఈ సభకు వచ్చే వాళ్లమే కాదు. Open competitionలో మేము పోటీ చేసే వాళ్లం కాదు. మమ్మల్ని ఎన్నుకునే వాళ్లు కూడా కాదు. ఇవ్వాళ రిజర్వేషన్లు వచ్చాయి కాబట్టి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో డా. బి.ఆర్.

అంబేద్కర్‌గారు అణచివేతకు గురైన, అసమానతలకు గురైన, అంటరానితనానికి గురైన వర్గాలను పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో, సమానత్వం సాధించాలనే ఉద్దేశంతో ఆయన రిజర్వేషన్లు కల్పించాడు కాబట్టి ఈరోజు మాకీ అవకాశాలు వచ్చాయి. కాబట్టి ఆయన మాకు ఆరాధ్య దైవం. ఎవరికైనా, మా ఒక్కరికే కాదు, మొత్తం జాతి, భారత జాతి గర్వించే గొప్ప వ్యక్తి, మేధావి డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు. ఏ రకంగానైతే మాకు అంబేద్కర్‌గారు ఆరాధ్య దైవమో, అదే రకంగా ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణమాదిగ కూడా చాలా గొప్పవారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చాలామంది చాలా రకాలుగా, అనేక సందర్భాలలో, నేను కూడా విమర్శించి ఉండొచ్చు. కొన్ని విషయాల్లో విభేదించి ఉండవచ్చు. కాని 30 సంవత్సరాలు ఈ ఉద్యమాన్ని సజీవంగా నిలపగలిగినాడంటే, అది ఒక్క మందకృష్ణ తోనే సాధ్యం అయిందని నేనీ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈరోజు మూడవ వ్యక్తి, మా జీవితాల్లో ఆనాడు డా. బి.ఆర్.అంబేద్కర్‌గారు వెలుగులు నింపితే, మరొక్కసారి ఈరోజు మా జీవితాల్లో వెలుగులు నింపబోయే, భావి తరాల జీవితాల్లో వెలుగులు నింపబోయే గొప్ప వ్యక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రేవంత్‌రెడ్డి గారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశ చరిత్రలో నిలిచిపోతుంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కాబోతున్నది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అనేక రాష్ట్రాల్లో ఉన్న ఇతర మాదిగ, మాల కులాలకే కాకుండా, ఇతర కులాలు సరి అయిన రెప్రజంటేషన్ లేకుండా అవస్థలు పడుతున్నారో, ఇబ్బందులు పడుతున్నారో వాళ్లందరికీ కూడా ఉపయోగపడే విధంగా ఈ నిర్ణయం ఉంటుందని చెప్పి, నేనీ సందర్భంగా తెలియజేస్తూ, దళిత జాతుల పక్షాన, మాదిగ, మాదిగ ఉప కులాల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి మా జాతి రుణపడి ఉంటది. దీన్ని చిత్తశుద్ధితో అమలుచేసే ప్రయత్నం చెయ్యండి, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా కార్యాచరణ ప్రణాళిక ప్రకటించండని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వివేక్ వెంకటస్వామి(చెన్నూరు):- అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు thank you very much. మొదటగా ఒకటి, రెండు క్లారిఫికేషన్లు అధ్యక్షా. ఇంతకుముందు అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్స్‌లో చాలా పెద్ద సింహగర్జన సభ పెట్టుకున్నారు మాలలందరూ కలిసి అన్నారు. మీరు categorisation కి వ్యతిరేకంగా పెట్టుకున్నారు అని వారు చెప్పడం జరిగింది. ఒక క్లారిఫికేషన్ అధ్యక్షా. మాలల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది, చాలా తప్పుడు ప్రచారం జరుగుతున్నది, కేవలం మా జనాభా 10 శాతమే ఉన్నది, అని చాలా చోట్ల మాలలను కించేపరిచే లాగా మాట్లాడుతున్న సందర్భంలో, మాలలందరూ అనుకున్నారు, మన గౌరవం ఉండాలి, self-respect ఉండాలి అని చెప్పి, ఆ సింహ గర్జన సభ పెట్టుకోవడం జరిగింది. ఆ మీటింగ్‌లో మాట్లాడేటప్పుడు కూడా చాలా సార్లు క్లారిఫై చేసినప్పటికి కూడా,అందరూ వ్యతిరేకంగా మాట్లాడినారు అని తప్పుడు ప్రచారం చేశారు. ఆ మీటింగు కేవలం మాలల self-respect గురించి చెప్పడానికి ఆ సభను మేము పెట్టుకున్నాము. ఆ మీటింగులో ఒక రిజల్యూషన్ పాస్ చేసినాము. ఏమని రిజల్యూషన్ పాస్ చేశామంటే ఈ ఎస్సీ కులానికి చెందిన population-wise లెక్కలు తీసుకోండి, 20 శాతం రిజర్వేషన్ పెంచాలని ఆ మీటింగులో మేము రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. దాంతో పాటు ఇంకో రిజల్యూషన్ కూడా పాస్ చేశాము. మీరు caste census చేసినప్పుడు, నిర్ణయాలు తీసుకున్నప్పుడు రాహుల్ గాంధీగారు చెప్పినట్లు caste census చేయాలి, దేశవ్యాప్తంగా ఈ caste census చేయాలి అన్నారు. ఆ caste census ని మీరు ఫ్రెష్‌గా చేసి, నిర్ణయాలు తీసుకోవాలని చెప్పి, మేము రెండవ రిజల్యూషన్ పాస్ చేశాము. ఇప్పుడు కూడా మేము ఇదే చెబుతున్నాము. 2011లో ఏదైతే caste census తీసుకున్నారో, అప్పుడు combined Andhra Pradesh ఉన్నది. ఎవరు, ఎంత జనాభా ఉన్నారో లెక్కలు తీశారు.

అందరికి తెలిసిన విషయమే. ఆంధ్రాలో అప్పుడు అందరూ మంచిగా చదువుకుంటారు, ఈ రిజర్వేషన్ వలన చాలామందికి ఎక్కువ పోస్టులు, ఎక్కువ మంది beneficiaries ఆంధ్ర ప్రాంతం నుండి ఉండేవారు. తెలంగాణ వచ్చిన తరువాత కూడా, మేము అప్పుడు ఉద్యమం చేసిన సమయంలో కూడా చాలామంది మా సోదరులు మందా జగన్నాథంగారు, సర్వే సత్యనారాయణగారు వీళ్లందరూ కూడా చర్చించుకున్నప్పుడు దీని విషయం గురించి కూడా చర్చ జరిగింది అధ్యక్షా. ఏమని? నిజంగా తెలంగాణ వచ్చిన తరువాత మనకు అందరికీ కూడా సమానంగా opportunities వస్తాయని చెప్పి, ఆ రోజుల్లో మేము మాట్లాడుకోవడం జరిగింది. ఇప్పుడు ఈరోజు షమీమ్ అక్తర్‌గారు ఏదైతే కమిషన్ రిపోర్టు ఇచ్చారో, ఆ రిపోర్టు ప్రకారంగా మీరు చూసుకుంటే, నేను ఎప్పుడూ చెప్పేవాడిని, ఏదైతే difference ఉందో, ఆ difference is not more than 7 to 8 percent అని చెప్పినానో అది మనకు ఇందులో స్పష్టంగా కనబడుతుంది.నేను ఇదే కోరుతున్నాను. అందరూ కూడా మాట్లాడినారు. రేవంత్‌రెడ్డి గారు మంచిగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. సభ్యులందరూ కూడా ఈరోజు మాట్లాడినారు. ఈ రిజర్వేషన్‌ను పెంచితే అందరూ కూడా రేవంత్‌రెడ్డి గారిని మెచ్చుకుంటారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ already resolution pass చేసింది చేవెళ్లలో జరిగిన సభలో 18 percent చెయ్యాలని చెప్పి. ఇప్పుడు ఈరోజు కుల గణనలో కూడా స్పష్టంగా ఎస్సీల సంఖ్య 17.4 పర్సెంట్ అని చెప్పి already చెప్పడం జరిగింది. దీనితో పాటు ఈ రిజర్వేషన్ కూడా పెంచితే చాలా బాగుంటుందని చెప్పి, నేను మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

8.30 రా. ఇంకొక మూడునాలుగు నిమిషాలు మాట్లాడుతాను అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు డిస్ప్యూట్ చేసిన స్టేట్‌మెంట్‌లో రెండు మూడు అంశాలు కూడా మెన్షన్ చేసారు. హర్యానా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలకు మా టీం మెంబర్స్ వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకొని రావడం జరిగింది. ఆ మూడు రాష్ట్రాలలో కూడా రిజర్వేషన్ శాతాన్ని పెంచడం జరిగింది. పంజాబ్‌లో 20 శాతం కన్నా ఎక్కువ పెంచారు. హర్యానాలో 20 శాతానికి, తమిళనాడులో కూడా 3 శాతానికి పెంచి కేటగిరైజేషన్ చేయడం జరిగింది. మనం 20 శాతం రిజర్వేషన్స్ ఖచ్చితంగా పెంచే అవకాశం ఉన్నందున్న వీటిని కూడా దృష్టిలో పెట్టుకొని అందరూ ఆలోచించాలని కోరుతున్నాను.

అందరూ సుప్రీంకోర్టు డెసిషన్స్, హోమోజీనియస్, హెటిరోజీనియస్ గురించి మాట్లాడుతున్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆర్టికల్ 341 ఒక హోమోజీనియస్, హెటిరోజీనియస్ కాదని ఆనాడే చెప్పారు. ఆకాలంలో ఏవిధంగా బ్రిటీష్ డివైడ్ అండ్ రూల్ చేయడం జరిగిందో, ఎస్సీలలో కూడా డివైడ్ అండ్ రూల్ ఉంటుందని దీనిని హోమోజీనియస్‌గా డా. బాబాసాహె బ్ అంబేద్కర్ గారు చెప్పడం జరిగింది.

చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌గారు ఈ జడ్జిమెంట్ ఇచ్చినప్పుడు నేను ఈ విషయం గురించి చాలా సార్లు బయట కూడా మాట్లాడడం జరిగింది. గోరేగావ్ సంఘటన మీఅందరికీ తెలిసిందే. అప్పుడు దళితులందరూ కూడా పేష్వాలకు వ్యతిరేకంగా పోరాడి గెలవడం జరిగింది. చంద్రచూడ్‌గారు కూడా ఒక పేష్వానే అధ్యక్షా. వారు మనసులో దళితులకు ఏ విధంగా డివైడ్ అండ్ రూల్ చేయాలనే విధంగానే జడ్జిమెంట్లు ఇవ్వడం జరిగింది. మేము కూడా జడ్జిమెంట్‌ను ఇంప్లిమెంట్ చేయమని చాలా సార్లు చెప్పడం జరిగింది. మీరు సుప్రీంకోర్టు Empirical Data ద్వారా నిర్ణయాలు తీసుకోవాలనే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందో నేను గౌరవ మంత్రిగారి Empirical Dataను, షమీమ్ అక్తర్ గారు ఇచ్చిన డేటాని పరిశీలించే అవసరం ఉంది. ఎందుకంటే మాల వర్గాల్లో నిజమైన ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్ ఉన్నాయో లేదో అని చాలా మందికి ఆందోళనలు, భయాలు ఉన్నందున సరైన ఫిగర్స్, ఫ్యాక్ట్స్ ద్వారా చేస్తే చాలా బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి ఈ స్టేట్‌మెంట్ ప్రకారం దళితులకు చేయాలని మనం ఏదైతే ఆలోచిస్తున్నామో, బడ్జెట్‌లో కూడా ఆ విధంగానే చేయాలని నేను ముఖ్యమంత్రిగారిని చాలా సార్లు కోరడం జరిగింది. నిజంగానే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా సోషల్ జస్టిస్ చేస్తున్నది. ఈ విషయాన్ని శాసన సభలో ఉన్న శాసన సభ

వ్యవహారాల శాఖ మంత్రిగారు గౌరవ భట్టి విక్రమార్క మంత్రిగారికి కమ్యూనికేట్ చేసి, వచ్చే బడ్జెట్‌లో 15 శాతం ఇచ్చే విధంగా చేయాలని, 15 శాతం కాదు 18 శాతం ఇచ్చినా తప్పులేదు కాబట్టి, 18 శాతం కేటాయిస్తే బాగుంటుంది.

ఎందుకంటే, గతంలో ఎస్సీ ఎంట్రప్రెన్యూర్స్‌కి సబ్సిడీ ఇస్తామని చెప్పిన స్కీమ్ ఉంది. ఇంతకు ముందు సాంబశివరావుగారు కూడా చెప్పారు. మీరు మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ సబ్ ప్లాన్‌కు కాన్‌స్టిట్యూషన్ అథారిటీ ఇస్తున్నామని అసెంబ్లీలో పాస్ చేసిన దాని ప్రకారంగానే ఇంప్లిమెంట్ చేస్తే చాలా బాగుంటుంది. ఎందుకంటే 4,5 సంవత్సరాల నుండి ఎస్సీ ఎంట్రప్రెన్యూర్స్‌కి సబ్సిడీ రాకపోవడం వల్ల వస్తున్న వడ్డీద్వారానే సబ్సిడీకి చెల్లించవలసి వస్తుంది. వీరికి అసలే లాభం లేదు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వారిని కూడా డిమాండ్ చేయడం జరిగింది. అన్ని కాంట్రాక్టులలో ఎస్సీలకు 15 శాతం వాటా ఇవ్వాలని ఆ రోజుల్లో చెప్పడం జరిగింది. అప్పుడు ఎస్సీ కాంట్రాక్టర్స్‌కి ఇరిగేషన్ మరియు ఇతర ప్రాజెక్టులలో మూడు కోట్ల రూపాయల వరకు వారికి ఇవ్వాలని ఒక ప్రపోజల్ పోయింది కానీ దాన్ని ఇంప్లిమెంట్ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అది చేయాల్సిన అవసరమున్నది. దీన్ని తప్పనిసరిగా మనం ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

చేవెళ్ళ రెజల్యూషన్ విషయానికి వస్తే, దానిలో స్పష్టంగా మాల, మాదిగ కార్పోరేషన్స్ స్థాపించాలని మన శ్రీధర్‌బాబు గారు మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. శ్రీధర్‌బాబు గారూ మాల, మాదిగ కార్పొరేషన్స్‌ను తొందరగా స్థాపించండి. ఎందుకంటే నేతగాని కార్పొరేషన్‌ను కూడా స్థాపిస్తామని చెప్పి ముఖ్యమంత్రి గారు మొన్న ఎన్నికల సమయంలో కూడా ప్రామిస్ చేశారు. నేతగాని మూడవ పెద్ద కమ్యూనిటీ అని ఈ పాపులేషన్ ఫిగర్స్‌లో కూడా స్పష్టంగా కనబడుతుంది. గతంలో అడిగినప్పుడు ముఖ్యమంత్రి గారు లేదు ఇప్పుడు కొంచెం బిజీగా ఉన్నాము, తొందరలోనే ఈ కార్పోరేషన్స్ చేస్తామని చెప్పి వారు మాటివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా దీనిని దృష్టిలో పెట్టుకొని వచ్చే బడ్జెట్‌లో ప్రకటించాలని చెప్పి నేను కోరుతున్నాను. కార్పొరేషన్స్ ఛైర్మన్స్ మరియు డైరక్టర్స్‌లో కూడా మాకు 18% వాటా ఇవ్వాలని శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను. ఎందుకంటే మొన్న ఇన్‌జస్టిస్ అయింది. దాన్ని ఈ సారి సరిదిద్దాలని చెప్పి మిమ్మల్ని కోరుతున్నాను. చివరిగా అధ్యక్షా, ఇంపరికల్ డెటా ఏదైతే ఉన్నదో దాన్ని ఓపెన్‌గా అనౌన్స్ చేసి మాకు కూడా రిపోర్టు ఇస్తే చాలా మందికి ఉన్న భయానికి క్లారిఫికేషన్ చేయగలుగుతాము. తప్పనిసరిగా 18% రిజర్వేషన్స్ చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఇప్పటికే రాత్రి 8.30 అయినందున 5 నిమిషాల కంటే ఎక్కువ సమయం మాట్లాడవద్దని, గౌరవ సభ్యులందరూ సమయ పాలనను పాటించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. సమయం దాటి మాట్లాడితే బెల్ కొడతాను.

శ్రీ వేముల వీరేశం (నకిరేకల్):- మాట్లాడడానికి కొంచెం సమయం కావాలి అధ్యక్షా. ధన్యవాదాలు అధ్యక్షా. యావత్ తెలంగాణ మాదిగ, మాదిగ ఉపకులాలు, భారతదేశంలో అనేక రాష్ట్రాలలో ఉన్నటువంటి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలందరూ ఒక ఉత్కంఠతతో ఎదురు చూస్తున్న రోజు ఈరోజు. ఒక చారిత్రాత్మకమైనటువంటి ఘట్టం, ఒక చారిత్రాత్మకమైనటువంటి చర్చ, తెలంగాణ అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏం జరిగింది, ఏం జరగబోతుంది అనే ఒక ఉత్కంఠతతో మా జాతి అంతా అసెంబ్లీ దిక్కు, ముఖ్యమంత్రిగారి దిక్కు చూస్తున్న సందర్భం అధ్యక్షా. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు నిండు హృదయంతో, బరువెక్కిన హృదయంతో ఒక మంచి నిర్ణయాన్ని యావత్ తెలంగాణలో మాదిగ సామాజిక వర్గానికి ఒక భరోసాను, ఒక విశ్వాసాన్ని ఇచ్చేటటువంటి ఒక ప్రకటన ఈ అసెంబ్లీ నుండి చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారికి, గౌరవ మంత్రివర్యులు దామోదరం రాజనర్సింహ అన్నగారికి, గౌరవ మంత్రివర్యులు సీతక్కగారికి, గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకరన్న గారికి మా జాతి తరఫున చేతులు జోడించి నమస్కారం తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది ఈ ఒక్క రోజు సమస్య కాదు, దశాబ్దాల తరబడి మా జాతి, మా జాతికి సంబంధించిన ఉపకులాలు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్న ఒక అంశం ఇది. స్వయంగా గౌరవనీయులు మంద కృష్ణమాదిగ గారు దశాబ్దాల తరబడి ఈ ఉద్యమాన్ని చెమటోడ్చి సమాజంలో అందరినీ ఆలోచింపచేసి అన్ని వర్గాల, అన్ని సమూహాల మద్దతును కూడగట్టుకొని ఈ స్టేజికి తీసుకొచ్చారు. ఈ ఉద్యమాన్ని, ఉద్యమ ఆకాంక్షను గుర్తించి, గౌరవించి, ఇది న్యాయమైన పోరాటమని భావించిన కాంగ్రెస్ పార్టీ గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు, కేంద్రంలో మల్లికార్జున ఖర్గేగారు, రాహుల్ గాంధీగారు, తెలంగాణలో మాదిగ, మాదిగ ఉపకులాలు చేస్తున్నటువంటి పోరాటంలో, డిమాండ్‌లో న్యాయం ఉంది. ఈ వర్గాల పక్షాన ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ నిలబడింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వండి, ఎస్సీ కేటగిరైజేషన్ చేస్తావమని చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించడంతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఈరోజు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్‌అన్నగారు దీని కోసమే ఆలోచన చేశారు.

8.40 రా. అధ్యక్షా, ఈ సమస్య పరిష్కారం కోసమే నిరంతరం ఆలోచన చేసేవారు. ఈ విషయంపై సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోంది. ఎస్సీ శాసనసభ్యులమైనా మా కంటే ఎక్కువగా తనే పర్స్యూ చేసి, మమ్మల్ని పిలిచి, దామోదర రాజనర్సింహ గారి ఆధర్యంలో ఎస్సీ శాసన సభ్యులైన మీరు మంచి లాయర్‌ను పెట్టుకొని ఫాలో చేసి జడ్జిమెంట్‌ను తీసుకురండని, ఈ వర్గాలకు న్యాయం చేసే బాధ్యత, క్యాటగరైజేషన్ చేసే బాధ్యత నాదని ప్రకటించిన దానికనుగుణంగానే ఈ రోజు అసెంబ్లీ ముందు ప్రవేశపెట్టి మా జాతి ప్రజల కళ్ళల్లో ఆనందం, గుండెల్లో విశ్వాసం నింపినందుకు మాదిగ సామాజిక వర్గం వారు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

అధ్యక్షా, మా బ్రతుకులు ఏ విధంగా ఉండేవంటే, మురికి కుప్పల కాడ మా జీవితాలుండేవి, కూలీ మీద ఆధారపడి మా జీవితాలుండేవి. ఎట్టి బ్రతుకులు మావి, మా ఎతలు, మా బాధలు తీర్చేటువంటి నరుడు, నాధుడు ఎవరున్నారని ఎదురుచూస్తున్న రోజుల్లో డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు ఇచ్చిన రిజర్వేషన్లు మా జీవితాల్లో వెలుగులు నింపాయి. కానీ, ఆ వెలుగులను సజీవంగా మా పల్లెలకు చేర్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలుపుతున్నాను. సజీవంగా మమ్మల్ని వెలుగులోకి తీసుకొచ్చింది, సజీవంగా మమ్మల్ని నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా. ప్రభుత్వ హాస్టళ్ళు పెట్టి మమ్మల్ని విద్యవైపు మళ్ళించింది కూడా కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు సగర్వంగా తెలుపుతున్నాను. అటువంటి పరిస్థితుల నుండి మొదలైన మా జీవితాల పక్షాన నిలబడిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, నేడు రాహుల్ గాంధీ, ఈ రోజు మల్లికార్జున ఖర్గే గారు మొత్తంగా ఈ జాతి కోసం ఆలోచిస్తూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎస్సీల, మాలల, మాదిగల పక్షపాతి, సబ్బండ వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నామకరణం చేసుకుందనే విషయాన్ని తమరి ద్వారా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, మేము ఒకటే అడుగుతున్నాము. ఇంత మంచి చర్చను అసెంబ్లీ ద్వారా తెలంగాణ ప్రజలకు ఆవిష్కరించి, చర్చ పెడితే మా సోదరులు, మా ప్రతిపక్షంలో ఉండే సహచర ఎమ్మెల్యేలు ఈ చర్చను కూడా వినడానికి ఇష్టపడట్లేదు. ఆనాడు 2014లో ఇదే అసెంబ్లీలో ఉన్నాను. అఖిలపక్షాన ఢిల్లీకి తీసుకుపోతామన్నారు, తీసుకోపోలేదు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామన్నారు, చేయలేదు. దళితుడిని దగా చేశారు, దళితుడిని మోసం చేశారు. కాబట్టి దళితులకు వ్యతిరేకమైనటువంటి దళిత ద్రోహి పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, వారు సభలో లేరనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. ఈ రోజు వారు సభ నుండి వెళ్ళిపోయి యావత్ తెలంగాణాలో ఉండేటువంటి దళిత సామాజిక వర్గాల దృష్టిలో ఒక ద్రోహులుగా ముద్ర వేసుకున్నారని చాలా స్పష్టంగా చెబుతున్నాను. ద్రోహులుగా ముద్ర వేసుకోవడమే కాకుండా దళిత ఉద్యమాన్ని అణచివేయడంలో, దళిత నాయకున్ని జైలులో పెట్టడంలో కూడా వారే ముందున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ వాస్తవాలను మాట్లాడితే, ఈ వాస్తవాలన్నీ చర్చకు వస్తే భరించే శక్తి లేక గౌరవ ముఖ్యమంత్రి గారికి దళిత వర్గాల నుండి, దళిత శాసన

సభ్యులనుండి వస్తున్న ఆదరణ, యావత్ దళిత సమాజం తెలంగాణ రాష్ట్రంతోపాటు తెలుగు రాష్ట్రాలు భారతదేశంలో అన్ని రాష్ట్రాల చరిత్రలో రేవంత్ రెడ్డి గారి పేరు లిఖించబడటం ఇష్టం లేక, నచ్చక వారు వెళ్ళిపోయారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలుపుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ఎస్సీ, ఎస్టీ ఉపకులాల పట్ల తనకు ఉన్న ప్రేమ, చిత్తశుద్ధి ఈ రోజుతో మొదలుకాలేదు. ఆ రోజు దండోర ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని మమల్ని వెన్నుదట్టి లేపిండు, మా వెంట నడిచిండు, మాతో ధర్నాలలో కూర్చుండు, మాతో ఆందోళనలో కూర్చుండు అందుకే తనకు చిత్తశుద్ధి ఉందని స్వయంగా మందకృష్ణగారే ప్రకటించారు. కాబట్టి, ఆ చిత్తశుద్ధితోనే ఈ వర్గాల కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగితిస్తూ వారికి పాదాభివందనాలు తెలుపుతున్నాను. మా జాతి మొత్తం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుంది, కాంగ్రెస్ పార్టీతోనే మా జాతి ఉంటుందని, కాంగ్రెస్ పార్టీనే మాకు శరణ్యమని మేము భావిస్తామని తెలుపుతూ, గౌరవ పెద్దలు వివేక్ అన్న చెప్పనట్లుగా మాదిగ, మాల జాతులకు కార్పోరేషన్‌లో కూడా అవకాశమివ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, మా సోదరుడు వీరేశం గారు చెప్పినట్లుగా ప్రజల కోసం ప్రజాప్రతినిధులుగా పాటుపడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నది. ఈ రోజు చరిత్రలో నిలిచిపోయేటువంటి రోజు. బడుగు బలహీన వర్గాలకు చెందిన 90 శాతం మంది ప్రజలకు సంబంధించిన చర్చతో పాటు, అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరం లోపే దీనిని కార్యరూపం దాల్చి ఈ రోజు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సందర్భంలో.., బీసీలకు సంబంధించి గాని, దశాబ్దల పాటు ఆరాటం, పోరాటం చేసి ఎంతోమంది చనిపోయిన ఏబీసీడీ వర్గీకరణపై చర్చ జరుగుతుంటే, గతంలో దళిత ముఖ్యమంత్రి అని, బీసీ బంధు అని, రకరకాల మోసాలు చేసి సభ నుండి.., గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల పేద ప్రజలు బాగుపడడం చూడలేక వారు సభను బహిష్కరించడం బాధాకరం. సభ్యులు వీరేశం గారు చెప్పినట్లుగా, ఈ రోజు ప్రతిపక్ష నాయకుడు ముఖ్యంగా తెలంగాణ ప్రజలందరూ గమనించాలి. నిన్న మొన్ననే ఎక్కువ ప్రగల్భాలు పలికి మా ప్రతాపం చూపిస్తామన్నారు. మా ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలోనే వర్గీకరణతోపాటు బలహీన వర్గాలకు సంబంధించిన ఈ కార్యక్రమం తీసుకుంటే, ప్రతిపక్ష నాయకుడు రాలేదంటే అయన ప్రతిపక్ష నాయకుడా లేకుంటే రాజీనామా చేసి ఈ సభకు రాకుండా ఉంటేనే మంచిది. ఎందుకంటే ఇంత మంచి చర్చ జరుగుతున్నప్పుడు సభకు వారు రాలేదు. ఈ సమయం వచ్చినందుకు తెలంగాణ ప్రజలందరూ సంతోషిస్తున్నారు. వారు ఈ విధంగా సభనుండి బీసీల పేరు మీద మాకు అవకాశం ఇవ్వలేదని చెప్పి వాకౌట్ చేయడం ఖండిస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- గౌరవ సభ్యులందరికీ ముఖ్యంగా దళిత సోదరులకే మాట్లాడేందుకు ఎక్కువ అవకాశం ఇస్తున్నాను. దయచేసి మిగతా సభ్యులు వారికి అవకాశమివ్వాలని కోరుతున్నాను.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (ధర్మపురి):- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. దాదాపు 30 సంవత్సరాల పోరాటం తరువాత ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కల నెరవేరింది. ఎస్సీల వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తొలి నుండి వెన్ను దన్నుగా నిలిచింది. అణగారిన వర్గాల అభివృద్ధి ఎస్సీల అభ్యున్నతే లక్ష్యంగా సామాజిక సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తొలి నుండి కట్టుబడి ఉంది. అసమానతలు రూపుమాపి సమసమాజాన్ని రూపకల్పన చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం. 2004లో ఉమ్మడి రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, గతంలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగ సవరణ కోసం శాసనసభలో తీర్మానం చేయడం జరిగింది.

అదేవిధంగా, దళితనేత ఈ తీర్మానానికి అనుగుణంగా, నాటి ప్రభుత్వం 2007లో కేంద్ర ప్రభుత్వ అధికారంలో ఉషామెహ్రా కమీషన్ నియమించి, దీని ద్వారా సంవత్సర

కాలంలో ఆ రోజు ఈ వర్గీకరణ, మాదిగ ఉపకులాలకు ఉన్నటువంటి ఆవశ్యకత, మాదిగ ఉపకులాలకు సంబంధించి జరుగుతున్న అన్యాయాన్ని ఉషామెహ్రా కమీషన్ మా రాష్ట్రపతికి అందజేసింది. తొలి నుండి అండగా ఉండి డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారిని రాజ్యాంగ సభకు కాంగ్రెస్ పార్టీ పంపించింది.

అదేవిధంగా, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తొలి కేబినెట్‌లో డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారిని న్యాయశాఖ మంత్రిగా నియమించారు. అదే విధంగా బాబు జగ్జీవన్ రాం గారిని కీలకమైన రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మరియు రైల్వే శాఖ మంత్రిగా నియమించారు. ప్రభుత్వం గాని, పార్టీ పదవులకు గాని ఎస్సీ నేతలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేసిన విషయాన్ని మీ ద్వారా తెలుపుతున్నాను. 1960–62లో దామోదర సంజీవయ్య గారిని దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో నియమించారు. అదేవిధంగా ఏఐసీసీ అధ్యక్షునిగా, మొదటినుండి ఈ దేశంలో దళితులకు పేదవారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్న సందర్భంలో, ఈ రోజు నేను ఒకటి చెప్పదలచుకున్నాను.

8.50 రా. ఒక మాదిగ వర్గం నుంచి వచ్చిన వాడిగా, మా తండ్రి పెద్దపల్లిలో ఒక హరిజన వాడలో పుట్టారు. అది ఒక పూరి గుడిసె. నేను ఒక ఉదాహరణను మా సభ్యులందరికి కూడా మనవి చేసుకుంటున్నాను. అధ్యక్షా, ఆ రోజు నేను ఎనిమిదవ తరగతి చదువుకుంటున్నాను. నా దగ్గరి మిత్రుడు మోహన్ రావు జనగాం దొర వారి కొడుకు. అక్కడున్న దేవాలయం ప్రక్కన చిన్నజీయర్ స్వామి వచ్చారని నన్ను సైకిల్ మీద తీసుకువెళ్ళాడు అధ్యక్షా. ఆ నడిపెల్లి మోహన్ రావు నా చిన్ననాటి దోస్తు. ఇద్దరం కలిసి వెళ్తే అక్కడంతా అగ్రవర్ణానికి సంబంధించిన పెద్దలే ఉన్నారు. నన్ను చూసి అతన్ని ఇక్కడికి ఎందుకు తీసుకువచ్చావు అనే పరిస్థితులు ఉండేవి. ఆ విధమైన నేపథ్యం నుంచి మేము వచ్చినవాళ్ళము. అంటే ఎక్కడ చూసినా ఒక అవమానం. ఎక్కడ చూసినా వీడు దళితుడు ఇక్కడికి ఎందుకు వచ్చాడనే విధంగా మా మీద ఒక చిన్నచూపు ఉండేది. మా అమ్మమ్మ వాళ్ళు కట్కూరు, భీమదేవరపల్లి మండలంలో ఉండేవారు. మా చిన్నప్పుడు మా అమ్మమ్మ వాళ్ళ ఊరికి పోతే మా ఎస్సీ కాలనీ చివరికి ఉండేది అధ్యక్షా. అక్కడికి జామకాయలు, మామిడికాయలు అమ్ముకునే వాళ్ళు వచ్చేవాళ్ళు. వస్తే ఏమి చేసేవారంటే జోకిన తరువాత మామిడికాయలను కానీ, జామకాయలను కానీ మీద నుంచి వేసేవాళ్ళు. నేను మా అమ్మమ్మతో ఏంటిది అని అన్న. మనం మాదిగోళ్ళమి బిడ్డ, మనల్ని ముట్టుకోరు బిడ్డ అని అనేవారు. నేను గట్టిగా చేయి దొరకబట్టిన అధ్యక్షా.

అధ్యక్షా, ఆ వర్గం నుంచి ఎన్నో కష్టాలు అనుభవించి, ఎన్నో అవమానాలు భరించి ఈ స్థాయికి వచ్చిన వాళ్ళము. ఈ రోజు 30 ఏళ్ళ మాదిగ ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించి మొదటి సారి గౌరవ సుప్రీం కోర్టులో చర్చకు వచ్చినప్పుడు నేను గౌరవ శాసన సభ్యులందరం, గౌరవ పెద్దలు దామోదర్ రాజనర్సింహ గారి నేతృత్వంలో ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్ళాము. ముఖ్యమంత్రి గారు ఒకటే అన్నారు. లక్ష్మణ్ కుమార్ మీ మాదిగ శాసనసభ్యులు, మాదిగ ఉప కులాల శాసనసభ్యులకు నేను మనవి చేసేదేంటంటే మీకున్న కష్టాలు, మీకున్న ఇబ్బందులు జెడ్‌పిటిసీ అప్పటి నుంచి మా మహబూబ్‌నగర్ ప్రాంతం కానీ, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో మీ కష్టాలను వ్యక్తిగతంగా చూసిన నేను చెబుతున్నాను. దామోదర్ రాజనర్సింహ గారి నేతృత్వంలో గౌరవ మీ శాసన సభ్యులు, దళిత నాయకులందరూ కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళండన్నారు.

సుప్రీం కోర్టులో అత్యంత ఖరీదు గల అడ్వకేట్‌ను మీరు పెట్టి మాదిగ ఉపకులాలకు సంబంధించినవాదన మొత్తం కూడా వినిపించుమని ఆదేశాలివ్వడం జరిగింది. దానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారి దగ్గరకి మేము శాసన సభ్యులందరం, నేను గానీ, రాజనర్సింహ గారుగానీ, లక్ష్మీకాంత రావు, సత్య నారాయణ, వీరేశం, సామేల్ గార్లందరం కలిసి వెళ్ళాము. రోజుల కొద్ది ఆయనతో కూర్చొని మాట్లాడాము. తిరిగి ఢిల్లీ కూడా వెళ్ళాము. ఢిల్లీలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మాదిగలకు సంబంధించిన ఉపకులాల సంబంధించి ఉన్న ఇబ్బందులు, మన ప్రాంతానికి సంబంధించిన అన్యాయం గురించి మాట్లాడాము. ఆ రోజు అక్కడున్న దళిత సంఘాలు కూడా రావడం జరిగింది. మన తెలంగాణ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మేమందరం కూడా ఖరీదు గల అడ్వకేట్‌తో మా

వాదన కూడా వినిపించడం జరిగింది. దాని నేపథ్యంలో గౌరవ సుప్రీం కోర్టులో ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం, జడ్జిమెంట్ వచ్చిన 30నిమిషాల లోపే మాదిగ ఉపకులాలకు సంబంధించిన వర్గీకరణ విషయంలో అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఖచ్చితమైన ప్రకటన చేసి, కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఆ సబ్ కమిటీ అధ్యక్షుడిగా గౌరవ కేబినెట్ మంత్రి ఉత్తమ్ కుమార్ గారిని, సీతక్క గారిని, పొన్నం ప్రభాకర్ గారిని అలాగే మా నాయకుడు శ్రీధర్ బాబు గారిని, వారందరిని సబ్ కమిటీలో పెట్టి, ఇక్కడ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సబ్ కమిటీ నిర్ణయాలు సబ్‌మిట్ చేయడం జరిగింది.

అదే విధంగా ఏక సభ్య కమిటీ చైర్మన్‌గా షమీమ్ అక్తర్ గారిని నియమించారు. ఈ రోజు తక్కువ సమయంలో.., నేను గ్రామీణ ప్రాంతంలో ఉండేవాడిని. నేను జిల్లా పరిషత్తు చైర్మన్‌గా పని చేశాను. అదే విధంగా గ్రామాల్లో మమ్మల్ని ఏమని అడిగారంటే మీ వర్గీకరణ ఎప్పుడు జరుగుతుంది, మనకు ఎప్పుడు న్యాయం జరుగుతుంది అంటే మేము ఒకటే మాట చెప్పాము. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారు ఈ రాష్ట్రంలో అధికారం రానప్పుడే చేవెళ్ళలో చెప్పారు. ఖచ్చితంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాము. నూటికి నూరు శాతం అధికారంలోకి రాగానే చేస్తామని మాటిచ్చారు. మా గౌరవ ముఖ్యమంత్రి గారు జడ్జిమెంట్ వచ్చిన 30నిమిషాల లోపే దామోదర్ రాజనర్సింహ గారు, శాసన సభ్యులందరం ఈ సభ ద్వారా కేబినెట్ మంత్రి వర్గం అంతా కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఖచ్చితంగా వర్గీకరణలో రాష్ట్ర ప్రభుత్వం మంచి అభిప్రాయాన్ని వెలిబుచ్చి ఈ మాదిగ వర్గానికి మేలు చేస్తుందనే ఆశాభావంతో ఉన్నాము. ఈ రోజు గొప్ప దినం అధ్యక్షా. మాదిగ జాతిలో పుట్టిన వాడిగా, ఈ రోజు ఈ వర్గీకరణలో రాష్ట్రంలో జరగడం మనస్ఫూర్తిగా మాకు చాలా సంతోకరం.

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారికి, అదే విధంగా రాహుల్ గాంధీ గారికి ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో, తెలంగాణ రాష్ట్రానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మొన్న ఈ మధ్య మా శాసన సభ్యులందరం వెళ్ళి అన్నా, ఎప్పుడవుతుంది అంటే మీరెప్పుడు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదు. మీ వర్గానికి న్యాయం చేసే బాధ్యత నాదని మాట్లాడారు. ఎందుకంటే వ్యక్తి గతంగా అధ్యక్షా, పూర్వ కరీంనగర్ జిల్లాలో పెద్దలు శ్రీధర్ బాబు గారు ఉంటారు. జడ్‌పిటిసి చైర్మన్ అయినప్పుడు శ్రీధర్ బాబు గారింటికీ ఎప్పుడు వెళ్ళినా కూడా ఒక దళిత వర్గం నుంచి వచ్చినా కూడా సమానంగా మాకు గౌరవం ఇచ్చారు. ఆ కమిటీలో వారు సభ్యులుగా ఉన్నారు. ఆ ప్రాంతానికి సంబంధించిన మాదిగల కష్టాలు, ఇబ్బందులన్నీ పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, సీతక్క గారికి, పొన్నం ప్రభాకర్ గారికి, శ్రీధర్ బాబు గారందరికి తెలుసు కాబట్టి మరి ఇంత పెద్ద గొప్ప నిర్ణయానికి, మన ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా మా జాతి పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా మా ధర్మపురి నియోజకవర్గం, ఆ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులతో నేను శాసన సభ్యుడిగా ఈ సభలో ఎన్నిక కావడం, నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ముప్పై సంవత్సరాల వర్గీకరణ కలను సభ తీర్మానం చేయడం, రాబోయే మా పిల్లల తరాలకి, జనాభా దామాషా ప్రకారం న్యాయం జరిగే విధంగా తీర్మానం చేసినందుకు, యావత్తు రాష్ట్ర కేబినెట్ మంత్రివర్గానికి మాదిగ బిడ్డగా మనస్ఫూర్తిగా నమస్కరించి, మనస్ఫూర్తిగా వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.

మరొక సారి ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా, అఖిల భారత కాంగ్రెస్ నాయకత్వానికి, కేబినెట్ మంత్రివర్గానికి మొత్తం శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. చివరిగా ఒక మాట అధ్యక్షా, బాధాకరమైన విషయం ఏమిటంటే బీఆర్ఎస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పోయేటప్పుడు కేటీఆర్ గారు మందకృష్ణగురించి మాట్లాడారు. ఉద్యమకారుడు మంద కృష్ణ వర్గీకరణ కొరకు పోరాటం చేస్తున్న సందర్భంలో కూడా వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మందకృష్ణను లోపల పెట్టి, మందకృష్ణ బిడ్డ పెళ్ళి ఉంటే కూడా పోలీసులతో అణిచి పెట్టి, ఎన్నో కేసులు పెట్టి బయటకు రాకుండా కొన్ని వందల కేసులు పెట్టి ఇబ్బంది పెట్టిన ఆ బీఆర్ఎస్, టిఆర్ఎస్ ఈ రోజు మొసలి కన్నీరు

కార్చుకుంటా దళితులకు తెలంగాణ రాష్ట్రయావత్తుకు, మాదిగ జాతికి న్యాయం జరుగుతుంటే, ఎందుకంటే మొదటి నుంచి కూడా మా మాదిగలను, మా దళితులను టిఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ మొత్తం మోసం చేసింది. ఉద్యమంలో ఉద్యమకారుడిగా ముందున్న వరసలో మాకు అన్యాయం చేసిన పార్టీ ఈ రోజు ఇంత పెద్ద నిర్ణయం జరుగుతుంటే బహిష్కరించి పోవడం అత్యంత బాధాకరమైన విషయమని తెలియజేసుకుంటూ మరొకసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి, మొత్తం కేబినెట్ మంత్రివర్గానికి మనస్ఫూర్తిగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- దయచేసి గౌరవ సభ్యులందరూ సమయ పాలన పాటించాలి, రెండు నిమిషాల కంటే ఎక్కువ సమయం లేదు. ఇప్పటికే సమయం చాలా ఎక్కువ అయిపోయింది.

శ్రీ మందుల సామేల్ (తుంగతుర్తి):- నాకు అవకాశమిచ్చినందుకు గౌరవనీయులు స్పీకర్ గారికి ధన్యవాదాలు. ఇది తరతరాల యుగాల చరిత్ర. తెలంగాణలో ఈ చరిత్రలో మాదిగలది ప్రత్యేకమైన స్థానం. నాకు మాట్లాడటానికి ఒక్క నిమిషం సమయమివ్వాలి. అయితే అధ్యక్షా, తెలంగాణలో ఉన్న మాదిగలు అటు నైజాంతో పీడించబడ్డారు. ఇవన్నీ కూడా ఈ వ్యవస్థ చుట్టే తిరిగాయి. తరువాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన సందర్భంలో సంస్కరణోద్యమం కూడా జరిగింది. ఆనాడు యాదగిరి గుట్టను మాదిగోళ్ళు ముట్టుకోపోతే, ఆరుట్ల రామకృష్ణారెడ్డి గారు ఆ ప్రాంత మాదిగోళ్ళను తీసుకోయి మొత్తం యాదగిరి గుట్టలో పూజలు చేయించిన సందర్భం ఉంది.

అదే విధంగా, అరుంధతీలను దగ్గరకు తీసి రెడ్డి హాస్టల్లో సమావేశాలు పెట్టిన సురవరం ప్రతాప్ రెడ్డిగారు, రాజ్ బహదూర్ వెంకట్‌రామ్ రెడ్డి గార్లకు ఈ జాతి పట్ల వారికున్న అభ్యుదయవాదమది.

9.00 రా. ఆనాటి నుండి ఇక్కడ హైదరాబాద్‌లో బంధు సేవా మండలి, అరుంధతి మహాసభ, ఇవన్నీ కూడా ఈ యొక్క మాదిగల కోసం కొట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యమే ముప్పై సంవత్సరాలుగా ఎ,బి,సి,డి వర్గీకరణకు సాగుతున్న ఒక మహత్తరమైన ఉద్యమం. భారతదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం తరువాత తెలంగాణ పోరాటం, తరువాత ఈ మాదిగల పోరాటం, ఇప్పటికీ నిలబడడానికి కారణం మాదిగలు అసమానతలకు, అవమానాలకు, అన్యాయాలకు గురయ్యారు కాబట్టి ముప్పై సంవత్సరాలుగా నిలబడగలిగింది. అందుకోసమే కాంగ్రెస్‌పార్టీ మాదిగల గురించి ఆలోచించి మాదిగలను దగ్గరకు తీసుకొని బాబుజగ్జీవన్‌రామ్ గారికి ఇందిరాగాంధీ మంత్రివర్గంలో, నెహ్రూగాంధీ ఆధ్వర్యంలో ప్రధానమైన స్థానం కల్పించడం జరిగింది.

డా.బి.ఆర్.అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారం నిమ్నజాతులకు కూడా ఒక అవకాశం కల్పించాలని రాజ్యాంగం పొందుపరిచిన సందర్భంలో అగ్రకులాలు వీరికి అవకాశం ఇవ్వాలని లేకపోతే ఈ జాతి ఒక ఐక్యంగా ఉండలేకపోతుందని ఆనాడే మహనీయులు ఆలోచించడం జరిగింది. అందుకోసమే డా. బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తు.చ. తప్పకుండా అమలు చేస్తున్న మన గౌరవ డైనమిక్ ముఖ్యమంత్రిగారు, ధైర్యం ఉన్న ధైర్యశాలి, ఒక అభ్యుదయ వాది, ఒక సామాజిక స్పృహ ఉన్న నాయకుడు రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఆగస్టు ఒకటవ తేదినాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏదైతే ఉందో ఒక్క నిమిషం ఆలోచించకుండా నేను తప్పకుండా ఆర్డర్ తీసుకువస్తాను, ఎ,బి,సి,డి వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తానని కార్యక్రమం తలపెట్టిన రేవంత్‌రెడ్డి గారికి నా జాతిపక్షాన, నా ప్రజల పక్షాన అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సుమారు వారం పదిరోజులలోనే మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ ఉప సంఘానికి అధ్యక్షత వహించిన గౌరవ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారికి, గౌరవనీయులు పొన్నం ప్రభాకర్ గారికి, గౌరవనీయులు శ్రీధర్‌బాబు గారికి, గౌరవనీయులు సీతక్క గారికి, ఉపసంఘం వైస్‌ఛైర్మన్ దామోదర్ అన్న గారికి, వారందరికి కూడా మా మాదిగ జాతి పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎ,బి,సి,డి వర్గీకరణ ఇంతకాలం డ్రీమ్‌గానే ఉండిపోయింది. ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ అయిన గౌరవ జస్టిస్ షమీమ్ అక్తర్‌గారు వేలాది మందిని సంప్రదించి, స్పష్టంగా రిపోర్టు తయారుచేసి, దానిని మంత్రివర్గానికి అప్పచెప్పడం జరిగింది. కానీ ఈరోజు నేను ఇంకొక మాట చెప్పదల్చుకున్నాను ముప్పై సంవత్సరాలుగా ప్రస్తుతం సహచరులందరూ నువ్వు, నేను అని కొట్లాడుతున్న సందర్భాలు చూస్తున్నాం అందుకని నేను మాల సోదరులందరికి కూడా మనవి చేస్తున్నాను మనమందరం అన్నదమ్ముల మాదిరిగా కలిసి ఉందాం. దీంట్లో మనకు తారతమ్యాలు ఉండకూడదు, మనకు ప్రభుత్వం వర్గీకరణ చేసి న్యాయం చేసింది. అందుకోసం మనం మాలలుగా, మాదిగలుగా అందరం ఒకటిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మాదిగలకు జరుగుతున్న అన్యాయం ఇక ముందు జరుగకుండా ఈరోజు ఈ సభలో గౌరవనీయులు రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు చేవెళ్ల డిక్లరేషన్ 2018-2023 కనుక దీనికోసం కట్టుబడి గౌరవనీయులు రేవంత్‌రెడ్డి గారు ఇచ్చిన ఆదేశానికి కట్టుబడి ఆరునెలల్లో ఎ,బి,సి,డి వర్గీకరణకు రూపం తీసుకొచ్చి కోట్లాది మంది, లక్షలాది మంది మాదిగలకు, మాలలకు, ఉపకులాలకు ఉపశమనం కల్పించారంటే రేవంత్‌రెడ్డి గారు మాదిగల గుండెలలో చిరస్మరణీయంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక్క రేవంత్ రెడ్డి గారే కాదు ఈ రాష్ట్ర మంత్రివర్గం, ఉపసంఘం, మొత్తానికి మా మాదిగ జాతి మీకు అండగా ఉంటుందని, కాంగ్రెస్‌పార్టీకి దీటుగా ఉంటుందని మనవి చేస్తూ నేను మా తుంగతుర్తి ప్రజల తరపున.... ఇక్కడ నేను మాట్లాడుతున్నాను మా తుంగతుర్తి ప్రజలకు రేపు లేదా ఎల్లుండి వేలాది మందితో తుంగతుర్తిలో మనమందరం సమావేశమై దళితుల కోసం ఈరోజు జరిగిన ఈ గొప్ప కార్యక్రమానికి, శుభకార్యానికి కాంగ్రెస్‌పార్టీ ఉపసంఘానికి, మంత్రివర్గానికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసే కార్యానికి మీరంతా సిద్ధం కావాలని ఈ సభ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

SRI THOTA LAXMIKANTHA RAO (JUKKAL):- Hon'ble Speaker Sir, I stand before this respected House with a deep sense of responsibility and immense pride to speak in favour of this historic Bill on the sub categorization of Scheduled Castes. This is not merely a policy decision. It is a land-mark step towards social justice ensuring that the benefits of reservation reach the most marginal sections within the scheduled castes. The Congress party under the able and decisive leadership of our Hon'ble Chief Minister Sri A. Revanth Reddy Garu, has once again demonstrated that we do not merely sympathize with the oppressed, but has taken concrete decisions and action to empower them. While others have historically exploited and deceived Dalits for their votes. The Congress is fulfilling its promises to ensure that the oppressed among the oppressed receive their rightful share of reservations and the political opportunities. I like the statement that "reservations within the reservations". There is no doubt that this is a historical day and the historical moment. Every Citizen who respects social justice, who stands in favour of the oppressed celebrates this decision not just only in the State, but also throughout the Country and be thankful and indebted to the the able leadership of our Hon'ble Chief Minister. Sir today, I want to recollect three global leaders i.e. 1) Mr.Martin Lutherking 2) Mr.Nelson Rolihlahla Mandela and 3) Mr.Keneth Kodia. Sir, through you I want to pledge our Hon'ble Chief Minster that his name will be written in the annals of the History along the side of the above three leaders. However, there are few misleading narratives, which are being propagated against this Bill. Today, I stand to clarify those misleading and present the undeniable truth. The first one is that people say Dr.B.R. Ambedkar opposed intra caste classification. The truth is that it is a misrepresentation of the fact. Actually, Dr.B.R.Ambedkar decisively addressed this issue way back in the year 1948 itself, in his speech in the Constituent Assembly. He argued that the caste operates differently across the regions and that communities socio-economic

and political status varies accordingly. For example a caste group categorized under a Sudra Varna in Punjab State, it might not have the same status i.e. socio-economic status, in the same caste in the State of Karnataka. Dr.B.R.Ambedkar maintained that the backwardness has to be judged based on the socio-economic and political grounds.This pragmatic and contextual approach underscores Dr.B.R.Ambedkar's commitment to social justice and smashes the myth of oppression to the intra Dalit distinctions.

Sir, I also want to expose, clarify another myth that S.Cs are single and homogeneous group with uniform social economic condition. The notion that scheduled castes are homogenous group with uniform social economic condition is an half truth. It ignores their diversity and initial hierarchy. The Hon'ble Supreme Court in Indra Sawhney & Others Vs. Union of India in 1992 and in the year 2020 Devender Singh's Case acknowledged that S.Cs are heterogeneous and the Sub-castes are facing various degrees of discriminations. Now, I am concluding by stating that the Scheduled Castes must remain united, but the unity must be based on the justice as Dr.B.R.Ambedkar rightly said that the unity that ignores oppression is meaningless. Today, with this Bill the Congress Government is correcting the decades of injustice and we are ensuring fair representation and the equitable approach for the most oppressed Dalits. Exactly on the 1st of August, 2024 the Hon'ble Supreme Court of India has given decision for S.Cs sub-casts categorization. The Leader of the Opposition had said that he will never return to this House as long as a Dalit and a Tribal son of the Soil will be Chairing that seat. That is what today happening Sir. Even today their stand is being very clear on that and they do not agree with the welfare of the oppressed and also the welfare of the Scheduled Castes in the State.

Thank you very much for giving me this opportunity Sir.

9.10 రా. **శ్రీ కాలె యాదయ్య** (చేవెళ్ళ):- అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు చారిత్రాత్మక దినం. మాదిగ జాతిలో వెలుగులు నింపిన గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. 30 సంవత్సరాల నుండి ఎ, బి, సి, డి వర్గీకరణ కోసం ఎం.ఆర్.పి.ఎస్. దండోర సాగించిన ఉద్యమానికి ఈరోజుతో ముఖ్యమంత్రి దయవల్ల ముగింపు వచ్చింది. అలాగే సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, పెద్దలు దామోదర్ రాజ నర్సింహ అన్న గారు, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు గారు, మంత్రివర్గ సభ్యులకు మరియు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

30 సంవత్సరాల నుండి ఉద్యమించిన ఉద్యమ కారులకు, ఉద్యమ నాయకుడు శ్రీ మంద కృష్ణమాదిగ గారికి, ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమ కారులకు జోహార్లు తెలుపుతున్నాను. మా జాతి కోసం పాటుబడ్డ గౌరవ ముఖ్యమంత్రి గారు, వారికి ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ కూడా మాదిగ జాతి కోసం అతి తొందరలోనే ఈయొక్క ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేసి, అతి తొందరలోనే ఈయొక్క నిర్ణయాన్ని తీసుకున్నందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాల, మాదిగలు వేరు కాదు. మాల, మాదిగలు ఇద్దరు ఒకటే. తప్పకుండా 20 శాతం రిజర్వేషన్ కోసం పాటుపడాలని కోరుకొంటున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన మీ అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి (ఆర్మూర్) :- అధ్యక్షా, మాదిగ ఉప కులాల సోదరులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గడచిన 30 సంవత్సరాల నుండి ఉద్యమాన్ని నిత్యం ఏదో ఒక రూపంలో సజీవంగా ఉంచి, ఉద్యమ స్ఫూర్తి తగ్గకుండా ఎన్నో అవమానాలు, నిర్బంధాలు ఎదుర్కొని ఉద్యమాన్ని ఎక్కడ నీరుగార్చకుండా ఉద్యమానికి ఊపిరులు ఊదారు. వారు ఎక్కని గడప లేదు, మొక్కని దేవుడు లేడు, కలవని మనుషులు లేరు. 30 సంవత్సరాల నుండి నిత్యం వింటున్నాము. ఈ రాష్ట్రవార్తల్లో, ఉద్యమాల్లో ఎక్కడ చూసినా, దండోర ఉద్యమాలు కావచ్చు, వర్గీకరణ ఉద్యమాలు

కావచ్చు నిత్యం చూస్తూనే ఉన్నాం. 30 సంవత్సరాలు ఉద్యమాన్ని నడిపిన ఈనాటి అభినవ సామాజిక వీరుడు, ఉద్యమ వీరుడు మంద కృష్ణన్న మాదిగకు మరియు ఉద్యమంలో పాల్గొన ప్రతి ఒక్కరికీ నాయొక్క అభినందనలు మరియు పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. ఉద్యమంలో ఆత్మార్పణ చేసిన వీరులకు కూడా నివాళులు అర్పిస్తున్నాను.

ఇక విషయానికి వస్తే, ఇన్నాళ్లు ఎంతగానో నష్టపోయిన ఈ జాతులకు, కులాలకు ఇప్పటికైనా న్యాయం జరిగిందని అనుకుంటున్నాను. ఇంత జటిలమైన సమస్యను పరిష్కరించిన సుప్రీంకోర్టుకు, మంత్రుల కమిటీకి, అధికారులకు, డా. షమీమ్ అక్తర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈయొక్క షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సంబంధించి ఆమోదం పొందిన సభలో సభ్యునిగా ఉన్నందుకు ఈరోజు నిజంగా గర్వపడుతున్నాను. ఇంత జటిలమైన సమస్య పరిష్కారం అవడం వల్ల మరీ ముఖ్యంగా అర్హులకు ఫలాలు అందుతున్నందుకు ఒక అపురూపమైన రోజుగా భావిస్తున్నాను.

ఉద్యమంలో ఆత్మార్పణ చేసిన వీరుల ఆత్మలు శాంతించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మరీ ముఖ్యంగా తెలంగాణ శాసనసభలో నేను నిలబడటానికి ప్రధాన కారణం మంద కృష్ణమాదిగ. నేను రాజకీయాలలోకి వచ్చిన రెండు మాసాల్లోనే నా కొరకు ప్రచారానికి వచ్చి నన్ను సపోర్ట్ చేసినందుకు మంద కృష్ణ మాదిగ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ వాకిటి శ్రీహరి (మక్తల్):- అధ్యక్షా, ముందుగా ఈరోజు మా దళిత సోదరులందరికీ కూడా ఒక గొప్ప సుదినంగా భావిస్తున్నాను. వారందరికీ కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ప్రతి నియోజకవర్గంలో లక్షకు తగ్గకుండా.., లక్షా అరవై, లక్షా డెబ్బై వేలకు తగ్గకుండా ఉన్నటువంటి బిసిల జనాభాకు మేము ఇంతమందిమి ఉన్నామని మా అందరికీ ఒక ధైర్యాన్ని ఇచ్చిన సభ, ఈనాటి సభ.

మా నాయకుడు "జిస్‌కి జిత్‌నీ ఆబాదీ – ఉస్‌కీ ఉత్‌నీ హిస్సేదార్" అని ఒక స్ఫూర్తిని ఇచ్చి, ఆ స్ఫూర్తిని మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఈ సభా వేదిక ద్వారా మేము ఇంత ఉన్నామనే ధైర్యాన్ని మాకు ఇచ్చినటువంటి సందర్భం ఇది. నిజంగా కూడా మేము బీసీలము, వెనకబడ్డ కులాల వాళ్లం, మంది ఎక్కువగా ఉంటే మజ్జిగ పలచన అన్నట్లు, ఏకం కాము అనేటువంటి ఎంతో నిస్పృహతో ఉన్నటువంటి మా బీసి సమాజం అందరికీ కూడా ఒక దారి చూపించి, ఇగో మీరు ఇంతమంది ఉన్నారు, మీ సంఖ్య ఇంత, మీరు ఎక్కడ కూడా తగ్గకుండా 56 శాతంగా ఉన్నారని అందరికీ కూడా ఒక అవేర్‌నెస్ తీసుకురావడం జరిగింది. బీసీలం అంటే, అవును మాకు కూడా ఇంత సంఖ్య ఉంది. రేపు రాబోయే రోజుల్లో ఇదే వేదికలో నిర్భయంగా... సాధారణంగా అధ్యక్షా, రాజకీయ పార్టీలు అన్ని కూడా బీసిల కులగణన చేస్తే ఎక్కడ వీళ్ల సంఖ్య బయటపడుతుందో, ఎక్కడ మాకు ఇబ్బంది అవుతుందనే ఈ రోజుల్లో ధైర్యంగా బీసీలను కూడా మీరు ఈ సంఖ్యలో ఉన్నారు. గట్టిగా నిలబడండి మీకోసం నేను ఉన్నాననేటువంటి విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నటువంటి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి బీసీల పక్షాన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు మాకు ఒక ధైర్యం వచ్చింది. మేము కూడా నిలబడి అడగగలిగే శక్తి వచ్చింది. మేము కూడా సంఖ్యాపరంగా ఇంతమందిమి ఉన్నామనే ధైర్యాన్ని సభా వేదిక ద్వారా ఒక పవిత్రమైన స్థలంలో ఈ అసెంబ్లీలో చర్చకు వచ్చి, మాట్లాడుకొని, నేను కూడా ఒక మాటను పొందుపరచి, బలపరిచే విధంగా నిలబడి మాట్లాడుతున్న ధైర్యాన్ని ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు మాకు కావాల్సినటువంటి రిజర్వేషన్ ప్రక్రియ జరుగుతుందనే ఒక నమ్మకం మాకు వచ్చింది. ఖచ్చితంగా పరిపూర్ణంగా కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున బీసిలకు అవకాశం

ఇచ్చింది. ఆ అవకాశం ఇచ్చినటువంటి సందర్భంగా మా ఉమ్మడి పాలమూరు జిల్లాలో, తెలంగాణ మొత్తంలో నేను గానీ, శంకర్‌గారు గానీ మేమందరం కూడా అసెంబ్లీకి వచ్చి మాట్లాడేటువంటి అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

9.20 రా. ఇటువంటి చక్కటి అవకాశంతో మాలో ధైర్యాన్ని నింపి, జనరల్‌గా రాజకీయ పార్టీలు ఇటువంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవు. తీసుకుంటే మాకే గండి పడుతుందేమోననే సందర్భాలు చూశాం. అలా కాకుండా, ఖచ్చితంగా, ఈ వేదిక ద్వారా, రేపొద్దున్న జీవో వస్తుంది, అయితది–కాదు–వేరే మాట, 42 శాతం నేనిస్తాను, నేను ఇచ్చేటందుకు సిద్ధంగా ఉన్నానని గర్జించిన మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నేను బీసీల పక్షాన మనస్ఫూర్తిగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకు అవకాశమిచ్చిన సభాపతి గారికి ధ్యన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను, కృతజ్ఞతలు.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు బీర్ల ఐలయ్య గారు.

శ్రీ బీర్ల ఐలయ్య (ఆలేరు):- థ్యాంక్యూ అధ్యక్షా. ఈరోజు ఒక చారిత్రాత్మకమైన రోజు. తెలంగాణ ప్రజలంతా గర్వించదగిన విషయం. ఇంత పెద్ద ఎత్తున సర్వే ఆధారంగా మా బీసీలకు ఒక భరోసా గౌరవ ముఖ్యమంత్రిగారు రేవంత్‌రెడ్డి గారి నాయకత్వాన..., గత 94 సంవత్సరాలుగా జరగనటువంటి కులగణన, భారతదేశ ప్రజలు గర్వించేవిధంగా ఈ రాష్ట్రంలో ఈరోజు కులగణన జరిగింది. దాంతోపాటు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 90 శాతం ప్రజలకు ఏ, బీ, సీ, వర్గీకరణ, అదేవిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కులగణన సర్వేలో ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంటే, కనీసం ఈరోజన్నా ప్రతిపక్ష నాయకుడు... గత పది సంవత్సరాలుగా ఈ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లతో రెండు సార్లు ఎన్నికై రెండు దఫాలుగా ముఖ్యమంత్రైకూడా, గత 90 సంవత్సరాలుగా జరగనటువంటి ఈ కులగణనను మా గౌరవ ముఖ్యమంత్రి గారు విజయవంతంగా నిర్వహించిన దానిలో వారు భాగమవుతారనుకుంటే, ఈరోజు కూడా ప్రతిపక్షనాయకుడు రాకపోవడం నిజంగా ఒక దుర్మార్గపు చర్య.

అదేవిధంగా దశాబ్దాల కాలంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్నటువంటి మా దళిత జాతికి ఈరోజొక శుభదినం. కానీ, ఈ చర్చల్లో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు, ఈ దళితులకు ఏ, బీ, సీ, డి లు వర్తిస్తున్న సమయంలో చర్చలో లేకపోవడం నిజంగా దురదృష్టకరం. ఈరకంగా, ఏదైతే కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం మా ప్రభుత్వం, మా గౌరవ ముఖ్యమంత్రి బీసీలకు అవకాశం కల్పిస్తామని, ఆ కలను నెరవేర్చే రోజు కూడా ప్రతిపక్షాలు చర్చల్లో పాల్గొనలేకపోవడం నిజంగా దుర్మార్గం. ప్రతిపక్ష నాయకుడు లేనటువంటి ఈ అసెంబ్లీలో కేసీఆర్ గారు రాకపోవడం చాలా దురదృష్టం. కనీసం, ఇప్పుడైనా ఆ భగవంతుడు వాళ్ళకు ఆ ఆలోచన కల్పించి, ఆ ప్రతిపక్షహోదా ఎవరికైనా ఇప్పించి... ఇవాళ చాలా శుభదినం. ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గీకరణలో ఈ రాష్ట్రంలో 90 శాతం ప్రజలు నిజంగా చాలా గర్వించదగిన రోజు. మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వాన మాకొక భరోసా వచ్చింది. బీసీలకు కొండంత అండగా ఒక ధైర్యం కల్పించినందుకు, ఈరోజు ఈ చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు మా గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- చిట్టచివరిగా, ఆది శ్రీనివాస్ గారు.

శ్రీ ఆది శ్రీనివాస్ (వేములవాడ):- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు చారిత్రాత్మకమైనటువంటి రోజు. ఒక శుభదినంగా నేను భావిస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద వర్గాలకు సంబంధించినటువంటి, చిరకాలంగా ఎదురు చూస్తున్నటువంటి ఒక కులగణనకు సంబంధించిన అంశమేగానీ, మాదిగ దండోరాకు సంబంధించిన ఉద్యమ ఫలితం గానీ, రెండు ప్రధానాంశాలు ఈరోజు అసెంబ్లీలో చర్చించుకొని.., రాబోవు రోజుల్లో మాయొక్క వాటా మాకు దక్కుతుందనే నమ్మకాన్ని కలిగించడంతోపాటు, జరగబోయే

ఎన్నికల్లో కూడా రిజర్వేషన్లను పార్టీ పరంగా మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామనేటువంటి ఒక మాట చెప్తూ, మనకు రాజ్యాంగపరంగా సాధించుకోవడం కోసం చేసే ప్రయత్నమేదైతే ఉందో అది అభినందనీయమనే మాట ఈ సందర్భంగా చెప్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మా బీసీ జనాభా లెక్కల ఆధారంగా మా వాటా మాకు రాబోతుందనేటువంటిది రాజ్యాంగపరంగా గానీ, రాజకీయంగా గానీ, రేపు భవిష్యత్తులో విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో కూడా అవకాశం కలిగేటువంటి అవకాశం ఈరోజు రావడమనేదానిని మేము అదృష్టంగా భావిస్తున్నాం. బీసీల అభివృద్ధి, బీసీల సాధికారత ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమనేటువంటి మాట.., ఈ ప్రభుత్వం వచ్చాక, బీసీ కమిషన్‌ను నియమించడం, పలు బలహీనవర్గాలకు సంబంధించిన కులాలకు కార్పొరేషన్‌ను నియమించడం జరిగింది. వాళ్ళు గత పది సంవత్సరాలలో లక్ష కోట్లు బీసీలకు బడ్జెట్‌లో పెట్టినా కేవలం రూ.29 వేల కోట్లు మాత్రమే వాళ్ళు ఖర్చుపెట్టారు. కానీ, ఈ ప్రభుత్వం వచ్చాక, తొలి ఏడాదిలోనే మా బీసీల కోసం ఈ బడ్జెట్‌లో రూ.9,200 కోట్లను ఏర్పాటు చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

ఈరోజు చేనేత కార్మికులకు చేయూతనిచ్చే కార్యక్రమం గానీ, బీసీలను ముందుకు తీసుకుపోయేటువంటి కార్యక్రమాలుగానీ చేసినటువంటి సందర్భాలను మనందరం గమనించాం. మన గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, గౌరవ డెప్యూటీ సీయం గారు అదేవిధంగా మంత్రులందరూ కూడా భావోద్వేగంతో మాట్లాడిన క్రమంలో, గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రసంగం కూడా ప్రజల్లోకి వెళ్ళిన క్రమంలో పెద్దలు దామోదర రాజనరసింహ గారు, అదేవిధంగా బలహీనవర్గాలకు చెందిన బీసీ కమిషన్ సారథి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు ప్రజల గుండెలని తాకాయి. అంటే, కడుపులోంచి వచ్చినటువంటి మాటలు ప్రజల్లోకి వెళ్ళినటువంటి సందర్భాన్ని గుర్తుచేస్తూ, వారికి కూడా మా అభినందనలు తెలియజేస్తున్నాను.

ఒక్క క్లారిఫికేషన్ అధ్యక్షా, మన గౌరవ శాసనసభ్యులు కేటీఆర్ గారు మాట్లాడుతూ 51 శాతమని ఒక మాటన్నారు. అధికారిక డొమైన్‌లో లేకున్నప్పటికీ, అది వారు చెప్పిన మాట. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడు, 33వ పేజీలో ఉన్నటువంటి దానిలో... వారు 61 శాతమన్నారు. 51 శాతమని మనం చెప్తే, బీసీలకు చెందిన మైనారిటీల 10 శాతాన్ని కూడా కలుపుకొని 61 శాతం ఇచ్చినామని వారు మాట్లాడిన రికార్డులు సరిచేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. వారు ఆరోజు ఇచ్చిన దానిలో కూడా 51 శాతమే ఉంది. ఈరోజు లెక్కలలో 56 శాతం రావడం మన యొక్క చిత్తశుద్ధికి నిదర్శనంగా, ఈ ప్రభుత్వం యొక్క ఆలోచనకు నిదర్శనంగా నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈరోజు ఈ రెండు అంశాలలో పేద ప్రజలకు అండగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందనే ఆలోచనను ఈ సభద్వారా పేదప్రజల్లో తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, అదేవిధంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికీ, మంత్రులందరికీ కూడా మా జాతుల పక్షాన, మా బలహీనవర్గాల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎవరి హిస్సా ఏమిటో తేలాలి, వారికంతా న్యాయం జరగాలని మా రాహుల్‌గాంధీ గారు, అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా వారిచ్చినటువంటి మాటకు అనుగుణంగా మనం పోవడం, వారి ఆలోచనకు కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకీ అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ ముఖ్యమంత్రి గారు.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, 'ఫిబ్రవరి 4, 2024'..., 'ఫిబ్రవరి 4, 2025'... ఈ 'ఫిబ్రవరి 4' అనేదానికి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఉన్నది. బడుగు బలహీనవర్గాలు, మైనారిటీలు అదేవిధంగా మాల, మాదిగలు, ఉపకులాలు.... వీళ్ళు చాలా సంవత్సరాల నుంచి, కొన్ని దశాబ్దాల నుంచి వాళ్ళకు చెందాల్సిన రిజర్వేషన్ల విషయంలో, ఆ సామాజికవర్గాల పట్ల ప్రభుత్వాలు తీసుకోవాల్సిన నిర్ణయంలో, పోరాటం చేస్తున్నారు. ఈ పోరాటానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు

చేసి, ప్రజాపాలన అందించిన తరువాత, దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలనే పట్టుదలతో కార్యాచరణ తీసుకొని, 'ఫిబ్రవరి 4, 2024' నాడు మంత్రివర్గంలో ఆమోదింపజేసుకొని, ఈరోజు తిరిగి మంత్రివర్గంలో ఆనాటి నిర్ణయం, ఈనాటి నివేదికను ఆమోదింపజేసుకొని ముందుకు వెళ్ళే క్రమంలో ఈ 'ఫిబ్రవరి 4' కు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ 'ఫిబ్రవరి 4' ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' క్రింద....

(హర్షధ్వానాలు)

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాలకు దశాబ్దాలకాలం అపరిష్కృతంగా ఉన్న సమస్యకు మంత్రివర్గము, ఈ సభ శాశ్వత పరిష్కారాన్ని చూపించింది. ఈ శాశ్వత పరిష్కారాన్ని ఆయా వర్గాలు 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకొని, మనందరం కూడా అందులో పాల్గొంటే, ప్రతి సంవత్సరం ఈ 'ఫిబ్రవరి 4' ను మనం గుర్తుచేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

అదేవిధంగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని కార్యాచరణ రూపంలో అమలు చేయడానికి మంత్రివర్గ సహచరులు, మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులు ఎంతో శ్రమించి ఈ మొత్తం వ్యవహారాన్నంతా కూడా చాలా కట్టుదిట్టమైన ప్రణాళికతో ఒక చట్టబద్ధత కల్పించే కార్యక్రమాన్ని తీసుకొచ్చినందుకు వాళ్ళందరినీ కూడా అభినందిస్తున్నాను. అదేవిధంగా సభలో ఈ చర్చ జరిగినప్పుడు ఈ చర్చలో పాల్గొన్న మంత్రివర్గ సహచరులతోపాటు ప్రతిపక్షానికి సంబంధించిన కె.టి.రామారావు గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, కూనంనేని సాంబశివరావు గారు, పాయల్ శంకర్‌గారు, కవ్వంపల్లి సత్యనారాయణ గారు, కడియం శ్రీహరి గారు, జి.వివేక్ గారు, వేముల వీరేశం గారు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గారు, మందుల సామేల్ గారు, లక్ష్మీకాంతరావు గారు, కాలె యాదయ్య గారు, రాకేష్ రెడ్డి గారు, బీర్ల ఐలయ్య గారు, ఆది శ్రీనివాస్ గారు, ఇతర సభ్యులందరూ కూడా ఈ చర్చలో పాల్గొని ఈరోజు సభలో చర్చకు ప్రవేశపెట్టిన కులగణన విషయంలోగానీ, మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ విషయంలోగానీ స్థూలంగా ఈ ప్రభుత్వానికి మద్దతు తెలిపినందుకు వారందరికీ కూడా ప్రభుత్వం తరపున ఈ సామాజికవర్గాల తరపున నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

